ఒర్లిఒర్లి వారుపోతారు వందుకతిని మనం పోదాం అన్నట్లుగా ఉంది దేశంలో నకిలీ, నాసిరకం విత్తనాల పరిస్థితి. నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతులను మోసం చేసే వారిని ఏ పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని, పిడిచట్టాలను ఉపయోగించి కటకటలవెనక్కి పంపేందుకు కూడా వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీచేస్తున్నా నకిలీ విత్తనాల వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితిలో లేరు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇప్పటికే కొందరు నకిలీ విత్తన వ్యాపారులు పెద్దఎత్తున సమాయత్తం అవుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. కొందరు ఉత్తరభారతం నుంచి నకిలీ విత్తనాలను తెలుగు రాష్ట్రాలకు చేరవేసినట్లు చెప్తున్నారు. అందులో ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా తెలంగాణలో సాగు ఊహించని రీతిలో పెరిగింది. పత్తి, మిర్చి, మొక్కజొన్న లాంటిపంటల సాగును పాలకులు ప్రోత్సహిస్తున్నారు. ముఖ్యంగా పత్తికి అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకొని మంచి ధర వస్తుందనే అంచనాలతో రాబోయే వర్షాకాలంలో భారీఎత్తున పత్తి సాగుకు రైతులు సమాయత్తం అవుతున్నారు. అయితే అందుకు అనుగుణంగా విత్తనాలు సరఫరా చేయడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. దీంతో ప్రైవేట్ వ్యాపారులు కొందరు నకిలీ, నాసిరకం విత్తనాలను ఖరీఫ్ సీజన్‌కు ఎంతో ముందుగానే రైతులకు చేరవేస్తున్నారు. మరొకపక్క నకిలీ వ్యాపారులపై దాడులు చేసి గత రెండు, మూడేళ్లుగా వేలాది క్వింటాళ్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని నిందితులపై కేసులు పెడుతున్నారు. అయితే పంపిణీ అవుతున్న నకిలీ విత్తనాల్లో పట్టుబడుతున్నది పదిశాతం కూడా ఉండకపోవచ్చునని వ్యవసాయరంగ నిపుణులే అభిప్రాయపడుతున్నారు. ప్రధానంగా కూరగాయలకు సంబంధించి నకిలీ విత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులు ఎలాంటి ఆధారాలు లేకుండా వందలాది క్వింటాళ్ల కూరగాయల విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెలుగు రాష్ట్రాలకు తెప్పించి ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారు. వీటికి రైతులు అడిగినా ఎలాంటి రసీదులు కానీ, మరే ఇతర ఆధారాలు కానీ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడో మారుమూలల్లో ఈ వ్యాపారం జరగడం లేదు. హైదరాబాద్‌తోసహా పరిసర ప్రాంతాల్లోనూ, కరీంనగర్, ఖమ్మం, అదిలాబాద్, వరంగల్ అటు ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు, ప్రకాశం, కృష్ణా, ఒక్కటేమిటి అన్ని ప్రాంతాల్లోనూ జీరో వ్యాపారం ఒకపక్క, మరొకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలఅమ్మకాలు యేడాది యేడాదికి పెరిగిపోతున్నాయి. ఇంకొకపక్క విత్తనాల కొరత లేకుండా చూస్తామని ఎప్పటికప్పుడు అధికారగణం చెప్తూనే ఉన్నది. కానీ అవి మాటలవరకే పరిమితమవుతున్నాయి. పోలీసులన్నా, చట్టాలన్నా వ్యవసాయాధికారులన్నా ఈవ్యాపారుల్లో భయభక్తులు లేకుండాపోయాయి. విత్తన చట్టం రైతులకంటే ఇలాంటి వ్యాపారులకే ఉపయోగకరంగా ఉండడం వల్లనేమళ్లీ ఈ పరిస్థితి దాపురిస్తున్నది. కొత్త పటిష్టమైన చట్టం కావాలని రైతులు ఏనాటి నుంచో కోరుతున్నా కార్యరూపం దాల్చడంలేదు. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలు కఠినంగా లేకపోవడంతో కొన్ని కంపెనీలు అధికారులను ప్రభావితం చేస్తూ కొద్దిపాటి జరిమానాలతో తప్పించుకుంటున్నాయి. పెద్దసంఖ్యలో రైతులు నష్టపోయినప్పుడు లైసెన్సు రద్దు చేస్తే మారు పేర్లతో అవే విత్తనాలు తయారుచేస్తూ రైతులను బురిడీకొట్టిస్తున్నారు. ఐరోపా దేశాల్లో విత్తనకంపెనీలు తాము తయారుచేసే విత్తనాలకు ప్రభుత్వ ఏజెన్సీ నుంచి ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలి. కానీ భారత్‌లో పరి స్థితి అందుకు భిన్నంగా ఉంది. ఆకంపెనీలు తయారు చేసే విత్తనాలు నాణ్యమైనవేనని కంపెనీలే సొంతంగా తమకు తామే ధృవీకరించుకొని 'ట్రూత్‌ఫుల్ లేబుల్'అతికించి విక్రయించే అవకాశాన్ని చట్టమే కల్పిస్తున్నది. ఇలా ట్రూత్‌ఫుల్ లేబుల్ అతికించి అమ్ముతున్నవాటిలో నాసిరకం విత్తనాలు ఉండటంతోరైతులు భారీగా నష్టపోతున్నారు. అంతెందుకు అంతర్జాతీయ మార్కెట్లో విత్తననాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. అందుకే మన విత్తనాలు అక్కడ ఆమోదం పొందలేకపోతున్నాయి. భారత దేశంలో దాదాపు నాలుగుకోట్ల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలు ఉత్పత్తి చేస్తున్నట్లు చెప్పుకుంటున్నా అందులో నాలుగోవంతు విత్తనాలు కూడా అంతర్జాతీయ మార్కెట్లో అమ్మలేకపోతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. అసలు విత్తనాలు ఎలా తయారుచేస్తున్నారు? వారికి ఉన్నవనరులు ఏమిటి? సిబ్బంది ఎంత? తదితర వివరాలు ఏవీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడానికి ఎన్నో కారణాలున్నాయి. తనిఖీలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా పట్టుకోవడమేకాక రైతులను మోసగిస్తే తీవ్రమైన శిక్షలు అమలు చేస్తున్నారు. పెట్టుబడంతాపెట్టి తీరా పంటచేతికి వచ్చే సమయంలో నాసిరకం అని తేలి దిగుబడులు గణనీయంగా తగ్గిపోతే రైతు కుప్పకూలిపోతున్నాడు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో అధికశాతంఇలా మోసపోయినవారే. నిజమైన భారతదేశం గ్రామాల్లోనే ఉందని, గ్రామస్వరాజ్యం సాధించిన నాడే నిజమైన స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసిన ప్రవచనం ఈనాటికీ ప్రామాణికమైనదే. మనదేశానికి సేద్యమే జీవనాధారమన్న వాస్తవాన్ని గ్రహించాలి. అన్నిటికంటే ముఖ్యంగా రైతులను దగాచేస్తున్న నకిలీవ్యాపారులపై ఉక్కుపాదంమోపడం మాటల్లోకాకుండా చేతల్లో చూపాలి. పటిష్టమైన కొత్త చట్టమే సమస్యకు పరిష్కారం.

నీ ప్రతి మాటను, ప్రతి చర్యను అభినందించే వారు విశ్వసనీయులని భావించకు, నీ లోపాలను అభిమానంతో తెలియచెప్పే వారే నీ అభిమానులని తెలుసుకో.



సోక్రటీస్

దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాల మేడలు, రంగులగోడలు నిర్మించడం కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి.



గాంధీజీ

## ప్రజావాక్కు



### పులివెందులకే తలవంపులు!

వివేకానందరెడ్డి హత్యకేసులో తగిన ఆధారాలతో సిబిఐ నిందితుణ్ణిఅరెస్ట్‌చేస్తే కొంతమంది వైకాపా మద్దతుదారులు అందుకు నిరసన వ్యక్తంచేయడం, సిబిఐని అడ్డుకోవడం హాస్యాస్పదంగా ఉంది. అసలు సిబిఐ విచారణ కోరింది వైకాపా నేత జగన్మోహన్‌రెడ్డి. అలాగే వివేకానందరెడ్డి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డిగారి సొంత సోదరుడు. వైకాపా నేత కూడా. మరి ఆయన హత్యకు గురైనప్పుడు వీరంతా ఎందుకు స్పందించలేదు. ఒక ఆడ కూతురు తండ్రి హత్యకు గురైతే హంతకులను పట్టుకుని శిక్షించమని ఒంటరి పోరాటం చేస్తుంటే వీరికి కనీస ఇంగితజ్ఞానం లేదనుకోవాలా? వీరి తండ్రులు, బాబాయిలు హత్యకు గురైతేకూడా నిందితుల్ని శిక్షించవద్దని రోడ్డెక్కుతారా? నింది తులుఖరీదైన న్యాయవాదులను నియమించుకుని న్యాయస్థా నంముందు తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవచ్చు. మధ్య లో మీ పైత్యపు చేష్టలు ఎందుకు? ఎవరు ప్రేరేపిస్తున్నారు?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పెండింగ్ దరఖాస్తులు

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిపోలీసు స్టేషన్‌లలో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారులకు తగిన న్యాయం చేయాలి. దరఖాస్తు ఇచ్చిన రోజునే కంప్యూటర్‌లో దరఖాస్తు నమోదు చేయాలి. బాధితులను స్టేషన్‌కు పిలిపించాలి. రోజులు, వారాలు, నెలలు గడిచినా కనీసం పట్టించుకోవడం లేదు. సమయపాలనలేదు. ఫ్రెండ్లీ పోలీసువ్యవస్థ నిర్లక్ష్యంగా ఉంటుంది. దరఖాస్తులను తగినసమయంలో పరిష్కరించాలి. ఆలస్యం, నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారు. బాధితులకు న్యాయం చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### రాళ్ల సీమగా మారుతున్న రాయలసీమ

రాయలసీమ రాళ్ల సీమగా మారిందని, గుక్కెడు నీటి కోసం తపిస్తుంటారని, ఉపాధిలేక గ్రామాలకు గ్రామాలు వలసపోతున్నాయని గత ఇరవైసంవత్సరాలుగా కథనాలు వస్తున్నా దిద్దుబాటు చర్యలుచేపట్టకపోవడం విషాదం. తత్ఫలితంగా రాయలసీమలో అభివృద్ధి అనేది నేతి బీరకాయ చందంగా మారింది. గత వర్షాకాలంలో కృష్ణానది వరద నీటితోపాటు పెన్నా వరద నీరు కూడా (మూడేళ్ల కాలంలో 965 టియంసిలు) సముద్రం పాలు అవుతోందన్న సత్యంకలిచివేస్తోంది. వాతావరణ పరిస్థితులు అంతగా అనుకూలించని నేటికాలంలో వర్షపు నీటిని వృధా కానివ్వకుండా ఒడిసిపట్టుకొని డ్యాముల ద్వారా నిల్వ చేసుకోవడమే అత్యున్నత విధానమని మన శాస్త్రవేత్తలు పదేపదే చెబుతున్నా ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరితో ప్రవర్తించడమే విషాదం.

### అపర కీచకుల భరతం పట్టాలి!

ఇటీవల కాలంలో మన తెలుగురాష్ట్రాల్లో కొన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులే విద్యార్థినులను లైంగికంగా వేధిస్తున్నారు అనే వార్తలను వింటున్నాం, చూస్తున్నాం. పవిత్రమైన ఉపాధ్యాయవృత్తి చేపట్టి ఇటువంటి పనులు చేసే ఉపాధ్యాయులకు తగిన దండన అవసరం. ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులకు తండ్రి వంటివారు. చదువులు చెప్పి విద్యార్థులను మంచిపౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే. ఇంట్లో తల్లి, తండ్రి పాఠశాలలో ఉపాధ్యాయుడు దేవుళ్లతో సమానం. మరి కంచె చేను మేస్తే ఎలా? ఇటువంటి ఉపాధ్యాయులు చదువు చెప్పడానికి అనర్హులు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ విషయాన్ని గమనించి అపర కీచకుల భరతం పట్టాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### పోలీసుల పహారా ఏది?

రాష్ట్రంలో రోజురోజుకు దొంగతనాలు, దోపిడీలు, పెరిగిపోతున్నాయి. సిబ్బంది తక్కువగా ఉండటంతో పోలీసులకు నేరాలను అదుపు చేయడం, నేరస్తులను పట్టుకోవడం క్లిష్టతరంగా మారింది. ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి రాష్ట్రమంతా సీసీ కెమెరాలు పనిచేసేలా చూడమని ఆదేశాలు జారీ చేసినా అవి అమలుకు నోచుకోలేదు. కొత్తగా సిబ్బందిని తీసుకోవడానికి జాప్యం జరగడంపాలన వైఫల్యాలు అనిచెప్పకతప్పదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణతకు పాలకులు బాధ్యత వహించాలి.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### మాతృభాషను బతికించండి

మాతృభాషను విద్యార్థులకు దూరంచేస్తే ఆ జాతికి సంబంధించిన సంస్కృతీ సాంప్రదాయాలు సైతం వారికి చేరవని పాలకులు గ్రహించాలి. పలురాష్ట్రాల్లో ప్రాథమికస్థాయిలో మాతృభాషకే పట్టం కడుతున్నారు. ఆంగ్లభాష అవసరమే అయినా మాతృభాషనువిస్మరించరాదు. మన మాతృభాషఅయిన తెలుగు భాషకు పూర్వపు వైభవం రావాలంటే తెలుగు ప్రభుత్వాలు ముందుకు రావాలి. ఒకప్పుడు వెలుగు జిలుగులు విరజిమ్మిన తెలుగుభాషకు పరభాషా వ్యామోహమనే గ్రహణం పట్టి మబ్బులు కమ్మేస్తున్నాయి. దాంతో మన సంస్కృతీ సాంప్రదాయాలు మరుగునపడుతున్నాయి. మాతృభాషను ప్రోత్సహించే తెలుగు పత్రికలు కనుమరుగవుతున్నాయి. కొందరు తమ పిల్లలకు బాల్యం నుండే మాతృభాషను దూరం చేస్తున్నారు. ఇప్పటికైనా తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులుమాతృభాషలో చదివిన వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తే, విద్యార్థులకు మాతృభాష పట్ల మక్కువ ఏర్పడుతుంది. మాతృభాషను బతికించినవారవుతారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్ సబబేనా?

**హైదరాబాద్‌ను రెండో రాజధాని చేయడం వల్ల హస్తినపై కొంత ఒత్తిడి తగ్గుతుంది. మహానగరంపై భారం తగ్గి కొంతకోలుకుని ఊపిరితీసుకునే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ ఇప్పటికే మహానగరంగా విస్తరించింది. విశ్వనగరంగా పేరు సంపాదించుకుంటోంది. దేశానికి రెండో రాజధాని అయితే ఇక ఆ పరుగును ఊహించడం కూడా కష్టమే. అందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఢిల్లీ ఇంకా విస్తరణకు కూడా అవకాశం లేదు. కానీ భాగ్యనగరం గ్రేటర్ పరిధితోపాటు ఇంకా చుట్టుపక్కల జిల్లాలకు కూడా విస్తరించేందుకు అపారమైన అవకాశాలున్నాయి.**

ముద్దం నరసింహస్వామి

హైదరాబాద్ విశ్వనగరం దిశగా పరుగులు పెడుతోంది. మహానగరం దినదినాభివృద్ధి చెందుతూ మరింత విస్తరిస్తోంది. ఆకాశాన్నంటేలా ఎత్తైన భవనాలతో వెలుగు జిలుగులు వెదజల్లుతోంది. హైటెక్‌సిటీ అంతర్జాతీయ ఖ్యాతి గడిస్తోంది. ప్రపంచంలోని ప్రఖ్యాత సంస్థలు ఇక్కడ కార్యాలయాలు నెలకొల్పుతున్నాయి. సైబర్‌సిటీలో భాగస్వామ్యం అవుతున్నాయి. ఎకరా ధర ఏకంగా వంద కోట్లు పలుకుతోంది. ఒక్కో లగ్జరీ ఫ్లాట్ రూ.20 కోట్లకుపైనేఉంది. అటు రాష్ట్ర రాజధానిగా, తెలంగాణకు గుండెకాయగా మారింది మహానగరం. తెలంగాణ జనాభాలో దాదాపు పావువంతు ఇక్కడే నివాసం ఉంటున్నారు. కోటికిపైగా జనాభాతో నగరం కిటకిటలాడుతోంది. అంతర్జాతీయ విమానాశ్రయం, మెట్రో రైల్ తదితర సౌకర్యాలతో దేశంలోని మిగతా మెట్రో నగరాలతో భాగ్యనగరం పోటీపడుతోంది. దేశరాజధాని ఢిల్లీకి దీటుగా హైదరాబాద్ దూసుకెళ్తోంది. భవిష్యత్‌లో అన్ని నగరాల కంటే ముందు వరుసలో నిలుస్తుందనే అంచనాలు ఉన్నాయి. ఈక్రమంలో హైదరాబాద్ రెండో రాజధాని అంశం మరోసారి తెరపైకి వచ్చింది. దేశ సరిహద్దుల్లో తరచుగా ఏర్పడుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలన్న అంశంపై యావద్దేశం దృష్టి సారించింది. భారత రాజ్యాంగ నిర్మాత, తన తాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధానిగా చూడాలని అనుకున్నారని, 60ఏళ్లయినా ఈ ప్రతిపాదన అమలులోకి రాలేదని అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ హైదరాబాద్‌లో ఇటీవల అంబేద్కర్ జయంతి రోజున చేసిన ప్రకటన మరోసారి చర్చకు దారి తీసింది. ఈ ప్రతిపాదన మరోమారు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ అంశాన్ని ఎవరో సాధారణ వ్యక్తి ప్రతిపాదిస్తే పెద్దగా పట్టించుకునే పరిస్థితి ఉండదు. కానీ అంబేద్కర్ మనవడే చెప్పడంతో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఆనాడు అంబేద్కర్ హైదరాబాద్‌ను పలుమార్లు సందర్శించిన సందర్భంగా ఇక్కడి వాతావరణం ఆయన్ను కట్టిపడేసిందని, దేశంలోని అన్ని ప్రాంతాలకు కేంద్ర స్థానంలో ఉండడంతో రెండో రాజధానిగా చేయాలని తన పుస్తకంలో కూడా రాశారని ప్రకాశ్ అంబేద్కర్ వేలాదిమంది ప్రజల హర్షధ్వానాల మధ్యప్రకటించారు. హైదరాబాద్ రెండో రాజధానిగా మారాలని కోరుకుంటున్నానని కూడా ఆయన అన్నారు. హైదరాబాద్ లేదా సికింద్రబాద్‌ను రెండో రాజధానిగా మార్చాలనే ప్రతిపాదన దేశానికే స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో కూడా వచ్చింది. తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్‌నెహ్రూ వద్ద ఈ విషయం చర్చకువచ్చింది. రెండో రాజధానిగా మార్చేందుకు ఇక్కడ అనువైన పరిస్థితులున్నాయని, ఢిల్లీతో పోలిస్తే భద్రతాపరంగా దేశానికే రక్షణ కవచంగా హైదరాబాద్ ఉంటుందని ఆనాడే గుర్తించారు. దేశ రాజధాని ఢిల్లీ మహానగరం పాకిస్థాన్ సరిహద్దుకు కేవలం 300కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అదే విధంగా చైనా సరిహద్దుకు కేవలం 500 కిలోమీటర్ల దూరంలోనే ఉండడంతో రాజధానితోపాటు రెండో రాజధానికూడా ఉంటే బాగుంటుందనేది జవహర్‌లాల్ నెహ్రూ ఆనాడే అనుకున్నారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం కాకపోవడంతో నాటి ప్రధాని నెహ్రూ ఆదేశాల మేరకు అప్పటి హోంశాఖ మంత్రి సర్దార్ పటేల్



నిజాంపాలకులపై సైనిక చర్యకు దిగడంతో హైదరాబాద్ సంస్థానం దేశంలో విలీనమైన సంగతి ఒక చరిత్ర. సైనిక చర్య అనంతరం దేశానికి రెండోరాజధాని అవసరాన్ని నాటి కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. అంతటితో ఆగకుండా ఆనాటి కేంద్రమైన్స్, పవర్ అండ్ వర్క్స్ శాఖమంత్రి వివిఎన్ గాడ్గిల్‌ను మహారాష్ట్రలోని నాసిక్, హైదరాబాద్ స్టేట్‌లోని సికింద్రాబాద్‌ను సందర్శించాలని పంపించింది. నాసిక్ కంటే కూడా సికింద్రాబాద్ అయితేనే అనువైన ప్రదేశమని గాడ్గిల్ కేంద్రానికి నివేదిక సమర్పించినట్లు ఆధారాలున్నాయి. ఆ తర్వాత పట్టించుకునే వారు లేనందున ఈ అంశం మూలకుపడింది. ఆ తర్వాత 1950లో అంబేద్కర్ రెండో రాజధాని అంశాన్ని మరోమారు తెరపైకి తెచ్చారు. అందుకు హైదరాబాద్ అయితేనే బాగుంటుందని కూడా సూచించారు. అంతేగాక అదే సంవత్సరం తాను రాసిన థాట్స్ ఆఫ్ లింగ్విస్టిక్ స్టేట్స్ అనే పుస్తకంలో కూడా హైదరాబాద్ నగరాన్ని రెండో రాజధానిగా చేస్తే ఉమ్మడి ప్రయోజనాలు ఉంటాయని అంబేద్కర్ ప్రస్తావించారు. ముఖ్యంగా పాకిస్థాన్, చైనా సరిహద్దులకు హైదరాబాద్ దూరంగా ఉంది. దీనివల్ల భద్రతాపరంగా అనువైన ప్రాంతం. రాజధానిగా అభేద్యమైన కోటగా ఉంటుంది. ఇక్కడి వాతావరణం అన్ని సీజన్‌లలో సౌకర్యంగా ఉంటుంది. అంతేగాక భిన్నసంస్కృతులకు నిలయమని, తెలుగు, ఉర్దూ, హిందీ భాషలు మాట్లాడేవారు ఉన్నందున హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలని ఆయన ప్రతిపాదించారు. అంబేద్కర్ ఈ ప్రస్తావన చేసిన చాలాకాలం తర్వాత 2013లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిభజన సమయంలో కూడా హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేస్తూ కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలని ఆంధ్ర ప్రాంతంనుంచి డిమాండ్లు వచ్చాయి. కేంద్రపాలితప్రాంతంగా ప్రకటిస్తే సహించే ప్రసక్తిలేదని తెలంగాణ ప్రాంత ప్రజలు వ్యతిరేకించారు. రెండుప్రాంతాలు భిన్నస్వరాలు వినిపించడంతోకేంద్రంలో ఉన్న నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని పక్కనబెట్టింది. మళ్లీ శుక్రవారం ప్రకాశ్‌అంబేద్కర్ హైదరాబాద్ రెండో రాజధానిఅంశాన్ని ప్రతిపాదించ డంతో మరోమారు చర్చకు వచ్చింది. హైదరాబాద్‌ను దేశానికిరెండో రాజధానిగా ఏర్పాటుచేయడంపై భిన్నభిప్రాయాలున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలోనే ఇలాంటి ప్రతిపాదన తెరపైకి వచ్చింది. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేస్తారని ఊహాగానాలు వచ్చాయి. అలాగే దేశానికిరెండోరాజధానిగా పాలన సాగి స్తారనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత కూడా అనేక సార్లు బిజెపి నేతల నోట రెండోరాజధాని అనేమాట వినిపించింది. అధికారి కంగా మాత్రం ఇప్పటివరకు కేంద్రప్రభుత్వం అలాంటి ప్రస్తావన తీసుకురాలేదు. గతంలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు వంటి నేతలు రెండోరాజధాని అంటూవ్యాఖ్యలు చేశారు. దానిపై తీవ్ర చర్చజరిగింది. దేశ రాజధాని ఢిల్లీ ఇప్పటికే కాలుష్యంతో నిండిపోయింది. అత్యంత కాలుష్యమైన నగరాల జాబితాలోనూ చేరిపోయింది. ఓవైపు వాహన కాలుష్యం, మరోవైపు పొగ మంచుతో చలికాలంలో జనం ఊపిరికూడా పీల్చుకోలేకపోతున్నారు. విపరీతమైన రద్దీ కారణంగా ట్రాఫిక్‌జామ్‌లు ఏర్పడుతున్నాయి. సమీప ప్రాంతాల్లోని పంజాబ్, హర్యానా రైతులు పంట పొలాల్లోని వ్యర్థాలను కాల్చడం వల్ల కాలుష్యం మరింత పెరిగిపోతోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎన్నిచర్యలు తీసుకున్నా ఫలితం కనిపించడం లేదు. హైదరాబాద్‌ను రెండో రాజధాని చేయడం వల్ల హస్తినపై కొంత ఒత్తిడి తగ్గుతుంది. మహానగరంపై భారం తగ్గి కొంత కోలుకుని ఊపిరితీసుకునే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ ఇప్పటికే మహానగరంగా విస్తరించింది. విశ్వనగరంగా పేరు సంపాదించుకుంటోంది. దేశానికి రెండో రాజధాని అయితే ఇక ఆ పరుగును ఊహించడం కూడా కష్టమే. అందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఢిల్లీ ఇంకా విస్తరణకు కూడా అవకాశం లేదు. కానీ భాగ్యనగరం గ్రేటర్ పరిధితోపాటు ఇంకా చుట్టుపక్కల జిల్లాలకు కూడా విస్తరించేందుకు అపారమైన అవకాశాలున్నాయి. రక్షణపరంగా ఇప్పటికే కంటోన్మెంట్‌తో పాటు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు ఇక్కడ కొలువైఉన్నాయి. యూటీ కాకుండా యధావిధిగా రెండోరాజధాని ఏర్పాటుచేస్తే పెద్దగా వ్యతిరేకత వ్యక్తంకాకపోవచ్చు. దక్షిణాది రాష్ట్రాలకు రాజధాని సేవలు చేరువవుతాయి. ●

# జాతీయ గుర్తింపును కోల్పోతున్న పార్టీలు

డాక్టర్ తిరునావారి శేషు

బహుళ పార్టీ వ్యవస్థగా ఉన్న భారతదేశం లాంటి ప్రజాస్వామిక దేశాలలో ప్రజాస్వామ్యం పార్టీస్వామ్యంగా మారిపోయిందని విమర్శలు ఉన్నప్పటికీ ప్రజల తరపున చట్టసభలలో ప్రాతినిధ్యం వహించే పార్టీలకు ఎనలేని ప్రాధాన్యత కనిపిస్తూనే ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత్‌నీ 55 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన పార్టీగా ఎదిగిన బిజెపిలను చూస్తేనే భారత దేశ రాజకీయాలలో పార్టీల ప్రభావం ఏస్థాయిలో ఉంటుందో అర్థమవుతుంది. 96 కోట్ల ఓటర్లు ఉన్న భారతదేశంలో కేంద్ర ఎన్నికల కమిషన్ చేత గుర్తింపు పొందిన 8జాతీయ పార్టీలలో భారత కమ్యూనిస్టుపార్టీ తృణమూల్ కాంగ్రెస్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలు జాతీయ పార్టీ హోదాను కోల్పోతే కొత్తగా ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయపార్టీ హోదాని పొందటం వలన ప్రస్తుతం దేశంలో బిజెపి, కాంగ్రెస్, సిపిఎం, బిఎస్‌పి, ఎన్‌పిపి ఆప్‌తో కలిపి ఆరు జాతీయ పార్టీలు ఉన్నట్లుగా కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. కేంద్ర ఎన్నికల కమిషన్ రూపొందించిన నిబంధనలను ఏ రాజకీయ పార్టీ పూరించగలుగుతుందో ఆ పార్టీ జాతీయ పార్టీగానూ, రాష్ట్ర పార్టీగానూ గుర్తింపు పొందగలుగుతుంది. ఒక రాజకీయపార్టీ నాలుగు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలలో ఆరుశాతం ఓట్లని సాధించినా లేదా కనీసం నాలుగు రాష్ట్రాలలో రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొందినా లేదా కనీసం మూడు రాష్ట్రాలలో రెండు శాతం (11 లోక్‌సభ స్థానాలు) లోక్‌సభ స్థానాలలో గెలిచిన పార్టీ జాతీయ పార్టీగా గుర్తింపు పొందుతుంది. అయితే ఈ గుర్తింపు శాశ్వతం కాదు. వరుసగా ప్రతిరెండు సాధారణ ఎన్నికల తరువాత కేంద్ర ఎన్నికల కమిషన్ పునఃసమీక్ష చేసి నిబంధనల మేరకు లేని రాజకీయ పార్టీల హోదాని రద్దు చేసే అధికారం కేంద్ర ఎన్నికల కమిషన్‌కి ఉంటుంది. పై మూడు నిబంధనలలో ఏఒక్క నిబంధన కూడా వర్తించకపోవడం వలన గతంలో జాతీయ పార్టీల హోదా పొందిన భారత కమ్యూనిస్టు పార్టీ తృణమూల్ కాంగ్రెస్ నేషనలిస్టు కాంగ్రెస్‌పార్టీలు తమ జాతీయ పార్టీ హోదాను కోల్పోయినాయి. అలాగే ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలలో అధికారంలోకి రావడం, గోవాలో ఆరు శాతం కంటే ఎక్కువ ఓట్లు గుజరాత్ రాష్ట్రంలో 12.9 శాతం ఓట్లు సాధించడంతో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీ హోదాను దక్కించుకుంది. మేఘాలయలో కాన్



రాడ్ సంగమా నేతృత్వంలో అధికారంలోఉన్న నేషనల్ పీపుల్స్ పార్టీ మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్‌లలో రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొందడం వలన 2019లో ఈశాన్య రాష్ట్రాల నుండి జాతీయ పార్టీ హోదా పొందిన మొదటి పార్టీగా ఎన్‌పీపీ గుర్తింపు పొందింది. విశేషమేమంటే ఎన్‌సిపి నుండి చీలిపోయి ఎన్‌పీపీ జాతీయపార్టీ హోదా పొందితే శరత్‌పవర్ నేతృత్వంలోని ఎన్‌సిపి మాత్రం జాతీయ పార్టీ హోదాను కోల్పోయింది. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగి 1962 లోక్‌సభ ఎన్నికలలో 29 లోక్‌సభ స్థానాలు గెలిచిన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రస్తుతం 0.58 శాతం ఓట్లతో రెండే లోక్‌సభ స్థానాలకు పరిమితం అవటం వలన తన జాతీయ పార్టీహోదాను కోల్పోవలసి వచ్చింది. ఒక రాజకీయ పార్టీ రాష్ట్రపార్టీ హోదా పొందాలంటే ఆ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ఆరుశాతం ఓట్లతోపాటు రెండు శాసనసభ స్థానాలు గెలవాలి లేదా ఆరు శాతం ఓట్లతోపాటు ఒక లోక్‌సభ స్థానాన్ని గెలవాలి. ఇటీవలత్రిపుర శాసనసభకి జరిగిన ఎన్నికలలో 19.7శాతం ఓట్లతో 13 శాసనసభ స్థానాలు గెలవడం వలన కొత్తగా తిప్రమోతా పార్టీ రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొందబోతుంది. అలాగే మేఘాలయలో తృణమూల్ కాంగ్రెస్ కూడా రాష్ట్రపార్టీగా గుర్తింపు పొందబోతుంది. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో 2004 శాసనసభ ఎన్నికలలో టిఆర్‌ఎస్ పార్టీ 6.6 శాతం ఓట్లతో 26శాసనసభ స్థానాలు గెలిచి రాష్ట్ర పార్టీ హోదా పొందింది. కానీ రాష్ట్రవిభజన తరువాత జరిగిన 2014, 2019 సాధారణ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్‌లో బి.ఆర్.ఎస్ పోటీ చేయకపోవడం వలన ఆంధ్రప్రదేశ్‌లో బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ హోదాను కోల్పోయింది. అందరిదీ ఒక దారైతే ఉలిపికట్టెది మరొకదారి అన్న చందంగా లేని గుర్తింపుని ప్రకటించుకుని జాతీయ పార్టీగా మార్చి దానికి జాతీయ అధ్యక్షుడిని, జాతీయ ప్రధాన కార్యదర్శిని నియమించిన తెలుగుదేశం పార్టీ రాజకీయ వర్గాలలో అబాసుపాలైందనే చెప్పాలి. జాతీయ పార్టీ రాష్ట్ర పార్టీ హోదా పొందిన రాజకీయ పార్టీలకు గుర్తుల కేటాయింపులో బ్యాలెట్ పేపర్ ప్రాధాన్యత క్రమంలో ఎన్నికల ప్రచారంలో ఓటర్ల జాబితాల పంపిణీలో పార్టీ కార్యాలయాల ఏర్పాటులో ప్రాధాన్యత దక్కుతుంది. అలాగే గుర్తింపు ఆయా రాజకీయ పార్టీల రాజకీయ స్థాయినికూడా పెంచుతుంది. కాబట్టి గుర్తింపు రాజకీయ పార్టీలు అంతలా ప్రాధాన్యత ఇస్తుంటాయి. ఎన్నికల కమిషన్ రాజకీయ పార్టీ గుర్తింపుపైనే కాదు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడానికి నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు చేపట్టడానికి ఎన్నికలవేళ ప్రలోభాలను అరికట్టడానికి కఠినమైన సంస్కరణలు తీసుకువచ్చి అమలు చేసినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుంది. మంచి ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో బలమైన సంస్కరణలు తీసుకురావలసిన అవసరం ఉంది. ●

# పాత రేట్లతోనే పది మూల్యాంకనం?

జుర్రు నారాయణ యాదవ్

ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ఉత్కంఠతను సృష్టించినప్పటికీ ఎట్టకేలకు ప్రశాంతంగా ముగిసాయి. ఈ నెల 13వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 6 కొత్త సెంటర్లతో కలిపి మొత్తం 18 సెంటర్లలో మూల్యాంకన ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రక్రియ 9 రోజుల పాటు ఈ నెల 21వ తేదీ వరకు కొనసాగనుంది. ఇప్పటినుంచే అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు పదవ తరగతి ఫలితాల కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 సెంటర్లలో ప్రారంభమైన పదవతరగతి మూల్యాంకనంలోసుమారు 25 వేలమంది ఉపాధ్యాయులు పాల్గొంటున్నారు. క్యాంప్ ఆఫీసర్ మొదలుకొని ఆఫీస్ సబార్డినేట్ వరకు అందరు ఈ 9రోజులు సాధారణ సెలవులు, ఆదివారాలతో సంబంధం లేకుండా మూల్యాంకన ప్రక్రియలో పాల్గొంటున్నారు, మూల్యాంకన ప్రక్రియ నిరాటంకంగా కొనసాగుతుంది. పదవ తరగతి మూల్యాంకనంపై ఉపాధ్యాయులు నిరాసక్తతతో ఉన్నారు. దీనికి ప్రధాన కారణం గత ఐదు సంవత్సరాలుగా మూల్యాంకనంలో చెల్లిస్తున్న రెమ్యునరేషన్, పేపర్ రేటు, గత ఎనిమిది సంవత్సరాలుగా డిఏ రేటు పెంచకపోవడమే. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ప్రక్రియ కాబట్టి ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పూర్తి కాన్సెంట్రేషన్‌తో మూల్యాంకనంలో నిమగ్నం కావాలి. అత్యవసరమైతే తప్పఎట్టి పరిస్థితిలో మూల్యాంకన బాధ్యతల నుంచి తప్పుకోవడానికి వీలులేదు. అయితే ఇంత గురుతర బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మూల్యాంకనంలో చెల్లిస్తున్న రెమ్యునరేషన్ ప్రోత్సాహకరంగా లేనందువల్ల ఉపాధ్యాయులు నిరాసక్తతలో ఉన్నారు. ప్రస్తుతం చెల్లిస్తున్న రెమ్యునరేషన్ రేట్లు గత ఐదు సంవత్సరాల క్రితం నాటివి, ఇంకా వాటినే చెల్లిస్తున్నారు. ప్రస్తుత రెమ్యునరేషన్ రేట్లను నిర్ధారిస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌వారు గత ఐదు సంవత్సరాల క్రితం జీ.ఓ.ఎమ్.ఎస్. నం.11ని తేదీ 10-4-2018న విడుదల చేశారు. ఆ జీవో ప్రకారం క్యాంప్ ఆఫీసర్‌కు 578 రూపాయలు, డిప్యూటీ క్యాంపు ఆఫీసర్‌కు 495 రూపాయలు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్‌కు 429 రూపాయలు, చీఫ్ ఎగ్జామినర్‌కు 396, అసిస్టెంట్ ఎగ్జామినర్‌కు పేపర్‌కు 10 రూపాయలు, స్పెషల్ అసిస్టెంట్‌కు రోజుకు 250 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. స్పెషల్ అసిస్టెంట్లకు కనీసం టిఏ, డిఏలు ఇవ్వడం లేదు. స్పెషల్ అసిస్టెంట్లకు డిఏ, టిఏ ఇవ్వాలని ప్రతి సంవత్సరం స్పాట్ కేంద్రాల వద్ద నిరసన తెలిపినా ఫలితం లేదు. ప్రస్తుతం మార్కెట్లో రోజు రోజుకు అన్ని రేట్లు



పెరుగుతున్నప్పటికీ గత అయిదు సంవత్సరాలుగా మూల్యాంకన రేట్లు పెరగకపోవడం వల్ల ఉపాధ్యాయులు మూల్యాంకనం పట్ల ఆసక్తి కనబరచలేకపోతున్నారు. పిఆర్‌సి 2015 సిఫారసు ప్రకారం జీఓఎమ్ఎస్ నం.60ని (తేదీ 02-05-2015) ప్రభుత్వం విడుదల చేసింది. ఆ జీఓ ప్రకారం గ్రేడ్ వన్ ఉద్యోగికి 450 రూపాయలు, గ్రేడుటూ ఉద్యోగికి 300రూపాయలు, గ్రేడ్ త్రీ ఉద్యోగికి 225 రూపాయలు డిఏగా నిర్ధారించారు. గత 8 సంవత్సరాలుగా ఆ రేట్లతోనే మూల్యాంకనంలో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు డిఏ చెల్లిస్తున్నారు. 2020 పిఆర్‌సి కమిషన్ కొత్త డిఏ రేట్లను సిఫార్సు చేసినప్పటికీ ఇప్పటికీ పాత డిఏరేట్లే అమల్లో ఉన్నాయి. 40 మార్కుల పేపరుకు 80 మార్కుల పేపరుకు ఒకే రేటా? గతంలో పదవ తరగతిలో 40 మార్కులు ఒక పేపర్ చొప్పున తెలుగుకు రెండు, హిందీకి(80 మార్కులు) ఒకటి, ఆంగ్లానికి రెండు, గణితంకు రెండు, భౌతిక శాస్త్రానికి ఒకటి, జీవ శాస్త్రానికి ఒకటి, సాంఘిక శాస్త్రానికి రెండు మొత్తం 11 పేపర్లు ఉండేవి. 40 మార్కుల పేపర్‌ని మూల్యాంకనం చేస్తే పది రూపాయల చొప్పున చెల్లించేవారు. కోవిడ్ అనంతరం మొత్తం పేపర్లు 11 నుంచి 6కు తగ్గించారు. ఒక పేపర్ మార్కులు 40 నుంచి 80కి పెంచారు. అప్పటి నుంచి 80 మార్కుల పేపర్‌కు కూడా 10 రూపాయల చొప్పున రెమ్యునరేషన్ చెల్లిస్తున్నారు. ప్రస్తుతం కూడా అదే 40 మార్కుల పేపర్‌గా ఉన్న భౌతిక, జీవ శాస్త్రాలకు పది రూపాయలు చెల్లిస్తున్నారు. మిగతా అన్ని సబ్జెక్టుల్లో 80 మార్కుల పేపర్‌కు పది రూపాయలే చెల్లిస్తున్నారు. 40 మార్కుల పేపర్‌కు రెమ్యునరేషన్ 10 నుంచి 20 రూపాయలకు, 80 మార్కుల పేపర్ రెమ్యునరేషన్ 10 నుంచి 30 రూపాయలకు పెంచాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఇంటర్మీడియట్ పేపర్ వాల్యుయేషన్ రేట్లకు, పదవ తరగతి పేపర్ వాల్యుయేషన్ రేట్లకు భారీ వ్యత్యాసం వుంది. ఇంటర్‌లో ఒక పేపర్ వాల్యుయేషన్‌కు 23.66 రూపాయలు చెల్లిస్తుండగా పదవ తరగతిలో కేవలం 10 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. ఇంటర్‌లో అదే డిఏ విషయంలో 50 కిలోమీటర్ల లోపు నుంచి వస్తే 300 రూపాయలు, 50 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం నుంచి వస్తున్న వారికి 706 రూపాయలు చెల్లిస్తున్నారు. పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్‌లో సుమారు 100కిలోమీటర్ల దూరంనుంచి వచ్చేవారు కూడాఉన్నారు. అయినా వారికి కేవలం 300 రూపాయలు మాత్రమే డిఏగా చెల్లిస్తున్నారు. లక్షల సంఖ్యలో విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ప్రక్రియ పదవ తరగతి మూల్యాంకనం. మూల్యాంకన ప్రక్రియ గుణాత్మకంగా సాగాలంటే అందులో పాల్గొనే ఉపాధ్యాయులు ఉత్సాహవంతంగా ఉండాలి. అందువల్ల వారికి చెల్లించే రెమ్యునరేషన్ ప్రోత్సాహకరంగా ఉండాలి. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులను ప్రోత్సహించే విధంగా పదవతరగతి మూల్యాంకన రెమ్యునరేషన్ రేట్లు, డిఏరేట్లు పెంచాలని, స్పెషల్ అసిస్టెంట్లకు టిఏ, డిఏలు చెల్లించాలని ఉపాధ్యాయ లోకం కోరుతోంది. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 19 ఏప్రిల్ 2023




## మా నమ్మకం నీవే జగనన్న ప్రచార కార్యక్రమంలో దూసుకుపోతున్న ప్రియాంక దంపతులు

విశాఖపట్నం, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త)

జివిఎంసి ఆరోవార్డు ఆర్‌హెచ్ కాలనీలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమం వార్డు ప్రెసిడెంట్ బొట్టా అప్పలరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా 6వ వార్డు కార్పొరేటర్ జివిఎంసి చీఫ్ విప్ ప్రియాంక భీమిలి నియోజక వర్గం వైసీపీ నాయకులు శ్రావణ్‌కుమార్ సంయుక్తంగా ఆర్‌హెచ్ కాలనీలో గడప గడపకు వెళ్ళి ఈ నాలుగేళ్ళలో వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు పాలనపై వివరించి పాలనపై వారి అభిప్రాయం అడిగి తెలుసుకోవడం జరిగింది. గడప గడపలో ప్రతీనోటా జగన్ కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా కూడా లంచం తీసుకుంటూ వాలంటీర్ల ద్వారా అందిస్తున్న పాలనపై ప్రజలు నుంచి వస్తున్న మంచి స్పందనకు వీరితో పాటు వైసీపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రజల పార్టీ.. ప్రజల ప్రభుత్వం

### ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ జగన్ ప్రజల ముఖ్యమంత్రి అని నిరూపించుకోవడంలో వచ్చిన ఏ ఒక్క అవకాశాన్ని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విస్మరించలేదని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా సోమవారం పలు అంశాలు వెల్లడించారు. ప్రజలకు మంచి చేయడంలో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడు ముందుండే ప్రజా ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వానికి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం మిగతా7లో

## మూలపోర్టుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన నేడు

**-తొలిదశలో రూ.3వేల కోట్లతో నాలుగు బెర్తుల నిర్మాణం-23.5 మిలియన్ టన్నుల హ్యాండ్లింగ్ సామర్థ్యం-ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఇదొక చారిత్రాత్మక ఘట్టం-తమది చేతల ప్రభుత్వం అని చెప్పడానికి ఇదే నిదర్శనం-పోర్టు ఏర్పాటుతో మారనున్న ఉత్తరాంధ్ర ముఖచిత్రం-రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్**



విశాఖపట్నం, ఏప్రిల్ 18,ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలో ఒక చారిత్రాత్మక ఘట్టానికి అంకురార్పణ జరగబోతోంది. రాష్ట్రంలో పూర్తిగా వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు పొందిన శ్రీకాకుళం జిల్లా పారిశ్రామికంగా ఆర్థికంగా పరిపుష్టి చెందాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న పలు నిర్ణయాలు ఇప్పుడు సఫలీకృతం కాబోతున్నాయి. ఇందులో భాగంగానే మూలపేట పోర్టు నిర్మాణానికి అంకురార్పణ జరగబోతుంది. మూలపూట వద్ద 3000 కోట్ల రూపాయలు వ్యయంతో చేపట్టనున్న పోర్టు నిర్మాణానికి సిఎంజోన్మహన్రెడ్డి బుధవారంశంకుస్థాపన చేయనున్నారు. భావనపాడు పోర్టు నిర్మిస్తామనిచెప్పి గత ప్రభుత్వంఉత్తరాంధ్రప్రాంత రపజలను ముఖ్యంగా శ్రీకాకుళంజిల్లా వాసులను మిగతా7లో

## జగనన్నే మా భవిష్యత్తు ప్రచారం చేస్తున్నవారికి అభినందనలు

**- మండల ఇంచార్జిలు, కన్వీనర్ల పనితీరు పార్టీకి ప్రజలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయం- వైఎస్సార్‌సీపీ పార్టీ వెల్లడి**



7లో





# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి బూడి





మాడుగుల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంగళవారం రాత్రి దేవరాపల్లి మండలం కాశీపురం గ్రామంలోని మజీద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరీమణులకు ఇఫ్తార్ తోఫాను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిమ్ సోదరులు, స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముత్తంశెట్టి





వార్త 13లో...

## అందరి సహకారంతో మరిన్ని విస్తృత సేవలు

**-ఎపిఇపిడిసిఎల్‌ను దేశంలోనే ఉత్తమ డిస్కంగా నిలుపుటలో నా వంతు కృషి చేస్తా**

**-ఇపిడిసిఎల్ నూతన సిఎండిగా బాధ్యతలు స్వీకరించిన పృధ్వీతేజ్ ఇమ్మడి**

విశాఖపట్నం,ఏప్రిల్ 18,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగ చరిత్రలో అతి చిన్న వయసులో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పదవిలోనియమితులైన ఐఎఎస్ అధికారి పృద్వీతేజ్ ఇమ్మడి మంగళవారం ఉదయం ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సిఎండి బాధ్యతలు స్వీకరించారు. ఆయనెపిట్రాన్స్కో జాయింట్ మేనేజింగ్‌డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సమన్వయకమిటి సభ్యులుగా ఉన్నకాలంలో బహిరంగ మార్కెట్ నుండితక్కువ ఖర్చుతో విద్యుత్ కొనుగోలు చేయడంలో కీలకపాత్ర పోషించారు. ఈ సందర్భంగా సిఎండి పృద్వీతేజ్ ఇమ్మడి మాట్లాడుతూ తనకు ఎపిఇపిడిసిఎల్ సిఎండిగా పనిచేసే అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి విద్యుత్ శాఖామాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఇంధనశాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ కె.విజయానంద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టర్ స్కీం (ఆర్‌డిఎస్‌ఎస్), జగనన్న హౌసింగ్ కాలనీల విద్యుద్దీకరణ, వ్యవసాయానికి పగటిపూట 9 గంటల పాటు విద్యుత్ సరఫరా, 24 ఇంటు 7 అంతరాయం లేకుడా విద్యుత్‌సరఫరా కోసం 33కెవి. 11 కెవి ట్రిప్పింగ్‌లను తగ్గించడం, సంస్థ అందించే సేవలన్నింటిని వినియోగదారునికి చేరువ చేసేటటువంటి ప్రభుత్వపథకాల అమలుకు పటిష్టమైనచర్యలు చేపడతానన్నారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనకు సంస్థలో నిబద్దత కలిగిన





పటిష్టమైన, నిపుణులైనఇంజనీర్లు, సిబ్బం ది నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. భవిష్యత్‌లో చేపట్టే అన్ని కార్యక్ర మాలకు ఉద్యోగ సంఘాలు, యూని యన్లనుంచి సహకారం తీసుకుంటానని పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్య మైన సేవలు అందించడంలో ప్రతి ఉద్యోగి భాగస్వామికావాలని పిలుపు నిచ్చారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్స్ వైఫల్యాలు, మరమ్మతు ఖర్చులు, ఆపరే షనల్‌అండ్ మెయింటినెన్స్, వ్యయాలు తగ్గించడం పైన, సబ్‌స్టేషన్ ఆటోమేషన్ చేయడానికి గ్లోబల్ సాంకేతికత వాడకం, విద్యుత్‌చౌర్యాలను అరికట్టేందుకు, నష్టాలను తగ్గించడానికి, ప్రివెంటివ్ మెయింటినెన్స్, సాంకేతిక విధానాలు ప్రవేశపెట్టుటకు, సాంకేతికత, కృత్రిమ మేధస్సు పైనా దృష్టిసారించాల్సి ందిగా అధికారులకుఆయన సూచించారు. నూతన సిఎండిగా భాధ్యతలుస్వీకరించిన పృద్వీతేజ్‌కి ఇపిడిసిఎల్ నుంచి ఎస్పీడిసిఎల్ సిఎండిగా బదిలీపై వెళ్తున్న కె.సంతోషరావుతో పాటు సంస్థ డైరెక్టర్లు బి.రమేష్‌ప్రసాద్, డి.చంద్రం, ఎవివిసూర్యప్రతాప్, రాధికా అనుసూరి, సంస్థ అధికారులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## త్వరలో మూలపేట పోర్టు నిర్మాణానికి సీఎం జగన్ శంకుస్థాపన

**- మంత్రి సిదిరి, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల**

విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు శంకుస్థాపన చేయుటకు సీఎం జగన్మోహన్‌రెడ్డి రానునా న్నరు. ఉదయం 9.20 నిమిషాలకు ప్రత్యేక విమానంలో విమానాశ్రయానికి చేరుకుంటారు మిగతా7లో







## ధర్మవరం సచివాలయం క్లబ్ రోడ్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు**

విశాఖపట్నం ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ఎలమంచిలి మున్సిపాలిటీ ధర్మవరం సచివాలయం క్లబ్ రోడ్డు వద్దనున్న ఎస్సీ కాలనీ నందు శాసనసభ్యులు యువి రమణమూర్తిరాజు (కన్నబాబు) యువనాయకులు యు.సుకుమార్ వర్మ (తేజ) ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ రమా కుమారి నిర్వహించారుగ్రామంలోనిమిగతా7లో





## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం దిగ్విజయంగా పూర్తిచేసిన కార్పొరేటర్, వార్డు అధ్యక్షులకు ఆడారి అభినందనలు



విశాఖపట్నం , ఏప్రిల్ 18, ప్రభాతవార్త

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం 58వ వార్డు దిగ్విజయంగా పూర్తిచేసిన నేపథ్యంలో కార్పొరేటర్, వార్డు అధ్యక్షులను వైఎస్ఆర్ మిగతా7లో



## జి 20 పేరుతో కోట్లు దోచుకున్న జగన్‌రెడ్డి

**-జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు**

7లో



## చంద్రబాబు జన్మదినోత్సవం ఘనంగా జరపాలి

**టీడీపీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ పిలుపు**



7లో

# సీరియల్ రేపిస్ట్ అరెస్ట్

- బాలికలే టార్గెట్‌గా అత్యాచారాలు
- గతేడాది పదేళ్ల బాలికపై అఘాయిత్యం
- రెండున్నర నెలలు జైల్లో ఉన్నా పరివర్తన రాని వైనం
- ఈనెల 9న ముడసర్లోవ పార్క్‌లో మరో బాలికపై అఘాయిత్యం
- ఫోక్సోకేసు నమోదు... బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నేరస్తుడికి రిమాండ్





7లో

అభం శుభం తెలియని బాలికలను టార్గెట్‌గా చేసుకొని అఘాత్యాలకు పాల్పడడం ఆ కామాంధునికి నిత్యకృత్యంగా మారింది. వీధుల్లో ఆడుకొనే బాలికల్ని మభ్యపెట్టి ఎత్తుకెళ్ళి లైంగికంగా వేధించడం లక్ష్యంగా పెట్టుకొన్నాడు. జైలు జీవితం గడిపినా ఆ మృగంలో పరివర్తన రాలేదు. సీరియల్ రేపిస్ట్‌గా అవతారం ఎత్తాడు. తాజా మరో బాలికపై లైంగిక దాడికి పాల్పడడంతో ఈ కిరాతకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు..

## దోచుకో.. దాచుకో.. పంచుకో.. తినుకో

**- నక్కల్లా వ్యాపారుల్ని పీక్కుతింటున్న పంచాయితీ - పంచాయితీ చెప్పినట్టు వినకపోతే ఎక్కడ షాపులు పోతాయో అని అప్పులుచేసి పెట్టుబడులు- ఒక పక్కవ్యాపారాలు లేవు,, మరోపక్క పంచాయితీ నిలువుదోపిడీ,, ఇలా అయితే ఎలా**

**- బిక్కుబిక్కు మంటూ పంచాయితీ పెట్టే ఇబ్బందులపై దుకాణదారులు ప్రభాతవార్తకు లీక్**







పాయకరావుపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

పంచాయితీ దోపిడీ రోజు రోజుకూ అడ్డూ అదుపూ లేకుండా పోతుంది. పంచాయితీ షాపులుంన్యువల్ కోసం లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్న వైనం ప్రభాతవార్త దృష్టికి వచ్చిందిఈ డబ్బులు వసూళ్ళు చేసే విషయం బయటకు చెపితే షాపులు రెన్యువల్ ఆగిపోవడంతపాటు ఉన్నషాపులు పోతాయన్న భయం పంచాయితీ షాపుల్లో వ్యాపారాలు చేసుకునవారిలో నెలకొనడం ప్రస్తుతం అభివృద్ధి చెందిన సమాజంలో చెప్పుకోవడం సిగ్గుచేటుబిక్కు బిక్కుమంటూ భయపడుతూ పోరాటం చేసే కొంతమంది వ్యక్తులు పంచాయితీతోపోరాటం చేసి సహనంలేక పంచాయితీ డిమాండ్లకు తలవొగ్గి రెన్యువల్‌కోసం పంచాయి అడిగిన సొమ్ము ఇచ్చేందుకు మిగతా7లో

# జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

**- ఈ కార్యక్రమానికి మనందరి మద్దతును అందిద్దాం**

**- జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరవేయాలి**

**: విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి**



7లో

## ప్రముఖ రంగస్థల నటుడు, సినీ నటుడు, బుల్లితెర నటుడు

## అల్లూరి రమేష్ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి

### దింగ్భాంతికి గురైన సినీ పరిశ్రమ,,స్నేహితులు తోటి నటీనటులు

### వంద సినిమాలకు పైగా క్యారెక్టర్ ఆర్టిస్టుగా అల్లు రమేష్

పాడేరు,ఏప్రిల్ 18,ప్రభాతవార్త





ప్రముఖ రంగస్థల నటుడు, వంద సినిమాలకు పైగా క్యారెక్టర్ అర్టిస్టుగా నటించి పలువురు చేత ప్రసంశలు అందుకుంటూ..బుల్లితెర లోనూ వెబ్ సిరీస్‌లో నటించడమే కాకుండా సినీ జీవితాన్ని నలుగురు హీరోలైతే సినిమాలో ఒక హీరోగా తెరంగ్రటం చేసి సినీపరిశ్రమలో ఖ్యా ్యతి చెందుతున్న ఈ తరుణంలో అల్లు రమేష్ ఆకస్మింగా గుండెపోటు వచ్చి మృతి చెందారనే వార్త సినీపరిశ్రమలోనూ,స్నేహితుల్లోనూ,కుటుంబసభ్యుల్లో తీవ్రధిగ్భాంతికి గురయ్యారు.సినిమాల్లో,వెబ్ సిరీస్‌లో,బుల్లితెర సీరియల్స్ లో బిజీగా గడుపుతున్న అల్లు రమేష్(55) సోమవారం సాయంత్రం గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు అత్యవసర చికిత్సలు చేయించారు. అప్పటికే విషమంగా మారిన అల్లురమేష్ చికిత్స పొందుతూ గుండెపోటుతో మృతి చెందారు.సినీనటుడు అల్లురమేష్ ఆకస్మికంగా మృతి చెందారనే వార్త సమచారం అందరికీ చేరడంతో సినిమా పరిశ్రమకు చెందిన ప్రముఖులు,తోటి నటీనటులు,స్నేహితులు,కుటంబ సభ్యులు తీవ్ర ధిగ్భాంతికి గురయ్యారు.అల్లు రమేష్‌కు భార్య వరలక్ష్మి రైల్వే ఉద్యోగిగా విధులు నిర్వహిస్తుండగా వంశీ,రేవంత్ ఇద్దరు కుమారులు ఉన్నారు.ఈయన పార్థివాదేహానికి మంగళవారం విశాఖ లో కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.అల్లురమేష్ సినీ నేపథ్యం ఇలా ఉంది.వంద సినిమాలకు పైగా పలు క్యారెక్టర్ అర్టిస్టుగా నటిస్తూ అలాగే వెబ్ సిరీస్‌తో పాటు బుల్లి తెరలో పలు పాత్రలు వేస్తూ సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటూ నటనే నా జీవితంగా జీవిస్తున్నాడు.అల్లు రమేష్‌కు చిరుజల్లు సినిమాలో నలుగురు హీరోలైతే అందులో ఒక హీరోగా అల్లురమేష్ నటించారు.ఈయన ఆఖరి సినిమా కేరింతలు సినిమాలు హీరోకు తండ్రిగా రమేష్ నటించి తన నటనతో అందరినీ మెప్పించారు.అంతేకాకుండా ఇటీవల వెబ్ సిరీస్‌లో మావిడాకులు లో తన నటన అద్భుతంగా ఉందని పలువురు ప్రసంశలు అందుకున్నారు.అలాగే రచ్చబండ కథలు మూడు భాగాల్లో బాబాయి-అబ్బాయి లో తండ్రి పాత్రలో అల్లురమేష్ ఒదిగిపోయి అందరి మన్ననలు పొందారు.అలాగే శ్రీ షిర్డీసాయి నాథుని వేషదారణలో ఇలా అనేక పాత్రల్లో నటిస్తూ అందరి ప్రసంశలు అందుకున్నారు.

**ప్రతీ ఏడాది పాడేరు శ్రీ మోదకొండమ్మ**

**అమ్మవారిని దర్శనానికి అల్లురమేష్ రాక:**

సినీనటుడు అల్లు రమేష్ ప్రతీ ఏడాది అత్యంత వైభవంగా జరిగే పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతరమహోత్సవాలకు వస్తూ అమ్మవారి ఆశిస్సులు తీసుకుంటూ అందరితో సరదాగా ఉంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ అందర్ని నవ్విస్తూ మంచి స్నేహాశీలిగా గుర్తింపు పొందారు.గత ఏడాది జరిగిన అమ్మవారి ఉత్సవాలకు తన స్నేహితులతో వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఉత్సవాల్లో సందడి చేసారు.నటుడు అల్లురమేష్ బాల్య జీవితం అంతా పాడేరు,వడ్డాది మాడుగుల,నర్సీపట్నం గడిపడంతో పాటు సినిమా రంగంలోకి అడుగుపెట్టినా చిన్ననాటి స్నేహితులతో అదేస్నేహబంధాన్ని కొనసాగిస్తూ అందరి నోట మంచి స్నేహాశీలిగా గుర్తింపు తెచ్చుకున్న నటుడు అల్లురమేష్ ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందటంతో సినీపరిశ్రమ తోటినటీనటులు,కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.స్నేహీశీలి,నటుడు అల్లురమేష్ ఆకస్మిక మృతిపట్ల స్నేహితులు రమేష్ కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి దేవుడు మనో ధైర్యాన్ని ప్రసాధించాలని కోరారు.

## కేజీబీవోలో ప్రవేశాలకోసం విస్తృతప్రచారం




నక్కపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

స్థానిక కేజీబీవో కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకై ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేలా స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ వైత్రివేణి ఆధ్వర్యంలో పాఠశాలల ఉపాధ్యాయులు ఇండ్లను సందర్శింవిస్తృతప్రచారం చేస్తున్నారు. గతంలో స్థానిక కేజీబీవో కళాశాలల విద్యార్థునుల ప్రగతివారిక్షప్రభుత్వం కల్పిస్తున్న అనేక సౌకర్యాల పట్ల వారికి వివరించి కళాశాలలో ప్రవేశాలు పొందేలాఅవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ త్రివేణి మాట్లాడుతూ ఆరవ తరగఇంటర్ ఫస్టుఇయర్‌తో పాటు ఏడు, ఎనిమిది తరగతులలో మిగిలిన సీట్లకు దరఖాసుచేసుకోవచ్చునని అన్నారు. అనాదలు, డ్రాపౌట్లు, పేద వెనుకబడిన అలాగే మైనారిటీ వర్గాలు బాలికలమాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తులు సమర్పించాలన్నారుదీనిలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్ధునులు వివరాలను సేకరింవారివద్దకు వెళ్ళి అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిలుపికన్యాకుమారి, ఎం.స్వర్ణలత, శ్రీదేవి, అమ్మాజీ, లక్ష్మీపార్వతి వీరితో పాటనక్కపల్లి హైస్కూల్ ఉపాధ్యాయుడు ఎన్‌విఎస్ ఆచార్యులు ఉన్నారు.

## మత్స్యకార గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్

### మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాలు

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం వెంకటనగరం, రాజానగరం గ్రామాలలో మంగళవారంరాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లిశ్రీనివాస్ ఆధ్వర్యంలో జగనన్నే మాభవిష్యత్ మానమ్మకం నువ్వే జగనన్న పేరిట జరిగిన కార్యక్రమంలో ఎమ్మెలేగొల్ల బాబూరావు పాల్గొన్నారు. ఇంటింటికీ స్వయంగా వెళ్ళి ప్రభుత్వ పథకాలు అందేవిషయంపైతెలుసుకున్నారు. అర్హులు ప్రభుత్వపథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయో లేదో అన్న విషయంపై ప్రత్యక్షంగా అందరినీ అడిగితెలుసుకున్నారు. మత్సకారుల జీవనవిధానాలను వారి సమస్యలను రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లిశ్రీనివాస్ ఎమ్మెల్యే గొల్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి లంకసూరిబాబు, మండలపార్టీఅధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, జిల్లాపబ్లిక్‌వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా, జగతాశ్రీను, పేట నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి పెద్దలు, వెంకటనగరం, రాజానగరం గ్రామపెద్దలు వాలంటీర్లు, కన్వీనర్లు, గృహసారదులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలులో థర్డ్‌పార్టీని ప్రోత్సహించింది టిడిపి



మాకవరపాలెం ఏప్రిల్ 18 ప్రభాతవార్త

సంక్షేమ పథకాలు అమలులో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య థర్డ్‌పార్టీతో పాలన సాగించిన తెలుగుదేశం పార్టీ వైసిపి పాలనపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ టిడిపి నాయకులను దుయ్యపట్టారు. ఈమేరకు మంగళవారం మండల పరిషత్ కార్యాయంలో తన చాంబర్‌లో స్థానిక విలేకరులతో మండల పార్టీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు జెడ్పీటిసి పెట్ల సత్యవతితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మాట్లాడుతూ మినీగోకులాలు సొమ్ము ప్రవేటు ఏజన్సీకి జమ కావడం పట్ల సరైనది కాదన్నారు. రైతులకు చెందవలసిన సొమ్ము తప్పనిసరిగా వారి అందాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. గత ప్రభుత్వంలో సామాన్య రైతులకు ఇవ్వవలసిన మినీ గోకులాలు (పశువులుషెడ్లు) టిడిపి నాయకులు కార్యకర్తలు సొంతం చేసుకున్నారని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో పనులు మంజూరు చేసి నిధులు చెల్లించకపోతే జగన్మోహన్‌రెడ్డి పాలనలో నిధులు చెల్లించిన విషయం టిడిపి నాయకులకు గుర్తులేదా అన్నారు. గత ప్రభుత్వంలో ఇంకుడు గొయ్యిలు, మరుగు దొడ్లు ప్రజలు నిర్మించుకుంటే టిడిపి నాయకులు నిధులు కాజేసిన విషయం అందరికి తెలిసిన విషయమే అన్నారు. గత ప్రభుత్వంలో పిఎసిఎస్‌లో లక్షల రూపాయలు సబ్సిడీ పేరుగా అడ్డగోలుగా కాజేసిన టిడిపి నాయకులు ప్రస్తుత ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు పెట్ల బద్రాచలం తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో నూతన ఉపాధిపనులు ప్రారంభం



కొయ్యూరు, ఏప్రిల్18, ప్రభాతవార్త

మండలంలోని నల్లగొండలో 2023-24 సంవత్సరానికి సంభందించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని నూతనపనులను మంగళవారం చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె ఉపాధికూలీలతో మాట్లాడుతూ గతేడాది రోజుకూలీ రూ.252లు మాత్రమే ఉండగా 2023-24 సంవత్సరంలో రూ.15లు అదనంగా రోజుకూలీ పెంచడం జరిగిందని ఆమె వివరించారు. టెర్రసింగ్, రాతికట్టుడు, భూమి అభివృద్ధి, పంటకాలువలు, చెరువులు తవ్వుట తదితర పనులతో పాటు రూ.కోటి విలువైన జీడి.మామిడి,కొబ్బరి, నిమ్మ, సపోట, చింత పండ్లమొక్కల నాటుటకై పనులను గుర్తించడం జరిగిందని ఆమె వివరించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధికూలీలు, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ ఉద్యోగుల అంకితభావం.. అభినందనీయం

### మారుమూల గ్రామాల్లో మకాం-ఆధార్, ఈ-సేవలకు శ్రీకారం

కొయ్యూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



అంకితభావం ఉంటే అవరో ధాన్ని కూడా అవలీలగా అధిరోహించ ్వచ్చు, చిత్తశుద్ధి ఉంటే చిరుద్యోగి కూడా పెద్దసేవ చేయవచ్చుని.. ఈ ఉద్యోగులు నిరూపించారు. మండలం లోని బంగారంపేట-1 గ్రామసచివాలయం పరిధిలోని ఎన్నోమారుమూల గ్రామాల్లో ఇప్పటికీ గిరిజనులు డిజిటల్‌సేవలకు, ఆధార్‌న మోదు,అప్‌డేట్‌వంటి సేవలకు నోచుకోక అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. ఇది గుర్తించిన అంతాడ సర్పంచ్ సుర్లచంద్రరావు గ్రామసచివాలయ ఉద్యోగుల దృష్టికి తీసుకురావడంతో బంగారంపేట-1 సచివాలయ ఉద్యోగులైన డిజిటల్‌అసిస్టెంటు కురుజు ప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంటు టి.సింహాచలం, ఆధార్ ఆపరేటర్ కె.నాగమణి, వాలంటీర్ కె.వీర్రాజు తదితరులు అంతాడ పంచాయితీ పరిధిలోని అతిమారుమూల గ్రామాలైన టెంకలపనుకుల, పారికెల, గరుడ, దేకురాయి, గంపరాయి మొదలైన పివిటిజి గ్రామాల్లో మూడు రోజుల పాటు మకాంవేసిమరి ఈ గ్రామాల పరిధి గిరిజనులకు సచివాలయపరిధిలోని అన్నిరకాల ఈ-సేవలుతో పాటు ఆధార్‌సేవలు అందించడానికి నిశ్చయించుకున్నారు. కిలోమీటర్ల దూరం కాలినడకన నడిచి గంటలపాటు వేచిచూసి పొందాల్సిన ఈ-సేవలు, ఆధార్‌సేవలు అతిమారుమూల గ్రామంలోని గిరిజనులకు అందుబాటులోనికి తేవాలన్న ఈ ఉద్యోగులు, వారిని ప్రోత్సహించిన సర్పంచ్ నిజంగా అభినందనీయులే..ఆదర్శప్రాయులే.

## బూడిదగెడ్డ వంతెన నిర్మాణం గాలికొదిలేసారా?

### రూ.2కోట్ల ఎమ్మెల్యేహామీ ఏమైంది?-ఇదేమిఖర్మలో మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి



కొయ్యూరు, ఏప్రిల్18, ప్రభాతవార్త

మండలంలోని యు.చీడిపా లెంపంచాయితీ, గుట్టలపాడు గ్రామసమీపంలోని బూడిదగెడ్డపై వంతెననిర్మాణం ప్రభుత్వం గాలికొదిలేసిందా? రూ.2కోట్లతో నిర్మిస్తామన్న పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి హామీ ఏమైంది? అంటూ టిడిపినియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి ధ్వజమెత్తారు. మంగళవారం మండలంలోని యు.చీడిపాలెంపంచాయితీలో టిడిపినేతలు ఇదేమిఖర్మ మనరాష్ట్రానికి'కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిధిగాపాల్గొన్న మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె చుట్టుప్రక్కల గ్రామస్థులతో కలిసి బూడిదగెడ్డ వంతెన నిర్మాణం నిలిచిపోవడంపై నిరశనప్రదర్శన నిర్వహించారు. ఈ సంధర్భంగా గిడ్డిఈశ్వరి మాట్లాడుతూ-చుట్టుప్రక్కల మారుమూల గ్రామాలకు వెళ్లాలంటే ప్రదనారహదారిగా ఉన్న బూడిదగెడ్డపై వంతెన నిర్మాణపనులు కనీసం 25శాతం మాత్రమేజరిగి నిలిచిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రెండుదఫాలు పంచాయితీలో పర్యటించిన ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి వంతెన నిర్మాణాన్ని పూర్తిచేయిస్తానని హామీఇచ్చారని, మరి పనులు మాత్రం జరగలేదని, మాటలుచెప్పడంకాదు, చేతలుచేసి చూపించాలని గిడ్డిఈశ్వరి సవాల్ విసిరారు. ఇప్పటికైనా ప్రజలు తేరుకుని గ్రామాలను అభివృద్ధిచేసే నాయకులను ఎన్నుకొనాలని, గ్రామాలను ముంచేసే నాయకులకు గుణపాఠం చెప్పాలని హితవుపలికారు. వైసిపిప్రభుత్వంవల్ల కాకపోతే రానున్న టిడిపిప్రభుత్వ హయాంలో ఈ వంతెన నిర్మాణం చేపడతామని అన్నారు. అంతకుముందు పార్టీకార్యకర్తలు, నేతలతో కలిసి యు.చీడిపాలెం పంచాయితీ కేంద్రంలో ఇదేమిఖర్మ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపిమండలాధ్యక్షుడు గొలిసింగిసత్యనారాయణ, ప్రధానకార్యదర్శి తోటదొరబాబు, కొర్రురామమూర్తి, కొర్రుపుల్లయ్య, పొటుకూరిసన్యాసిరావు, పల్లాఅబ్బాయిరెడ్డి, వై.వరహాల బాబు, వనగలస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారు

### అక్కరమాని విజయనిర్మల



ఆరిలోవ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహాన్‌రెడ్డి పాలనలో పేదప్రజలందరు ఆనందంగా ఉన్నారని, ప్రతి పేదవాడి కళల్లో చిరునవ్వు చూడ్డానికి ఎన్నో సంక్షేమ పథకాలు జగనన్నఅందిస్తున్నారని తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమానివిజయనిర్మల అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక 13వ వార్డు పరిధిలోగశ్రీకాంత్‌నగర్ 9వ సచివాలయంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణఆధ్వర్యంలో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకువెళ్ళి ప్రజలు సమస్యలు తెలుసుకుని జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించిఅడిగితెలుసుకున్నారు. జగనన్న పాలనలో ప్రజలందరు ఆనందంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో జీవీయంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు, గృహా సారధులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గుపిల్ల ఆధ్వర్యంలో 'మా నమ్మకం నువ్వే జగన్'



ఆరిలోవ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు పరిధిలోగల తోటగరువులో మంగళవారం మాజీ కార్పొరేటర్, వార్డు ఇంచార్జు జగ్గుపిల్ల జయ అప్పలరాజు ఆధ్వర్యంలతుర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల ఆదేశాలు మేరకు 'మా నమ్మకం నువ్వే జగన్' అనే కార్యక్రమం చేపట్టారు. ప్రతి గడపకవెళ్ళి వారి యొక్క అభిప్రాయాలను వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పైపులైన్లు వేయకుండా చర్యలు తీసుకోండి

నక్కపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



హెటిరోకంపెనీ శుద్ధిచేయకుండా సముద్రంలోనికి నేరుగా విడిచిపెట్టడం వల్ల వాటినుంచి వెలువడు తునవ్యర్థ రసాయనిక పదార్థాల వల్లమత్ససంపద నాశనంచెందడంతో మాయొక్క జీవనవిధానం అగమ్య గోచరంఉందని వలసలు వెళ్ళిపోయే పరిస్థితులు ఉన్నాయని నక్కపల్లి మండలం రాజయ్యపేటగ్రామ మత్సకారులుగ్రామకార్యదర్శికి వినతిపత్రం అందచేసారు. కాలుష్యం కారణంగా వస్తున్న అనారోగాలకఅప్పులుచేసి ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నట్లు తెలిపారు. ఉత్పత్తులను మరింతగా పెంచేం దుకుకొత్తగా పైపులైన్లు వేసేందుకు చేస్తున్న ప్రయత్నాలపై చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైనువేస్తే మత్సకారుల మనుగడ కోల్పోతారన్నారు. గ్రామాలు ఖాళీచేసే వెళ్ళే విషమపరిస్థితుల సంభవిస్థా మన్నారు. ఈకార్యక్రమంలో జిస్వామి, సిహెచ్‌సోమేష్, ఎం మహేష్‌బాబు, ఎంజాను, ఎంబాపూజీ, పిసత్తియ్య, కెకాశీరావు, పికామేశ్వరరావు, ఎంనత్త, బిశ్రీను, పికాశీరావు తదితరులు ఉన్నారు.

## పశువులను అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు

పాయకరావుపేటరూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం పిఎల్‌పురం జాతీయరహదారివద్ద మంగళవారం వాహనాలు తనిఖీలచేస్తున్న పోలీసులు నక్కపల్లి వైపునుండి వాహనంలో మూడు ఆవులు,6ఎద్దులను అక్రమంగా రవాణాచేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నారు. వారిపై కేసునమోదుచేసినట్లు ఎస్‌ఐ రమేష్ తెలిపారు.

## నేడు పరవాడ మండల వైసిపి అత్యవసర సమావేశం

పరవాడ, ఏప్రిల్18, ప్రభాతవార్త

మండలంలో వైసిపి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ప్రత్యేక సమావేశం బుధవారం ఉదయం నిర్వహించనున్నారని వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు మంగళవారం తెలిపారు. దళాయిపాలెంలో గల ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ఆద్వర్యంలో ప్రత్యేక సమావేశం జరుగునని ఈ సమావేశంకు మండలంలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు తప్పని సరిగా హాజరు కావాలని అయన కోరారు.

## ఎస్‌టిజి సర్వేను సకాలంలో పూర్తి చేద్దాం

### ఎండివో దెందుకూరి

నక్కపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన ఎస్‌టిజి సర్వే సకాలంలో పూర్తి చేసేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఎండివో దెందుకూరి సీతారామరాజు కోరారు. ఎండివో కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మండల స్థాయి వైద్య సిబ్బంది, ఐసిడిఎస్, సచివాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. ప్రధానంగా గర్భిణుల 0.5 సం.ల పిల్లలు, 6 సం.ల పిల్లల వివరాలు ఆధార్‌తో అనుసంధానం చేసేటట్టు ప్రతి ఒక్కరూ వార్డుల వారీగా శుక్రవారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ఎస్‌టిజి సర్వే నూటికి నూరుశాతం పూర ఇత చేసేటట్టు ప్రతి రోజు కృషి చేయాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేటట్టు ప్రతీ ఒక్క సచివాలయ ఉద్యోగి కృషి చేయాలని, నిర్లక్ష్యం పనిచేయదని, హాజరును పరిశీలిస్తామన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డులను ఆధార్‌కు అనుసంధానం చేసే విషయంలో దృష్టి పెట్టాడని తెలిపారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలని, కొద్ది రోజుల్లో అన్ని కేంద్రాలను ఎంపీపీ ఆధ్వర్యంలో పరిశీలిస్తామన్నారు. ఎక్కడైన మరమ్మత్తులకు గురైన వాటిని దృష్టికి తీసుకు వస్తే మండల పరిషత్‌లో తీర్మానం చేసి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. మండలంలో ఉన్న అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్‌పివో శ్రీవిద్య, ఈవో ఆర్టీ వెంకటనారాయణ, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఇసబ్బంది ఉన్నారు.



## 22న డిఎల్ పురంలో టీడీపీ భారీ సభ

### ఏర్పాట్లు పరిశీలన రాష్ట్ర మహిళా నేత అనిత

నక్కపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



స్వర్గీయ ఎన్టీఆర్ శత జయంతోత్సవాల్లో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గపు స్థాయి టీడీపీ విస్తృత స్థాయి సమావేశం మండలంలోని డిఎల్ పురంలో నిర్వహించేందుకు స్దిధమయ్యారు. ఈ సమావేశం ఈ నెల 22న జరగనున్నదని చెబుతూ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పోలిట్ బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గపు ఇన్‌చార్జి వంగలపూడి అనిత తెలిపారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం ఆమె పరిశీలించి అక్కడ పేట టీడీపీ నాయకులతో సమావేశమయ్యారు. సుమారు నాలుగువేల మంది ఈ సభకు హాజరవుతారని, అందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని వారికి అనిత సూచించారు. సాయంత్రం 5గం.కు జరిగే సభకు మాజీ స్పీకర్ యనమల రామకృష్ణ హాజరవుతారని, ఆయనతో పాటు రాష్ట్ర మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్‌లు రానున్నటు ్ల తెలిపారు. ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సమావేశంలో జిలా ్ల బీసీ సెల్ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, ఎంపీటీసీ కొండ్రకాసులు, పార్టీ నాయకులు గింజాల శ్రీను, గరికిన సింహాద్రి, ఏడిద సత్యనారాయణ, పెదిరెడ్డి చిట్టిబాబు, అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, గింజాల తాతీయులు, కుంచే మధు, మిలియం కేర్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



## గింజాలకు ఘన సత్కారం

నక్కపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



ఇదేమి ఖర్మ కార్యక్రమాన్ని, ఓటర్ జాబితాల పరిశీలతలో క్లస్టర్ పరిధిలో రాష్ట్రంలోనే రెండవ స్థానం సాధించిన సందర్భంగా అనకాపల్లి పార్లమెంటు టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావును అభినందిస్తూ పార్టీ ఎన్నికల పరిశీలకులు అల్లాడ భాస్కర్ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందించారు. లక్ష్మణరావులాంటి నాయకులు ఉంటే తిరుగులేదన్నారు.

## ఘనంగా మా నమ్మకం జగనన్న కార్యక్రమం



నక్కపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం, చినగుమ్ములూరు, కోనవానిపాలెం గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని గత రెండు రోజుల నుంచి పార్టీ శ్రేణులు, సచివాలయ కన్వీనర్లు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా జగనన్న చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ వారి ఇండ్లకు స్టిక్కర్లు అందిసూ ముందుకు సాగుతూ పలు చోట్ల పాలాభిషేకాలు చేస్తున్నారు. సర్పంచ్ కర్రి సత్యనారాయణ, వార్డు సభ్యులు సింహాద్రి యాదవ్ చినగుమ్ములూరిలో పినపాల వీరప్రసాదురావు, మైలారపు శ్రీనివాస్ రావు, ఎం.రామకృష్ణలు చురుగ్గా పాల్గొంటున్నారు.

## సీతంపాలెం, పెదదొడ్డిగల్లులో మా నమ్మకం నువ్వే జగన్

నక్కపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



నక్కపల్లి, రాష్ట్ర పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని మంగళవారం మండలంలో సీతంపాలెం, పెదబోదిగల్ల, పెదదొడ్డిగల్లు గ్రామాల్లో నిర్వహించారు. సర్పంచ్‌లు గొర్ల విజయలక్ష్మి, నాగఅప్పలరాజు, బేగం, బీబీలు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆధ్వర్యంలో ఇంఇంటికి వెళ్లి వారికి ప్రభుత్వ పథకాలు వివరించి వారి ఆమోదం మేరకు స్టిక్కర్లు అతికించి ఫోన్ కాల్‌కు విస్డ్ కాల్ నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.



## ఘనంగా ఇఫ్తార్ విందు

నక్కపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

రంజాన్ మాసం సందర్భంగా స్థానిక 50 పడకల ఆసుపత్రిలో వైద్య సిబ్బంది మంగళవారం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫార్మాసిస్టు ఇమామ్ నిర్వహించిన ఈ విందు కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.జనార్ధన్ పాల్గొని ఐక్యతకు ప్రతీక ఈ రంజాన్ అని అన్నారు. ఇమామ్‌కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది, స్నేహితులు పాల్గొని విందును స్వీకరించారు.

# జగనన్నే మా భవిష్యత్తు ప్రచారం చేస్తున్నవారికి అభినందనలు

## - మండల ఇంచార్జిలు, కన్వీనర్ల పనితీరు పార్టీకి ప్రజలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయం

## - వైఎస్సార్‌సీపీ పార్టీ వెల్లడి

విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

జగనన్నే మా భవిష యృత్తు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నందరికి అభినందనలు మరీ ముఖ్యంగా మండల ఇంచార్జులు సచివాలయ కన్వీనర్లు పనితీరు వారు పార్టీకి ప్రజలకు అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయం అభినందనీయం అని వైఎస్సార్సీపీ నాయకులు కొనియాడారు. ఇంటి గొప్ప కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న అందరికీ మన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లా నుంచి 35 నియోజకవర్గాలకు గాను గాజువాక నియోజకవర్గం 64వ వార్డు వెంకన్నపాలెం సచివాలయం ముందుగా మా భవిష్యత్తు నువ్వే జగనన్న అనేక కార్యక్రమాలు పూర్తి చేసినందుకుగాను సచివాలయాన్ని 1పాక్ టీం వారు ఈ సచివాలయాన్ని జోన్ ఒకటి నుంచి ఎంపిక చేశారు.

### గాజువాకకు గొప్ప రోజు మంగళవారం

జెఎంబి ప్రచారం ప్రారంభించిన 5 రోజుల్లోనే ప్రచారాన్ని విజయవంతంగా సమర్థవంతంగా ముగించినందుకు వార్డు 64, క్లస్టర్ 1 నుంచి వెంకటన్నపాలెం సచివాలయం సిఎంఓలో ఘనంగా సత్కరించారు.

# వైకాపా ప్రజల పార్టీ ప్రజల ప్రభుత్వం

5వ పేజీ తరువాయి

పడుతున్నారని అన్నారు.

### ఏపీలో ఎలిస్టా టీవీ తయారీ యూనిట్

ప్రముఖ గృహోపకరణాల తయారీ సంస్థ ఎలిస్టా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ. 250 కోట్ల పెట్టుబడితో 132300చ. అ విస్తీర్ణంలో తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తోందని విజయసాయిరెడ్డి అన్నారు. కడపలో ఎలిస్టా సంస్థ ఏర్పాటు చేస్తున్న ఎల్ఈడీ టీవీలు, మానిటర్ల తయారీ యూనిట్ 2024 మొదటి త్రైమాసికానికి వాణిజ్యపరంగా ఉత్పత్తి ప్రారంభమువుతుందని అన్నారు.

### వేగంగా వృద్ధి చెందుతున్న భారతదేశ జీడీపీ

జీడీపీ వృద్ధి నిలకడనప్పటికీ అంతర్జాతీయ మానిటరీ ఫండ్ అంచనా ప్రకారం భారతదేశ దేశ జీడీపీ అత్యంత వేగంగా వృద్ధి చెందుతోందని విజయసాయిరెడ్డి అన్నారు. పక్కనున్న చైనా దేశం కనాన ఇండియా జీడీపీ వేగంగా వృద్ధి చెందుతొందన్నారు. సంస్కరణలు అమలు చేయడంపైన వృద్ధి ఫలాలు సమాజంలో ప్రతి ఒక్కరికి అందేటట్లు చూడటంపైనే దృష్టిసారించాలని అన్నారు.

### భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్‌తో అంబేద్కర్ సర్క్యూట్ యాత్ర

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవితానికి సంబంధించిన అనేక విషయాలు తెలుసుకోవడానికి ఆయన జీవితంతో ముడిపడి ఉన్న అనేక ప్రదేశాలు సందర్శించానికి కే ంద్ర ప్రభుత్వం అంబేద్కర్ సర్క్యూట్ యాత్ర కోసం భారత్ గౌరవ్ ట్రైన్ ప్రారంభించడం అత్యంత సంతోషకరమైన విషయమని విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు రైల్వే మంత్రిత్వ శాఖకు అభినందనలు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ యాత్రతో ప్రజలు ఎంతో స్ఫూర్తి పొందుతారని అంబేద్కర్ జీవితానికి సంబంధించిన అనేక విషయాలు నేర్చుకుంటారని ఆయన అన్నారు.

# మూలపోర్టుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన నేడు

5వ పేజీ తరువాయి

మోసం చేసింది. కానీ జగన్‌మోహన్‌రెడ్డి ఆ వధంగా చేయలేదు. ఎన్నికల సమయంలో శ్రీకాకుళం జిల్లాలో పోర్టు నిర్మిస్తామని ఇచ్చినహామిని వాస్తవరూపంలో తీసుకువచ్చేందుకు అడుగులు ముందుకు వేసిన సిఎం జోన్ బుధవారం పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ఈ మూలపేట తొలదశలోపోర్టులో 23.5 మిలియన్ టన్నుల హ్యాండ్లిగ్ సామర్థ్యం కలిగిన నాలుగు బెర్తులను నిర్మిస్తున్నామన్నారు. మంగలవారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న సముద్రతీరాన్ని, వనరులను సద్వినియోగం చేసుకుంటామని సిఎం జగన్‌రెడ్డి అనేక సందర్భాల్లో చెప్పారని,అందులో భాగానే మ్యారీటైంబోర్డు సహకారంతో మూలపేట పోర్టు నిర్మాణాన్ని చేపడుతున్నామని చెప్పారు. బందరు, రామాయఫట్నం పోర్టుల నిర్మాణాన్ని మరింత వేగవంతం చేసి రామాయపట్నం పోర్టుకు ఈ ఏడాది డిసెంబర్ లేదా వచ్చే ఏడాది జనవరిలో తొలివెసల్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇదిలా వుండగా జవ్వలదిన్నె షిప్పింగ్‌హార్బర్ నిర్మాణ పనులు పూర్తికావస్తున్నాయని, శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో 170 కోట్లరూపాయలతో బుడగట్లపాలెంలో మరొక పిషింగ్ హార్బర్ నిర్మించనున్నామని మంత్రి అమర్నాథ్ తెలిపారు. మూలపూట పోర్టు, సిక్సలైన్ల హైవే నిర్మాణం పూర్తయితే శ్రీకాకుళం జిల్లా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని అమర్నాథ్ ఆశాభావం వ్యక్తం చేసారు. ఇదిలా ఉండగా ఉత్తరాంధ్రలో మరొక కీలకఘట్టానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తెరతీయనున్నారని అమర్నాథ్ చెప్పారు. వచ్చేనెల మూడవ తేదీన సుమారు 3,500 కోట్ల రూపాయలతో నిర్మించనున్న భోగాపురం ఎయిర్‌పోర్టుకు జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాన చేయనున్నారని అమర్నాథ్ తెలిపారు. ఇప్పటికే శ్రీకాకుళం జిల్లాలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామని, ఉదద్దానం కిడ్నీ బాధితులకోసం రీసెర్చ్ సెంటర్‌ని ఏర్పాటు చేశామని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు.గత ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఎప్పుడైనా ఇంత మేలు చేసిందా అని ఆయన ప్రశ్నించారు. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ మూలపాడు పోర్టు నిర్మాణం పూర్తయితే చత్తీస్‌ఘడ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి మినరల్స, గ్రానైట్స, వివిధ రకాల ఉత్పత్తులు దేశ, విదేశాలకు ఎగుమతి చేయడానికి ఎంతగానో ఉపకరిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల విశాఖలో జరిగిన ఇండస్ట్రియల్ సమ్మిట్లోవ వచ్చిన ఎంఒయులు ఒక్కటొక్కటిగా కార్యరూపం దాలుస్తున్నాయని చెప్పారు.ఇప్పటికే 99 వాణిజ్యసంస్థలు రాష్టంలో పరిశ్రమలను ఏర్పాటుచేసుకునేందుకు ముందుకు వచ్చాయని, ప్రస్తుతం ఇవి స్థల పరిశీలనలో ఉన్నాయని, దీనికి సంబంధించి ఛీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో ప్రభుత్వం వేసిన రెండు కమిటీలు అధ్యయనం చేస్తున్నాయని అమర్నాథ్ తెలిపారు. రామాయపట్నం పోర్టుకు సమీపంలో 3,500 ఎకరాల భూమిని పారిశ్రామిక అవసరాల కోసం సిద్దంచేశామని, అలాగే మూలపేట వద్దఉన్న కేంద్రప్రభుత్వ భూములను కూడా రాష్ట్రప్రభుత్వానికి బదలాయించమని కోరామని ఆయన వివరించారు. ఏది ఏమైనా మూలపేట పోర్టు, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టులతో ఉత్తరాంధ్ర ముఖచిత్రం మారబోతుందని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు.

### విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వమే నడపాలి:

ఇదిలా ఉండగా విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సంబంధించి విలేకరులు అడిగిన ప్రశ్నకుమంత్రి అమర్నాథ్ సమాధానమిచ్చారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ కేంద్రప్రభుత్వ సంస్థగానే ఉండాలని, ప్లాంట్‌ను ముక్కముక్కలుగా చేసి విక్రయించడానికి కేంద్రప్రభుత్వం ప్రయత్నాలను విరమించుకోవాలని మంత్రి అమర్నాథ్ విజ్ఞప్తి చేసారు. కేంద్రప్రభుత్వ పాలసీలో భాగంగా విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను విక్రయిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని, నష్టాల్లో ఉన్న అనేక పరిశ్రమలను కేంద్రం ఇప్పటికే నడుపుతోందని, అటువంటప్పుడు స్టీల్‌ప్లాంట్ నడపడానికి ఎందుకు వెనుకాడుతోందని ఆయన ప్రశ్నించారు. 32 మంది బలిదానంతో సాధించుకున్న స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రప్రభుత్వం, దాన్ని కొంటామంటు తెలంగాణ ప్రభుత్వం రోజుకో మాటతో విశాఖపట్నం వచ్చి అలజడి సృష్టిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించకూడదన్నది తమ ప్రభుత్వ అభిమతమని, ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కార్మికులు చేపడుతున్న ఉద్యమాలకు రాష్ట్రప్రభుత్వం దన్నుగా నిలుస్తుందని అమర్నాథ్ స్పష్టం చేసారు.

# త్వరలో మూలపేట పోర్టు నిర్మాణానికి సీఎం జగన్ శంకుస్థాపన

5వ పేజీ తరువాయి

9.30 నిమిషాలకు హెలికాప్టర్‌లో బయలుదేరి శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట గ్రామానికి చేరుకుని పోర్టు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నడం జరుగుతుంది. ప్రజాప్రతినిధులు ఎటువంటి ఇబ్బంది లేకుండా సన్నాహాలు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి తెలిపారు. అనంతరం ఆ ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి సీదిరి అప్పలరాజు స్వయంగా పాల్గొని అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు.

# సీరియల్ రేపిస్ట్ అరెస్ట్

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖ నగరంలో బాలికపై అఘుత్యానికి పాల్పడిన సీరియల్ రేపిస్ట్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ తెలియజేసారు. ఈనెల 9న 11 గంటల సమయంలో ఆరిలోవ ప్రాంతంలో 4వ తరగతి చదువుతున్న తొమ్మిదేళ్ల బాలిక వీధిలో ఆడుకుంటుంది. ఆ సమయంలో ఓ యువకుడు బైకు పై అక్కడికి వచ్చి హెచ్‌సిజీ ఆసుప్రతి చిరునామా తెలుపమని బాలికను మభ్యపెట్టి బైకుపై ఎత్తుకెళ్లాడు ఆనంతరం ముడసర్లోవ పార్కు దగ్గర గల పొదల్లోకి తీసుకెళ్లి భయపెట్టి దాడి చేసి అత్యాచారానికి పాల్పడి పరారయ్యాడు. బాధిత బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో ఆరిలోవ పోలీసులు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పోక్సో కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ టివి పుటేజ్‌ల ఆధారంగా బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడు నగరంలోని రామా టాకీస్ ప్రాంతలో నివాసముంటూ బీచ్ రోడ్డులోని అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్ పనిచేస్తున్న గొండెల సాయి కుమార్ (23)గా గర్తించారు. నిందితుడు సాయికుమార్‌పై గత ఏడాది అక్టోబర్ 29న ఆరిలోవలో మరో కేసు ఉందని, అప్పట్లో 10 ఏళ్ల బాలికపై అఘూయిత్యం చేశాడని తెలిపారు. ఈ కేసుకు సంబందించి అప్పట్లో రెండున్నర నెలు జైల్లో ఉన్నాడని కండిషన్ బెయిల్ పై బయటకు వచ్చాడని అయిన అతనిలో పరివర్తన రాలేదని సిపి త్రివిక్రమ్ వర్మ స్పష్టం చేశారు. నిందితుని అడ్రస్సు ఆరిలోవ, తోట గరువు అని చెబుతున్నప్పటికీ రామాటాకీస్‌లో నివాసముంటున్నాడని తెలిపారు. నిందితుడు ఉన్నత విద్యావంతుడని బిఎసీ ్స మైక్రో బయాలజీ చదివాడిని, ఓ ల్యాబ్‌లో కూడా పని చేసినట్టు సిపి పేర్కొన్నారు. ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ డీసీపీ విద్య సాగర్ నాయుడు, దిశా ఏసీపి వికేకానంద తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలందరికి గుండె చప్పుడు జగనన్న ఒక్కడే కంటికి రెప్పలా ప్రజల భవిష్యత్తుకి భద్రత అందిస్తూ ప్రజల ప్రేమాభిమానాన్ని పొందుతున్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఆయనకు మన జీవితాలను మరింత మెరుగుపరిచేందుకు తోడ్పడాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని మనందరి మద్దతుని అందిద్దాం అని చైర్మన సూక్ష్మ చిన్న, మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సమన వ్యయకర్త ఆదారి ఆనందకుమార్ పాల్గొన్నారు. పశ్చిమ నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో మర్రిపాలెం వుడా లేఅవుట్ నందు మంగళవారం 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా ఆధ్వర్యంలో గొల్లవీధి, రెడ్డి వీధి, ఏరియాకి సంబంధించి, 67వ రోజు గడపగడపకి మన ప్రభుత్వంకార్యక్రమం నిర్వహించారు. 350 గడపలను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పధకాలు , వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటికి పరిష్కారాల కోసం సంబంధిత అధికారులను సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం జగనన్నే మా భవిష్యత్తు పరిపాలనపై అందరి విశ్వాసంతో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి దాడి సత్యనారాయణ, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు బద్రీనాథ్ 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, పీలకారామ్‌మోహన్‌రెడ్డి, భూస అప్పలరెడ్డి, సోషల్ మీడియా కో కన్వీనరు స్పందన బాబురావు, సచివాలయం సిబ్బంది.కన్వీనర్లు, గృహసారధులు, వైయస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, యువత, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం సచివాలయం క్లబ్ రోడ్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

5వ పేజీ తరువాయి

ప్రతి ఇంటికి తిరుగుతూ జగననన్న మూడేళ్ల పరిపాలనలో సంక్షేమా పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు వచ్చిన లబ్ది గూర్చి వివరిస్తూ ఇంకా మీకు అర్హత వుండి ఏమైన పథకాలు రాలేదా అని అడిగి తెలుసుకుని ప్రభుత్వం అధికారులను తక్షణమే వారి సమస్యలను పరిష్కరించవలసినదిగా అదేసించడమైనది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు యలమంచిలి మునగపాక అచ్చుతాపురం, రాంబిల్లి మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం దిగ్విజయంగా పూర్తిచేసిన కార్పొరేటర్, వార్డు అధ్యక్షులకు ఆదారి అభినందనలు

5వ పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రాష్ట్ర చిన్న మధ్యతరహా అబివృద్ధి సంస్థచైర్మన్ విశాఖ డైరీ చైర్మన్ ఆదారి ఆనందకుమార్ అదేశాల మేరకు 58వ వార్డు కార్పొరేటర్ గులిగిందల లావాణ్య వార్డు అధ్యక్షులు గులిగిందాల కృష్ణ పర్యవేక్షణలో వార్డు పరిధిలో ఉన్న ములగాడ-1, ములగాడ-2 గొల్లలపాలెం, కుంచమాంబ కాలనీ, కోడిపందాల దిబ్బ ఉప్పరకాలనీ పరిధిలో సచివాలయంలోని ప్రతి గడప గడపకు వెళ్ళి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేస్తూ గత ప్రభుత్వం పరిపాలన ఎలా ఉంది మన జగనన్న ప్రభుత్వంలో మీరు లబ్ధి పొందింటే మన జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని సచివాలయం కన్వీనర్లు వాలంటీర్లు, కలిసి ప్రజలు అందరూ ఆశ్వీరదించాలని కోరారు. ఈ సందర్భంగా లబ్దిదారులు తెలియజేసిన విషయాలు జగనన్న అందించిన సంక్షేమ పథకాల లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వ జన్మభూమి కమిటీ ద్వారా కార్యకర్తలు దోచుకోదాచుకోనే దాచుకునే అనే ప్రభుత్వం ఇంకా మాకు వద్దు బాబోయ్ అని ప్రతి ఇంటా 5618 గడపల లబ్ధిదారులకు ఈ రోజువరకు తెలియజేస్తూ మళ్ళీ మళ్ళీ జగనన్న ప్రభుత్వాన్ని మా పూర్తి మద్దుతు ఇస్తామని మళీ జగనన్నే ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నాము అని తెలిపారు. ప్రభుత్వం మునుపెన్నడూ లేనవిదంగా మా ఈ ప్రభుత్వం ప్రజల వద్దకు పరిపాలన అందిస్తున్నారు. చెప్పడానికి చాలా ఉన్నాయి అందులో అమ్మఒడి, ఆసరా, పెన్షన్లు, చేయూత, చేదోడు, తోడు, కాపునేస్తం, రైతులకు రైతు భరోసా రైతు భరోసా కేంద్రం ద్వారా మంచి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అలాగే వైద్యం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వెళ్లిన ప్రతి ఇంటింకి ఆదారి ఆనంద్‌కుమార్ 2024 ఎన్నికలలో ఎమ్మెల్యేగా అత్యంత మెజారిటీతో గెలిపించి ఆశ్వీరదించమని 58వ వార్డులో సుమారు 5618 ఇళ్లకు వెళ్లి ప్రజలను కోరిన సేకరించి సమాచార పుస్తకాలను ఆనంద్‌కుమార్‌కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అందిరికంటే ముందుగా దిగ్విజయంగా పూర్తి చేసిన కార్పొరేటర్ వార్డు అధ్యక్షులు కన్వీనర్లు, గృహ సారధులకు పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.

# జి 20 పేరుతో కోట్లు దోచుకున్న జగన్‌రెడ్డి

విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

జి 20 పేరుతో కోట్లు దోచుకున్న జగన్మోహన్‌రెడ్డి అని జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ జి 20పేరుతో 135కోట్లు దోచుకున్నారు. దీనికి ఒ వర్గాన్ని పెట్టుకొని కడప నుంచి తీసుకొని వచ్చి వారికి అప్పజెప్పారు. సినిమా సెట్ వేసి బొమ్మ చూపించారు జీ 20 సదస్సును మేయర్ ని పిలవలేని స్థితిలో కార్పొరేషన్ ఉంది జీవీఎంసీ లో ప్రతి ఒక్కరు దోచుకున్నారు. ఆఖరికి పువ్వుల తో కూడా డెకరేషన్ చేసి దోచేశారు అని అన్నారు. విశాఖకు కడప సంస్కృతి తీసుకువచ్చారు. బీచ్‌లో గాలి పటాలకు బొట్లుకు 4 కోట్లు ఖర్చు చేస్తారా అని ప్రశ్నించారు. కడప నుంచి విజయవాడ నుంచి కాంట్రాక్టర్లు తీసుకొని వచ్చి పర్సంటేజి ల కోసం పనులు అప్పగించారిన ఆరోపించారు. చీఫ్ సెక్రటరీ లక్ష్మి మీద గతంలో ఎన్నో ఆరోపణలు వచ్చాయి. అయినప్పటికి కూడా నిర్భయంగా అవినీతితో సదస్సు నిర్వహించారు అన్నారు. దొంగ పని చేయండి ఆ పనికి నేనే సహకారిస్తా అనే రీతిలో జగన్మోహన ్‌రెడ్డి అధికారులకు పరిపాలన చేయమంటున్నారు. విశాఖను రాజధాని చేయడం దోచుకోవడానికేనా అనిపిస్తుంది. మీ బాగోతంటీడీపీ బయట పెడుతుంది అని చెప్పారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్ల శ్రీనివాసరావు, పీవీ నరసింహ, శరగడం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు జన్మదినోత్సవం ఘనంగా జరపాలి

విశాఖపట్నం ఏప్రిల్ 18, ప్రభాతవార్త

చంద్రబాబు జన్మదినోత్సవం ఘనంగా జరపాలని జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాదర్ పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాశర్ల విశాఖ పార్లమెంట్ అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు జన్మదినోత్సవాన్ని పురష్కరించుకోని అనుబంద సంఘాల సేవా కార్యక్రమాల ద్వారా జన్మదిన వేడుకలు జరపాలని కోరారు. అధిష్టానం ఇచ్చే కార క్రమాలు అనుబంధ సంఘాలన్నీ సమిష్టిగా విజయవంతం చేయాలని చెప్పారు. ఈనెల చివరి వారం నుంచి అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారోత్సవాలు ఉంటాయని తెలిపారు. ఇటీవల మధురవాడలో జరిగిగన సదస్సు విజయవంతంగా జరిగిందని ఆ సదస్సు విజయవంతానికికృషి చేసిన ప్రతి ఒక్కరికి పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈసమావేశంలో తెలుగు యువత వలిశెట్టి తాతాజీ, మొల్లి పెంటిరాజు తెలుగు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మీ, గనగళ్ల సత్య, ఈతలపాక సుజాత, బీసీ సెల్ అధ్యక్షుడు ఈతలపాక సుజాత, బీసీ సెల్ అధ్యక్షుడు తిమ్మిన విజయ్ కుమార్ అనుసూయ మధు, టి త్రినాధ్, లీగల్ సెల్ కె వి రమికుమార్, స్వామి గిరిధర్ నక్క లక్ష్మణరావు కొర్ర నాగార్జున ఎస్సీ సెల్ బుదుమూరి గోవింద్ జయరాజ్, జాన్ సంస్కృతిక విభాగం సిహెచ్ పోలారావ్, జనర్ధాన్ మహమ్మద్ గౌస్ ఈసారపు వాసు, మైలపల్లి శ్రీనివాసరావు, కాళీ ప్రసాద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కెయిర్న్ ఆయిల్ గ్యాస్ గ్రీన్ స్టేప్స్‌తో భాగస్వామ్యం

అల్లిపురం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

కెయిర్న్ ఆయిల్ గ్యాస్ అతిపెద్ద ప్రైవేట్ చమురు గ్యాస్ అన్వేషణ, ఉత్పత్తి సంస్థ, వేదాంత గ్రూప్ యూనిట్ రాజస్థాన్, గుజరాత్, ఏపిప్రభుత్వాలతో మూడు వేర్వేరు అవగాహన ఒప్పందాలపై సంతకం చేసినట్లు ప్రకటించింది. 0.75 మిలియన్ చెట్లను సామూహికంగా నాటడం ద్వారా జీవవైవిధ్య పరిరక్షణ కోసం వారి జిల్లా పరిపాలనలతో పాటు మాస్ ప్లాంటేషన్ ద్వారా కార్బన్ 4,500 భారతీయ గృహాలను విద్యుతీకరించడానికి అవసరమైన ఉద్గారాలకు సమానం కెయిర్న్ ఈ మూడు అవగాహన ఒప్పందాలు ఉన్నాయి. 2050 నాటికి నికర-సున్నాకార్బన్ ఉద్గారాలను సాధించడానికి అంతర్గత కార్బన్ ఆఫ్‌సెట్టింగ్ కోసం అవడాహన ఒప్పందాల ద్వారా సీక్వెస్టర్ చేయబడిన కార్బన్‌ను కైరన ఉపయోగిసుంది. నేషనల్ లీ డిటర్మిన్డ్ కాంట్రిబ్యూషన్స్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని ఆసంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

# హైదరాబాద్‌లో రాడిసన్ హోటల్ గ్రూప్ లగ్జరీ బ్రాండ్ రాడిసన్ కలెక్షన్

విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

రాడిసన్ హోటల్ గ్రూపు తన లగ్జరీ లైఫ్‌స్టైల్ బ్రాండు రాడిసన్ కలెక్షన్ భారతదేశంలోని హైదరాబాద్‌లో మొదటి హోటల్‌ను ప్రారంభించింది హైదరాబాద్ నగరం భారతదేశంలోని అతిపెద్ద టెక హబ్‌లలో ఒకటిగా, సా మ్మరక చిహ్నాలు, ఐకానిక్ ఫుడ్ స్ట్రీట్‌లతో ప్రసిద్ధి చెందడంతో పాటు విశ్రాంతి వా ్యపార అతిధులకు అనుభవాల సంపదను అందిస్తోంది. హోటళ్ళు, రిసార్ట్‌ల విలాసవంతమైన జీవన శైలి కలెక్షన్ ప్రత్యేక స్థానాలను కలిగి ఉంది. ఈ ఐకానిక్ ప్రాపర్టీలు ప్రామాణికమైన స్థానిక ప్రభావం వుంది. యాజమాని విలువలను ఆన్‌లాక్‌చేసేందుకు సృష్టించబడిన ఈబ్రాండ్. సంపన్న ప్రయాణీకులతో కనెక్ట్ అవుతున్నప్పుడు ప్రీమియం మార్కెట్ వర్గాల్లో హోటల్ కలెక్షన్ లను అన్వేసించేందుకు ఆవకాశాలను అందిస్తుంది.

# దోచుకో.. దాచుకో.. పంచుకో.. తినుకో

5వ పేజీ తరువాయి

ఆయనతో పాటు చాలామంది సిద్దపడినట్టు తెలిసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా గతపాలకవర్గం ప్రస్తుత పాలకవర్గం వచ్చిన తర్వాత షాపులు రెన్యువల్ పేరు చెప్పి పంచాయితీ డబ్బులు దండుకుని అవి పంచాయితీ రికార్డుల్లో చూపించకుండా నేరుగా దోచుకుంటున్నట్లు తెలిసింది. గత 40 ఏళ్ళునుండి ఈ షాపుల్లో ఉన్న వ్యక్తులు మేము ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు చూడలేదని గత ఈ పాలకవర్గం వచ్చిన తర్వాతే డబ్బులు దండుకునే సాంప్రదాయం మొదలైందని కొంతమంది బిక్కుబిక్కుమంటూ కక్కలేక మింగలేక అటు ఇటూగా ప్రభాతవార్తకు సమాచారం అందిస్తూ మమ్మల్ని వీధిన పెట్టవద్దు అవసరం అయితే మీతరుపున న్యాయం చేయండంటూ కొంతమంది చేస్తున్న వాఖ్యలు ప్రభాతవార్తను కలిచివేసింది. వివరాలలోనికి వెళితే పాయకరావుపేట గౌతమ్ జంక్షన్లో సుమారు 40 ఏళ్ళక్రితం నిర్మించిన మెయిన్‌రోడ్‌కు ఆనుకుని 6 పాత షాపులు అదేవిధంగా సుమారు 6 ఏళ్ళక్రితం మెయిన్‌రోడ్‌ను ఆనుకుని నిర్మించిన ఒక పెద్దహోటల్ సుమారు 10 షాపులు పంచాయితీ నిభంధనల ప్రకారం అద్దెకు ఇచ్చింది. ప్రతి 3ఏళ్ళకు ఒకసారి షాపుల్లో ఉంటున్న వారికి రెన్యువల్ చేసి అద్దెకూడా సుమారు 40శాతం పెంచాలి. అలా అద్దెపెంచి వారిపై పంచాయితీ చర్యలు తీసుకుంటుంది. పాయకరావుపేట పట్టణ పంచాయితీ మెయిన్‌రోడ్‌కు ఆనుకుని ఉన్న పాత 6 షాపుల్లో గత40 ఏళ్ళుగా రెన్యువల్ ప్రకారం పంచాయితీ విదించిన అద్దెకు షాపులో ఉంటున్నవారు చెల్లిస్తూ వస్తున్నారు. 6ఏళ్ళ క్రితం అప్పటి పాలకవర్గం ఉన్న సమయంలో షాపులు రెన్యువల్ చేయించాలంటే ఒక్కొక్క షాపుకు లక్షరుపాయలు చెల్లించాలని డిమాండ్ చేసినట్టు తెలిసింది. దీంతో చేసేదిలేక తప్పించుకునే మార్గం లేకపోవడంతో లక్ష రూపాయలు చెల్లించి అప్పట్లో షాపులు రెన్యువల్ చేయించుకున్నట్లు భోగట్టా. అప్పట్లో షాపు అద్దె 5వేలుగా ఉండేది. రెన్యువల్ తర్వాత అద్దె 9వేలకు పెంచారు. కరోనా వల్ల ఇటీవల రెండేళ్ళ పాటు వ్యాపారాలు జరగలేదు. దీంతో వ్యాపారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగా షాపులు రెన్యువల్‌చేసి మూడు సంవత్సరాలు కావడంతో మళ్ళీ కొత్తగా రెన్యువల్ చేసేందుకు పంచాయితీ సిద్దపడింది. ఈసారికూడా గతపాలకవర్గంలో మాదిరిగానే ఈ పంచాయితీలో కూడా షాపులు రెన్యువల్ మెయిన్‌రోడ్‌కు ఆనుకున్న 6 పాతషాపులు ఒక్కొక్కటి 50 నుంచి 75వేల రుపాయలు చొప్పున చెల్లించాలని డిమాండ్ చేసినట్లు తెలిసింది. ఇప్పటికే ఈ సొమ్ములను షాపుదారులు చెల్లించినట్లు భోగట్టా. మిగిలిన కొత్తషాపులు కూడా రెన్యువల్‌కు కొంతసొమ్ము వసూళ్ళు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. అసలే వ్యాపారాలు లేక బిక్కుబిక్కు మంటున్న వ్యాపారులకు రెన్యువల్ పేరుతో అద్దెలు పెంచడంతోపాటు లంచాలు కూడా చెల్లించడం ఏమిటని వ్యాపారులు లోలోపల కుమిలిపోతున్నారు. మళ్ళీ ఇప్పుడు అద్దె ఎంత పెంచుతారో అని ఆందోళన చెందుతున్నారు. వ్యాపారుల దగ్గర లంచాలు తీసుకున్న సొమ్ము పంచాయితీ ఖాతాలోకి జమకావు. ఇది ఎవరి ఖాతాలోనికి వెళుతుందో ఆదేవుడికే ఎరుక. పంచాయితీ సిబ్బందిని ఈ విషయమై చర్చించగా రెన్యువల్‌కోసం కొంత డబ్బులు వసూలు చేసిన విషయం తమదృష్టికి ఇంకా రాలేదని చెప్పారు. మరిలంచం సొమ్ము అదనంగా వ్యాపారుల దగ్గర ఎవరు వసూలు చేస్తున్నారో చెప్పడానికి వ్యాపారులు భయపడి ముందుకు రానట్లు తెలిసింది. పంచాయితీ ఉన్నతాధికారులు తక్షణమే పాయకరావుపేట వచ్చి ఈ షాపులు వ్యాపారులతో పర్సనల్‌గా వాస్తవాలు చెప్పిన వారికి అండగా ఉంటామని హామీ ఇస్తూ మాట్లాడి లంచాలు ఎవరికి ఇచ్చారన్న దానిపై విచారణ నిర్వహించి అసలు విషయాలు రాబట్టాలని తద్వారా లంచాలు ఇచ్చిన విషయం నిజమైతే అటువంటి వారిపై కఠినచర్యలు తీసుకుంటే భవిష్యత్‌లో ఇలాంటి చీప్‌ట్రిక్కుప్లే చేసి డబ్బులు దండుకునే వారికి అడ్డుకట్ట వేయవచ్చునని పలువురు అభిప్రాయపడుతున్నారు. కరోనా కారణంగా రెండు సంవత్సరాల పాటు వ్యాపారాలు లేనందున అద్దె అతి తక్కువ పెంచాలని వ్యాపారులు కోరుతున్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అరకు నియోజకవర్గం శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణకి ఘన స్వాగతం

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం దారెల గ్రామ సచివాలయం (10390727) కోడ్ పరిధిలోని పెటమలి పుట్టు, పెద్దపేట గ్రామములోని మొత్తం 239 గడపలలోనీ మొదటి రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అరకు నియోజకవర్గం శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ నేడు ప్రతి కుటుంబం ఆనందంగా వుందని అర్హతే ప్రామాణికంగా పథకాలు అందరికీ అందుతున్నాయని గత తెలుగుదేశం ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పిన వారికే సంక్షేమ పథకాలు పచ్చ కండువాలు కప్పుకునే వారికే పథకాలు అందేవి ఏ గ్రామంలోకి వెళ్లినా గత ప్రభుత్వం గురించి ఇదేమాట చెబుతున్నారన్నారు. వైఎస్ జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రతి కుటుంబం ఆనందంగా ఉందని వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని తెలియజేస్తూ లబ్ధి పత్రాలను గడప గడపకు అందజేస్తూ మీ ఇండ్లకు వెళ్లి కలిసి రావాలంటూ జగనన్న చెప్పారని పథకాలు అందుతున్నాయా? పథకాల కోసం ఎవరికైనా లంచం ఇస్తున్నారా? అని అరకు నియోజక వర్గం శాసనసభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఎవరికీ రూ పాయి కూడా లంచం ఇవ్వలేదని, వాలంటీర్లు ఇంటివద్దకే వచ్చి అన్నీ పత్రాలు తీసుకెళ్లి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాలు వచ్చేలా చేస్తున్నారని మహిళలు గ్రామస్థులు వెల్లడించారు. నేరుగా మా ఖాతా ల్లోకే డబ్బులు వేస్తున్నారన్నారు. ఇంతకంటే మాకేం కావాలి అని గ్రామస్థులు తదితరులు జగనన్న వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ (ప్రభుత్వానికి) జేజేలు పలికారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించడమే తమ లక్ష్యమనీ ఏ గడపకు వెళ్లినా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధి నాయకత్వంలో పేద, బడుగు, బలహీన, సంబంధిత వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ప్రజల ఆశీస్సులు తమ ప్రభుత్వానికి ఉన్నాయని రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికలలో కూడానూ మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే మళ్ళీ అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా అరకు నియోజకవర్గం శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు. నేడు జరిగిన ఈ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ, వైసీపీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున పార్టీ సీనియర్ నాయకులు కూడా మచ్చులింగం, అరబీరు జగబంధు, కొండలరావు, జయదేవ్, తిరుపతిరావు, సుందర్‌రావు, తిరుపతిరావు, జయరాం, వివిధ శాఖల డైరెక్టర్లు వైఎస్సార్ కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కన్వీనర్, దారెల గ్రామ సచివాలయ కన్వీనర్ పాంగి పులిరాజు, గ్రామ సచివాలయ కన్వీనర్, ప్రభువు, గౌరీ శంకర్, గృహసారధులు కామేష్ రాజు సోనాదోర్, బలోకు దొర, స్థానిక నాయకులు అతిరం, రాము, కార్యకర్తలు, మండల తహశీల్దార్ నర్సమ్మ, మండల ఎంపీడీ రమేష్, గ్రామ సచివాలయం సిబ్బంది, వార్డు వాలంటీర్లు, హనుమంతరావు, ఆనందరావు, సుబ్బారావు, గ్రామ వార్డు సభ్యులు, మహిళలు, వైఎస్సార్ అభిమానులు పాత్రికేయ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## 108, 104 వాహనాలు అత్యవసర పరిస్థితుల్లో రాక

# ప్రాణాలు గాలికి విడిచి పెడుతున్న ఆదివాసీలు

### కర్లపాదోర్ గ్రామంలో బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టండి మహా ప్రభో -జిల్లా కలెక్టర్.. తక్షణమే స్పందించాలి? -ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్‌పర్సన్ పాచి పెంట శాంతకుమారి డిమాండ్

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం పంచాయితీ కర్లపాదోర్ గ్రామంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్, అరకు వ్యాలీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పాచి పెంట శాంతకుమారి పర్యటనలో భాగంగా గ్రామంలో పెద్ద వాగు పారే గడ్డ వలన గ్రామ ప్రజలు నానవస్థ పడుతున్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ఎంపీటీసీ ఎంపీపీ జడ్పిటిసి, ఎమ్మెల్యే గాని ఈ గ్రామంలో సందర్శించిన దాఖలు లేవు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారు ప్రజాప్రతినిధులు అత్యవసర పరిస్థితుల్లో గర్భిణులకు 108,104 వాహనం కూడా రాని పరిస్థితి డోలిమోతతో ప్రాణాపాయ స్థితిలో హాస్పిటల్‌కి చేరుకునే దుస్థితి ఏర్పడుతుంది. భారీ వర్షం కురిస్తే బయట బాహ్య ప్రపంచంతో సంబంధం తెగిపోతుంది. ఎవరి శుభకార్యానికి కానీ చావుకార్యానికి గాని వెళ్లడానికి కూడా ఎటువంటి ఆస్కారం లేని పరిస్థితిలో గ్రామస్తులు దిక్కుతోచని దీనస్థితిలో ఉంటున్నారని శాంతకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్, ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి పాడేరు వారు మానవ దృక్పథంతో స్పందించి ఈ గ్రామానికి బ్రిడ్జి నిర్మాణం తక్షణమే చేపట్టాలని గ్రామస్తులు తరపున కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నామని లేనియెడల భారీ ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మెంబర్ పి చిన్న స్వామి మండల అధ్యక్షుడు వేంగడ నీలకంఠం పెదబయలు మండల అధ్యక్షుడు కొర్ర కోమటి. అరకు వేలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇన్‌చార్జి జంపారంగి వెంకటబాబు కొర్ర వాసు కొర్ర గణపతి వంతల బాలరాజు కొర్ర వరహాలమ్మ వంతల బలబద్రుడు గ్రామస్తులు మహిళలు యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ కిముడు గాసిరామ్‌కీ ఎమ్మెల్యే ఫాల్గుణ పరామర్శ

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండల కించాయిపుట్టు పంచాయితీ మాజీ ఎంపీటీసీ సభ్యుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కిముడు గాసిరామ్ అనారోగ్యంతో ఉన్న విషయ సమాచారం తెలుసుకొని మాజీ ఎంపిటిసి స్వగ్రామమైన మినుములపుట్టు, గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని తగిన విశ్రాంతిని తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన అరకు నియోజకవర్గ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ అరకు, శాసనసభ్యులుతో పాటుగా సీనియర్ నాయకులు కొండల రావు, తిరుపతి, ఉన్నారు.

# డిపివో ఆకస్మిక తనిఖీ ... శానిటేషన్ పనులు చేపట్టండి

నక్కపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త




మండలంలో గొడిచెర్ల సచివాలయాన్ని మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా జిల్లా పంచాయితీ అధికారిణి శిరీషా రాణి తనిఖీ చేశారు. గ్రామంలో శానిటేషన్ బాగోలేదని, తక్షణమే శానిటేషన్ పనులు చేపట్టాలని ఇవో ఆర్డీ వెంకటనారాయణ ద్వారా కార్యదర్శి సాయిలక్ష్మికి సూచించారు. అనంతరం గ్రామంలో ఉన్న చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించి వానపాములు ఎదుగుదల ఏ విధంగా ఉందనేది క్షుణ్ణంగా చూపించారు. ప్రజల్లో పూర్తి స్థాయిలో వీటి నిర్వహణపై అవగాహన కలి ్పంచాలని ఆదేశించారు. సచివాలయాల వారీగా డిపివో ఆదేశాలను ఇవో ఆర్డీ వెంకటనారాయణ ఎండివో కార్యాలయంలో సమీక్షచేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు మజ్జి శ్రీను, నర్సింగరావు, నర్సింహరాజు, సాయిలక్ష్మి, పివిపి రాజశేఖర్, కిరణ్‌లు ఉన్నారు.




# జాతీయ స్థాయిలో సేఫ్టీ అవార్డు గెలుచుకున్న సింహాచలం డిపో డ్రైవర్

సింహాచలం, ప్రభాతవార్త




సింహాచలం డిపో డ్రైవర్ ఎస్.ఎ.ఎన్ రాజు జాతీయ స్థాయిలో ఢిల్లీలో అసోసియేషన్ స్టేట్ రోడ్డు ట్రాన్‌పోర్టు అండర్ టేకింగ్స్ సంస్థ జాతీయ స్థాయిలో అవార్డు ప్రకటించింది. అవార్డు ఉత్తమ అవార్డుగా ఎస్.ఎ.ఎన్ .రాజుకి దక్కింది. సింహాచలం డిపోలో సుమారు 33 సంవత్సరాలు సర్వీసులో ఒక యాక్సిడెంట్ కూడా చేయకుండా తన ఉద్యోగంను సమర్ధవంతంగా నిర్వహించడం వలన ఈ అవార్డు దక్కింది. అన్ని రాష్ట్రాల ఆర్టిసి నుండి మొత్తం 42మంది సేఫ్టీ డ్రైవర్‌ను అందులో సింహాచలం డ్రైవర్‌కి ఈ అవార్డు రావడం చాలా సంతోషకరం అని సింహాచలం డిపో మేనేజర్ రాజశేఖర్ అభినందించారు. ఎస్.ఎ.ఎన్.రాజు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

## 26న సర్వసభ్య సమావేశం



హుకుంపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

ఈ నెల 26న బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని స్థానిక ఎంపీడీవో వెంకటరావు పేర్కొన్నారు. శుక్రవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎంపీడీవో కార్యాలయం మందిరంలో నిర్వహించే సమావేశానికి మండల స్థాయి అధికారులు, దాదాపుగా 28 శాఖల అధికారులు హాజరుకావాల్సి ఉంటుందని తెలిపారు. అధికారులు మండలంలో వారి పనితీరుపై సమీక్ష ఉంటుందని తెలిపారు. అలాగే మండలంలో నాయకులు తప్పకుండా హాజరుకావాలని పేర్కొన్నారు. 26వ తేది ఉద యం 10.30 నిమిషాలకు సమావేశం ప్రారంభిస్తామని అందురు విధిగా హాజరు కావాలని కోరారు. మండల స్థాయిలో ఏఅధికారి రాకపోయిన వారిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న వైసీపీ కుటుంబాలు



హుకుంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మండలంలోని తీగల చింత గ్రామంలోని మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సీదరి రాధాలక్ష్మి ఆధ్వర్యంలో వైసిపి వార్డు మెంబర్‌తో సహా 30 కుటుంబాలు మంగళవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఏపీ కాంగ్రెస్ పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ పాచిపెంట శాంతకుమారి పర్యటంలో భాగంగా పార్టీ విధి విధానాలు భావజాలాలు నచ్చి ఆకర్షితులై పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ గిరి జన హక్కులు చట్టాలు కాపాడుగలిగే సత్తా ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. రాష్ట్రంలో నిత్యావసర ధరలతో అన్ని రంగాలలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ సామాన్య కుటుం బాలు ఎన్నో కష్టాలు పడుతున్న వాటి నుండి గట్టెక్కించే గలిగేది కాంగ్రెస్ పార్టీ అని నిరంకుశ ప్రజా వ్యతిరేక పాలనందిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు తగిన గుణ పాఠం చెప్పాలని తెలిపారు. అరాచక పాలన అందిస్తున్న ఈ ప్రభుత్వాల కోసం గ్రామ గ్రామాలలో తిరిగి ప్రజలను చైతన్య వంతులు చేస్తామని చెప్పారు. ఏపీ సిసి డెవలప్ మేంట్ నెంబర్ చిన్న స్వామి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పూజారి రామారావు ఆదివాసి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ పాల్గొన్నారు.

## మజ్జిగ వితరణ



చోడవరం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి ప్రాంగణంలో 12వ రోజు మజ్జిగ వితరణలో భాగంగా ఆలయ ధర్మకర్త సువ్వాడ వెంకటవిజయలక్ష్మి సోదరి మనవడు ఆదిత్య బెంగళూర్ వారి ఆర్థిక ప్రోత్సాహంతో మానవ సేవయే మాధవ సేవ అను శుభసంకల్పంతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సువ్వాడ వెంకట విజయలక్ష్మి కొండల గణపతి జ్యోతుల శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### జీవిఎంసీ కమీషనర్‌కి 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ విజ్ఞప్తి



భీమునిపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ (జీవిఎంసీ)కి కొత్తగా వచ్చిన కమీషనర్ సాయికాంత్ వర్మను తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, 3వ వార్డు కార్పొరేటర్ దంపతులు గంటా నూకరాజు, గంటా అప్పలకొండలు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. విశాఖపట్నం జిల్లా పరిస్థితులు ముఖ్యంగా 3వ వార్డులో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇరువురు వినతిపత్రం సమర్పించారు. 3వ వార్డులో ఉన్న ఎన్టీఆర్ మినీ స్టేడియం, జమ్ము చెరువు, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య, శానిటరీ సిబ్బంది కొరత కారణంగా భీమిలి జోనల్ సిబ్బంది పడుతున్న ఇబ్బందులను ప్రస్తావించి పరిష్కరించాలని కోరారు. భీమిలి పురాతన పాచుర్యతను వివరించి, ఎంతలా ప్రసిద్ధి చెందిన పట్టణం నేడు అభివృద్ధిలో వెనుకబడి ఉందని, తమరు ప్రత్యేక దృష్టి పెట్టి స్థానిక సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధికి పునాదులు వేయాలని గంటా నూకరాజు, అప్పలకొండ దంపతులు కమీషనర్‌ను కోరారు.

## భీమిలి ఎంపిపి ఆర్థిక సహాయంతో విద్యార్థులకు హిందీ పుస్తకాలు పంపిణీ



భీమునిపట్నం, ఏప్రిల్, 18, ప్రభాతవార్త

భీమిలి జోన్ 3వ వార్డులో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు హైస్కూల్ 6,7 తరగతుల విద్యార్థులకు ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు, అధ్యక్షులు కృష్ణారావు మాస్టర్ సమక్షంలో భీమిలి ఎంపిపి దంతులూరి వాసురాజు రూ.10వేల ఆర్థిక సహాయంతో హిందీ నవీన్ పరిచయ్ పుస్తకాలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన భీమిలి ప్రభుత్వ డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్, గంటా నూకరాజులు సంయుక్తంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఒక ఆశయ సాధనలో నిమగ్నమై ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, కానీ ఏ రంగంలో రాణించాలనుకుంటున్నారో ముందుగా ఎంచుకొని అందులో ప్రావీణ్యం పొందాలని సూచించారు. ఉచితంగా మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి టీంకు అభినందనలు తెలిపారు. ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే పాఠాలపై దృష్టిపెట్టి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకొని రావాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం విద్యార్థులు ఎక్కువగా సెల్ ఫోన్లతో గడుపుతున్నారని దీని కారణంగా చదువు మీద ఎక్కువగా ప్రభావం పడటంతో పాటు మానసిక వత్తిడికి గురయ్యే అవకాశం ఉందని అన్నారు. పుస్తకాలకు ఆర్థిక సహాయం అందించిన భీమిలి ఎంపిపి దంతులూరి వాసురాజుకి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. కృష్ణారావు మాస్టర్ మాట్లాడుతూ హిందీ నేర్చుకోవాలనుకునే విద్యార్థులకు ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి అండగా ఉంటుందని, హిందీ నేర్చుకోవడం వలన ఉద్యోగ అవకాశాలు ఎన్నో అవకాశాలు ఉన్నాయని అన్నారు. పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్.ఎం.సుజాత కుమారి, ఉపాధ్యాయులు అల్లాడ శ్రీనివాసరావు, బి.వెంకటరావు, ఎం.రామకృష్ణ, సయామ్, కె.టి.వి.లక్ష్మీ పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న



భీమునిపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అనే కాన్సెప్ట్‌తో మంగళవారం టీచర్స్ హెల్ప్ జనతా భోజనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 50 మంది నిరాశ్రయులకు వృద్ధులకు మతిస్థిమితం లేని వ్యక్తులకు జనతా భోజనం అందించారు. ఈ భోజనంలో అన్నం, సాంబారు, చికెన్ కర్రీ, బంగాళా దుంప ఫ్రై బట్టర్ మిల్క్, వాటర్ బాటిల్ ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన వారు భీమిలి ఏపీటీఎఫ్ ప్రెసిడెంట్ రొంగలి కోటేశ్వరరావు (టీచర్) కి టీచర్స్ హెల్ప్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని భీమిలి, తగరపువలస మహారాజుపేట పరిసర ప్రాంత నిరాశ్రయులకు జనతా భోజనం ఏర్పాటు చేయడమైనది అన్నారు.

## పాస్టర్ల సమస్యలపై తహశీల్దార్‌కి వినతిపత్రం



ఆనందపురం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

పాస్టర్లు సమస్యలపై మంగళవారం స్థానిక తహశీల్దార్ రామారావుకు కలిసి వినతిపత్రం అందజేశారు. పాస్టర్ల సంఘం అధ్యక్షులు ఆర్.ప్రభుదాన్ మాట్లాడుతూ సుమారు 15సం.ల నుండి మండలంలో, పలు పంచాయితీలలో నివసిస్తున్న క్రైస్తవ విశ్వాసులకు స్మశానవాటిక స్థలం లేక ఇబ్బంది పడుతున్నారని, అలాగే మండల హెడ్ క్వార్టర్‌లో ఒక కమ్యూనిటీ హాలు ఇప్పించాలన్నారు. అదే సమయంలో అక్కడే ఉన్న జాయింట్ కలెక్టర్‌కి వివరించారు. ఈ సందర్భంగా ఫెలోషిప్ అడ్వైజర్ మాజీ కో- ఆప్షన్ సభ్యుడు జంగం జోషి మాట్లాడుతూ గతంలో ఒక ఎకరం స్మశానవాటిక కొరకు కేటాయించడం జరిగిందని కానీ అది కుశలవాడ గ్రామంలో ఉండటంవల్ల, స్థానిక ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నాటి ఎమ్మార్వో అంబేద్కర్ స్థానం మార్పు చేస్తామని తెలిపారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆ మార్పు జరగలేదని అధికారులకు జోషి వివరించారు. అధికారులు సానుకూలంగా స్పందించినట్లు ఫెలోషిప్ నాయకులు తెలిపారు. ఇదే సందర్భంగా కొంతమంది పాస్టర్ల సమస్యలను కూడా అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. స్థానికంగా పెద్దపాలెంలో చర్చి నడిపిస్తున్న మినీ గ్లోరీ చర్చి సమస్యను కూడా పరిశీలిస్తామని తెలిపినందుకు అధికారులకు పాస్టర్లు అభినందనలు తెలిపారు. పాస్టర్ల కార్యదర్శి వి.ఆనందరావు, పి.హనోక్, ఎస్.పాల్, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మను దర్శించుకొన్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



చింతపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన ముత్యాలమ్మ అమ్మ వారిని మంగళవారం తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఏటా గంధ మహోత్సవం ఈ మాసంలో గ్రామంలో ఉన్న ముత్యాలమ్మ అమ్మ వారి జాతరను వైభవంగా నిర్వహిస్తారు. ఆమెకు ఉత్సవ కమిటీ అధ్యక్షులు హేమంత్ కుమార్, ఉపాధ్యక్షులు పోతురాజు బాలయ్య, కోశాధికారి వినాయకరావు, స్వాగతం పలికారు. ఆమె వెంట తెలుగుదేశం నాయకులు సోమేష్, భూషణము, తదితరులు ఉన్నారు.

## 26న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి.. సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ



ఆనందపురం, ఏప్రిల్18, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఈనెల 26న స్టీల్‌ప్లాంట్ మెయిన్ గేటు వద్ద భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సిపిఎం జోన్ కమిటీ సభ్యులు రవ్వ నర్సింగ రావు పేర్కొన్నారు. మంగళవారం ఆనందపురం మండల కేంద్రమైన కూడలి, వేములవలస బీసీ కాలనీలో కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ర్యాలీ, పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ధరల నియంత్రణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. అమ్మలాంటి ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం చూస్తుందని దీనిపై ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజలపై తీవ్రమైన ధరలు విపరీతంగా పెంచారన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కూడా అంతే స్థాయిలో ప్రజలపై భారాల మోపుతున్నాయన్నారు. దేశాభివృద్ధికి మూలస్తంభాలైన ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయడానికి పూనుకుంటున్నాయన్నారు. ఉత్తరాంధ్ర, రాష్ట్ర అభివృద్ధికి కారణమైన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడానికి చూస్తుందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు జరగాలన్న ప్రభుత్వ రంగ సంస్థలే కారణమన్నారు. అటువంటి సంస్థలను ప్రైవేటు వాళ్లకు అప్పగించడం వలన అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. రైతులకు ప్రజలకు సబ్సిడీలు ఉండాలన్న ఉచిత విద్యుత్తు రాయితీలు అందాలన్న ప్రభుత్వ రంగం ఉండాలన్నారు. గ్యాస్ పెట్రోలు, డీజిల్, కరెంటు, పప్పు, ఉప్పు చింతపండు నూనె బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు వెంటనే వీటిని తగ్గించాలన్నారు. బిజెపి మతోన్మాది విధానాలతో కులం పేరా మతం పేరా ప్రజలను విడదీస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 26న విశాఖ స్టీల్ ప్లాంట్ మెయిన్ గేట్ వద్ద జరుగు బహిరంగ సభకు కార్మికులందరూ హాజరు కావాలన్నారు. మార్కెట్ కార్మికళాసీలు కార్మికులు పంచాయితీ వర్కర్స్ ప్లైవుడ్ కార్మికులు ప్రజా సిపిఎం నాయకులు రవ్వ నర్సింగ్ రావు, ఐద్వా నాయకులు కే నాగరాణి సిఐటియు మండల కార్యదర్శి డి.రమణ ఎన్.రామారావు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ చారిత్రక కట్టడాల దినోత్సవం



భీమునిపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ప్రతి ఏట ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ చారిత్రక చారిత్రక కట్టడాల దినోత్సవం నిర్వహిస్తారని ఐక్యరాజ్యసమితిలోని సభ్యదేశాలు వారసత్వ సంపద పరిరక్షణకోసం ఒకరికొకరు వివిధ అంశాలలో పరస్పరం సహకరించుకోవాలన్న ప్రధానలక్ష్యంతో ఈ ప్రపంచ వారసత్వ దినోత్సవం ఏర్పాటు చేయబడిందని స్థానిక ఒకటవ వార్డు జివిఎంసి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఏప్రిల్ 18న ప్రపంచ వారసత్వ దినోత్సవంగా ప్రకటించాలని యునెస్కోకి ప్రతిపాదనలు పంపగా 1983లో ఆమోదించి ఏప్రిల్ 18న ప్రపంచ వారసత్వ దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులందరికీ తెలియజేశారు. ఉదయం ప్రార్థనా సమావేశంలో విద్యార్థులకు దీని గురించి క్షుణ్ణంగా వివరించారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం రోజున అంతర్జాతీయ పురాతన కట్టడాలు, స్థలాల పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి వారసత్వ సంపద ప్రాధాన్యతను తెలియజేసేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 800 ప్రపంచ స్థాయి పురాతన కట్టడాలు, స్థలాలను గుర్తించి వాటిని పరిరక్షిస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల్లోని వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ, రాష్ట్ర పురావస్తు శాఖలు దేశంలో ప్రతి సంవత్సరం వారసత్వ వారంను కూడా నిర్వహిస్తున్నాయని విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘన పదార్థాలు సమర్థ నిర్వహణ పథకంపై అవగాహన సదస్సు



భీమునిపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

జీవీఎంసీ సెకండ్ వార్డు విడదాసరి పేటలో కమిషనర్ పర్యటనలో భాగంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరీక్షిస్తూ, ఘన పదార్థాలు సమర్థ నిర్వహణ పథకంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జోనల్ కమిషనర్ బి.రాము, జీవీఎంసీ సెకండ్ వార్డు ప్రెసిడెంట్ చిల్ల భాస్కర్ రెడ్డి, యువజన నాయకులు బింగి హరి కిరణ్ రెడ్డి, నమ్మి లక్ష్మణ్ రావు, స్థానిక నాయకులు నర్సింగ్ రావు, కోసన శ్రీనివాస్ రావు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పద్మనాభం ఎంపీడీవో కార్యాలయంలో వేసవిలో నీటి ఎద్దడిపై సమీక్ష సమావేశం



పద్మనాభం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన బుధవారం భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వేసవికాలంలో నీటి సమస్యల గురించి అన్ని గ్రామ పంచాయితీల కార్యదర్శులు, సర్పంచులతో సమావేశాన్ని పద్మనాభ ఎంపీడీవో ఎం.విజయ్‌కుమార్ నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని గ్రామపంచాయితీలో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని పంచాయితీ కార్యదర్శులను కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి పద్మనాభం మండలం అధ్యక్షులు కె.రాం బాబు, జడ్పిటిసి సభ్యులు ఎస్.గిరిబాబు మండల పరిషత్ అభివృద్ధి ఎం.విజయ్ కుమార్ విస్తరణ అధికారి ఎం.ఉషారాణి, ఏఈ ఆర్డబ్ల్యూఎస్, గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

## బోయపాలెంలో చలివేంద్రం ప్రారంభం



ఆనందపురం, ఏప్రిల్18, ప్రభాతవార్త

మండలంలో బోయపాలెం జంక్షన్లో ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ చలివేంద్రాన్ని ఆనందపురం ట్రాఫిక్ ఎస్సై రఘురామ్ చేతుల మీదుగా ప్రారంభించారు. సుమారుగా 1000 మంది పాదచర్ల వాహనందారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ ఈ సంవత్సరం వేసవితాపం చాలా ఎక్కువగా ఉంటుందని ప్రజలు బయటకు తిరిగేటప్పుడు తగు జాగ్రత్తలు వహించాలన్నారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని కొన్ని సంస్థలు యూనియన్లు పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఇలాంటి చలివేంద్రాలను వీలైనంత ఎక్కువ మండలంలో ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చాలన్నారు. ఈ వేసవికి కొన్ని రకాల పక్షులు కనుమరుగకుండా చెట్లకు దగ్గర్లో నీళ్లు పెట్టి నశించిపోతున్న పక్షి సంపదను కాపాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎస్సై రఘురాం ట్రాఫిక్ సిబ్బంది, బోయపాలెం ఆటోస్టాండ్, ప్రెసిడెంట్ చిట్టిబాబు డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



పీఎం పాలెం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కూడా చిల్డ్రన్ థియేటర్స్‌లో నిర్వహించిన దంపతుల షష్టిపూర్తి మహోత్సవాలలో భాగంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్- సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్ బాబు అక్కడికి వచ్చిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. విమిత లేబ్‌లో రక్తపరీక్షలు చేశారు. సీజనల్‌గా వచ్చే వ్యాధులపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. దీనిలో నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా ఇంత అతిపెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమం నిర్వహించడం అత్యంత ఆనందంగా ఉందని తెలిపారు.

## శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవం



చింతపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మన్య ప్రాంతా ఆరాధ్య దైవం, చింతపల్లి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవం సందర్భంగా రెండవ రోజైన మంగళవారం ముత్యాలమ్మ అమ్మవారి వంశస్థులు, అమ్మవారి పూజారి సుర్ల అప్పారావు స్వగృహం నుండి ఘటాల (గరగలు)కు పాడేరు శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి, స్థానిక ఎంపీపీ అనూష దేవి, సర్పంచ్ పుష్పలత, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలు కోశాధికారి, ప్రధాన కార్యదర్శులు దురియ హేమంత్ కుమార్, పసుపులేటి వినాయకరావు,పెదిరెడ్ల బేతాళుడుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పూజాకార్యక్రమాలు నిర్వహించి స్థానిక శతకం పట్టు వద్దకు భారీ ఊరేగింపు నడుమ తీసుకొచ్చారు. ధూప దీప నైవేద్యాలతో అమ్మవారి ని శతకం పట్టు వద్ద కొలువు తీర్చారు. పోలీసులు పటిష్ట భద్రత నడుమ సాగిన ఈ కార్యక్రమ ఏర్పాట్లను ముందుగానే స్థానిక ఏఎస్పి ప్రతాప్ శివ కిషోర్ చింతపల్లి జికే వీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, అశోక్ కుమార్, చింతపల్లి ఎస్సై అరుణ్ కిరణ్ తదితరులతో కలిసి పరిశీలించారు. ఉత్సవం సందర్భంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రామంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు దాసరి ధారలక్ష్మి, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవిలతోపాటు వందలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గిరిజన ఎమ్మెల్యేలను నిలదియ్యండి

### ఎస్టీలపై అన్యాయపు తీర్మానాన్ని వ్యతిరేకించలేదని ప్రశ్నించండి

### అఖిలపక్ష నాయకులు అంపురంగి బుజ్జిబాబు పిలుపు



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మండలలో దేవరాపల్లి పంచాయితీలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు స్థానిక సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు పిలుపు మేరకు అఖిలపక్ష నాయకులు జెఎసి నాయకులు కలసి దేవరాపల్లిలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని వ్యతిరేకిస్తూ బారీ ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా గాలికొండ ఎంపిటిసి అంపురంగి బుజ్జిబాబు మాట్లాడుతూ బోయ వాల్మీకి బెంతు ఒరియలను ఎస్టీలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని వ్యతిరేకంగా గిరిజన ప్రాంతాల్లో ఆదివాసిలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న గిరిజన ఎమ్మెల్యేలు నోరు మెదపక పోవడంపై గిరిజన ఎస్టీ ప్రజలందరూ ప్రశ్నించాలని అన్నారు. మౌనంగా ఉంటే మన భవిష్యత్తు తరాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన చెందారు. డబ్బు బలంతో ఉన్న నాయకులకు ఎస్టీ జాబితాలో బెంతు ఒరియాలను బోయ వాల్మీకిలను చేర్చడం పెద్ద విషయం కాకపోవచ్చు కానీ పేదరికంతో బ్రతుకుతున్న గిరిజన ఎస్టీలకు రాజ్యాంగం వారికి అందించిన రిజర్వేషన్లను కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉందని అన్నారు. ధనితులుగా పేరుగాంచి చలామణి అవుతున్న బోయ వాల్మీకిలను, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చి రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో వారి ఓట్లతో గెలుస్తామనుకుంటే గిరిజన ప్రజా ప్రతినిధులు పొరపడినట్లేనని మీకు రాజకీయ భవిష్యత్తు ఉండాలంటే తీర్మానాన్ని వ్యతిరేకించాలని అన్నారు. మన హక్కులను మనం కాపాడుకోవడం కోసం మన ఎమ్మెల్యేల దగ్గర విన్నవించుకోవడం చాలా దౌర్భాగ్యమైన పరిస్థితని ఎమ్మెల్యేలపై మండిపడ్డారు. శాసనసభ తీర్మానాన్ని మీరు వ్యతిరేకించలేదంటే మీరు ఎస్టీలు కాదా? అంటూ ప్రశ్నించారు. గిరిజన ఎస్సీలకు నష్టం జరిగే శాసనసభ తీర్మానాన్ని వ్యతిరేకించి ఎస్టీలకు మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెఎసి రాష్ట్ర నాయకులు మొట్టడం రాజుబాబు, సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, టిడిపి మండల అధ్యక్షులు ముక్కలి రమేష్, బిజెపి జిల్లా నాయకులు చిరంజీవి, మొట్టడం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో అందరికీ ఆధార్ తప్పనిసరి

### పలు సచివాలయాలలో 18,19,26,27 తేదీలలో ఆధార్ మేళ నిర్వహణ : ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



గూడెంకొత్తవీధి ఏప్రిల్ 18 ప్రభాతవార్త

మండలంలో పలు సచివాలయాలను ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు సందర్శించారు. సచివాలయాలలో గర్భిణుల వివరాలను, శానిటైజేషన్ వివరాలు సచివాలయాల పరిధిలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు కలిగి ఉండాలని పలు సచివాలయాలలో జనని ధృవీకరణ పత్రాలు కలిగివున్న 2నెలల నుండి 19సం.ల లోపు వయసున్న వారికి ఆధార్ నమోదు ప్రక్రియ నిర్వహించబడుతుందని 18, 26, 27 తేదీలలో ప్రత్యేక ఆధార్ మేళలో జనని ధృవీకరణ పత్రాలన్న ప్రతి ఒక్కరు ఆధార్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డులు లేని కారణంగా చాలామంది ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని మండలంలో ఆధార్ మేళను సద్వినియోపరుచుకోవాలని అన్నారు. పంచాయితీ వెల్ఫేర్ అసిస్టెంట్లు ఆధార్ లేనివారిని గుర్తించి ఆధార్ నమోదు ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు.

## పెద్దమట్టపల్లి సచివాలయ పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం



వి.ఆర్.పురం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మండల పరిదిలోని పెద్దమట్టపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పెద్దమట్టపల్లి, నెహ్రూ కాలనీలలో మంగళవారం వైసిపి నాయకులు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్ళిన నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రంతో కూడిన స్టిక్కర్లను గోడలు, తలుపులకు అతికించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పదకాలను వారు ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డినే ముఖ్య మంత్రిగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ, సచివాలయ కన్వీనర్లు ఉయికా శాంతమ్మ, కారం బాబురావు, గుప్పెనపల్లి వీరస్వామి, గృహ సారథులు చిచ్చటి జయమ్మ, జోడి పిచ్చమ్మ, వైఎస్ఆర్ పార్టీ నాయకులు పిట్ట రామారావు, చిక్కాల బాలకృష్ణ, ఉయికా నాగేశ్వరావు, కోటం జయరాజు, మాచర్ల వెంగళరావు, చీమల కాంతారావు, గొంది సుబ్బయ్య, సచివాలయం వాలంటీర్లు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి విశేష స్పందన

### చౌడుపల్లి సర్పంచ్ లలిత, ఎమ్పిటిసి మీనాకుమారి



చింతపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

జగనన్నే మా భవిష్యత్తు, జగనన్న మా నమ్మకం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని చౌడుపల్లి సర్పంచ్ గేమ్మెల లలిత మీనాకుమారి అన్నారు. ఆ పంచాయితీలోని వివిధ గ్రామాలలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు జగనన్నే మా నమ్మకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె గడప, గడపకు వెళ్లి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్‌లు గడపలకు అంటించడంతోపాటు వైకాపా ప్రభుత్వంలో ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. లబ్ధిదారుల ముఖాలలో వైకాపా ప్రభుత్వం పట్ల కృతజ్ఞతా భావం కనిపించిందన్నారు. మళ్లీ మళ్లీ వైకాపా ప్రభుత్వమే అధికారంలోకి రావాలని అందరు ఆకాంక్షించారన్నారు. ఆ పార్టీ పంచాయితీ వార్డు సభ్యుడు కరుణానిధి, మండల పార్టీ అధ్యక్షుడు మెరి రవి, కో-ఆప్షన్ మెంబరు నాజర్ వల్లి, వైకాపా నాయకులు అరడ గంగన్న దొర, గేమ్మెల సింహాచలం, ధనుర్జై కార్తీక్, ఆ పార్టీ గృహ సారధులు పాల్గొన్నారు.

## లంబసింగి పిహెచ్‌సీని సందర్శించిన ఐటీడీఏ పీవో అభిషేక్



చింతపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మండలంలోని లంబసింగి ప్రాథమిక కేంద్రాన్ని ప్రాజెక్ట్ ఆఫీసర్ అభిషేక్ అకస్మాత్తుగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టిని పరిశీలించి డాక్టర్ లేకపోవడంతో ఆయన అగ్రహారం వ్యక్తం చేశారు. ఎంతమంది హాజరయ్యారని ఓపిని పరిశీలించారు. వైద్య సిబ్బంది సమయానికి అందరూ విధులకు హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

## సంఘాల సహాయకులకు అవగాహన



నర్సీపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

గ్రామ సంఘాల సహాయకులు ఇందిరా అన్ని విషయాల్లో అవగాహన కలిగి ఉండాలని ఏపిఎం పార్వతి భాయి అన్నారు. మంగళవారం ఇందిరా క్రాంతి పథం మండల సమాఖ్య నందు గ్రామ సమాఖ్య సహాయకులతో రివ్యూ జరిగింది. ఇందులో భాగంగా రహదారుల భద్రత, ఎనిమియా, బాల్యవివాహాలు, కళ్యాణ మస్తు, ప్రకృతి వ్యవసాయం, మొబైల్ బుక్కీపింగ్, బ్యాంకు లింకేజి, ఎఫ్‌పిఓ సంఘాలు ఏర్పాటు, స్త్రీనిధి, లక్షపతి దీదీ, గ్రామసంఘం ఆడిట్స్, సోషల్ మొబలైజేషన్, స్వయం సహాయక సంఘాల గ్రేడింగ్, లైవ్ లీ హుడ్, సీఐఎఫ్ కొత్త అప్పులు మంజూరు తదితర విషయాలపై సహాయకులతో రివ్యూ చేసి చెయ్యా ల్సిన పనులపై అవగాహన కల్పించారు. ఏపీఎం పార్వతి భాయి అధ్యక్షతన జరిగిన మీటింగ్‌కు ఏరియా కో-ఆర్డినేటర్ సత్యనారాయణ, శ్రీను, స్త్రీనిధి మేనేజర్ కనకమహాలక్ష్మి, సీసీయస్ రాజశేఖర్, రామలక్ష్మి జగదీశ్, అకౌంటెంట్ శాంతి, 25 గ్రామసంఘాలు సహాయకులు హాజరయ్యారు.

## నర్సీపట్నం ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నర్సీపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలల అసోషియేషన్ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రిషి విద్యాసంస్థల కరస్పాండెంట్ కోన సతీష్, కార్యదర్శిగా శ్రీ రవితేజ కళాశాల కరస్పాండెంట్ ఒబ్బలరెడ్డి మోహన్ ఆనంద్, కోశాధికారిగా శ్రీ ప్రగతి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఉలబాల సత్తిబాబును ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కార్యవర్గం రెండు సంవత్సరాల కాలపరిమితిగా నిర్ణయించారు. ఈ సందర్భంగా అన్ని కళాశాలల యాజమాన్య సభ్యులు నూతన కార్యవర్గంను అభినందించారు.

## మున్సిపాలిటీ పరిధిలోని రోడ్ల విస్తరణలో బిల్డింగులు పూర్తిగా పోయిన వారికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్..

నర్సీపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

నర్సీపట్నంలో రోడ్డు విస్తరణ ద్వారా భవనాలు కోల్పోతున్న వ్యాపారస్తులు మంగళవారం మధ్యాహ్నం సమావేశం నిర్వహించారు. నోటీసులు అందుకొని 15 రోజుల్లో ఖాళీ చేయమంటే ఎలా? డబ్బులు ఇవ్వండి తొలగిపోతాం అని వాపోయారు. బిల్డింగ్ అసోసియేషన్ సభ్యులు గతనేలలో ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్‌ను కలిసి వినతి పత్రం అందజేసి, 80 అడుగులు రోడ్డు విస్తరించాలని అలాగే టిడిఆర్ బాండ్లకు బదులు నగదు నష్ట పరిహారం ఇవ్వాలని పేర్కున్నారు. ఎమ్మెల్యేకి సమస్య చెప్పి నెల రోజులవుతున్న కనీసం బిల్డింగ్ యజమానులు వ్యాపారులతో సమావేశం నిర్వహించలేదని వాపోయారు. తామంతా విస్తరణకు వ్యతిరేకం కాదని అది జరిగే తీరును మాత్రమే వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. పూర్తిగా బిల్డింగ్ నష్టపోతున్న వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అధికారులు స్పందించి తగు న్యాయం చేయాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో బిల్లింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో వైసీపీదే అధికారం

### ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు



**శృంగవరపుకోట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో మళ్లీ వైసీపీపార్టీ అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. మంగళవారం ఎస్.కోటలోని శ్రీనివాసకాలనిలో 'జగనన్నే మాభవిష్యత్తు' ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఇప్పటికి జగనన్న వెంటే ఉన్నారన్నారు. సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు అర్హులైన అన్నివర్గాల వారికి అందుతున్నాయని తెలిపారు.రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం గాలి కొదిలేశారని ధనార్జనేధ్యేయంగా నాయకులు పరిపాలన సాగించారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ఫొటో స్టికర్‌ను ఇంటింట అంటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ఎంపీపీ సుధారాజు,ఎస్.కోట వైస్ సర్పంచ్, మండల వైసీపీపార్టీ అధ్యక్షులు మొపాడ కుమార్, మాజీ సర్పంచ్, వార్డుమెంబర్లు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## 93 శాతం మేర ఇంటిపన్ను బకాయిలు వసూళ్లు

### – జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణ



**గరుగుబిల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** జిల్లాలో తొంభైమూడుశాతం మేర ఇంటి పన్ను బకాయిలు వసూలు చేయడం జరిగిందని పార్వతీపురం మన్యం జిల్లా పంచాయతీ అధికారి బలివాడ. సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలోని గ్రామ సచివాలయంతో పాటు ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రంను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సీతంపేట, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో శతశాతం ఇంటి పన్ను బకాయిలువసూళ్లు అయ్యాయన్నారు. గరుగుబిల్లి మండలానికి సంబంధించి 76% మేర ఇంటి పన్నుబకాయిలు వసూలయ్యాయన్నారు. శతశాతం ఇంటి పన్ను బకాయిలు వసూలు లక్ష్యంగా సిబ్బంది పని చేయాల్సి ఉందన్నారు. అదేవిధంగా ప్రస్తుత వేసవికాలంలో గ్రామపంచాయతీలో మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండేలా ఎప్పటికీ అధికారులకు తగు సూచనలు సలహాలను అందజేయడం జరిగిందన్నారు.ఏగ్రామ పంచాయతీలోనైనా త్రాగునీటి సమస్య వస్తే తక్షణమే సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీలో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల ఇఓపిఆర్‌డి లెంక గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కరరావు, గ్రామ రెవెన్యూ అధికారి రేగిడి రామాంజనేయులు, గ్రామ సచివాలయ సిబ్బంది గంట జనార్ధనరావు, బొంగు వరలక్ష్మి, బోను.కుంతి పాల్గొన్నారు.

## సర్వే రాళ్ల ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలి

### – స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్.వి.సూర్యనారాయణ



**గంట్యాడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండలంలో కొర్లాం గ్రామంలో భూములు రీసర్వే పూర్తయిన నేపథ్యంలో సర్వేరాళ్లు పాతే కార్యక్రమంలో భాగంగా మంగళవారం కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డాక్టర్ ఆర్.వి. సూర్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకంలో భాగంగా కొర్లాం గ్రామ పొలాల్లో ఫాతిన సర్వే రాళ్లను పరిశీలించారు. సర్వే రాళ్ల పాతీ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని సర్వే అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్, తహశీల్దార్ ప్రసన్న రాఘవ, డిప్యూటీ తహశీల్దార్ స్వర్ణకుమార్, సర్వేయర్ అప్పలస్వామి, ఆర్ఐ హరిప్రియ రాజులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటుకు 50 వేలు విరాళం

### – టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ బంగార్రాజు ఉదారత



**నెల్లిమర్ల, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త) :** మండలంలోని పెదతరిమి గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహం నిర్మాణం కోసం టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు 50 వేల రూపాయిలు విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని విగ్రహ నిర్మాణ కమిటి ప్రతినిధులు మొంగం శ్రీనివాసరావు, పైడి మల్లేష్‌లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పైడి అప్పన్న, మొంగం వెంకటేష్, పైడి సూరిబాబు, పైడి వెంకటేష్, పడాల వెంకటరవు, తిరుమరెడ్డి సోమశేఖర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 67 మందికి ఉచిత వైద్య సేవలు



**కొత్తవలస, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** వియ్యంపేట పిహెచ్‌సీ పరిధిలో నిమ్మలపాలెం సచివాలయంలో గల దత్తి, దన్నానపేటలో డాక్టర్ వైఎస్సార్ ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రాంలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ బి.సింహాద్రి నాయుడు 67 మందికి తనిఖీ చేసి ఉచిత వైద్య సేవలు అందించారు. అప్పన్నపాలెం సర్పంచ్ కోన దేముడు మాట్లాడుతూ ఇంటి దగ్గరకే వైద్య సేవలు అందించడం ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.బీపీ, షుగర్, హెచ్. బి., పరీక్షలు చేసి ఉచితంగా మందులు వైద్యులు అందించారన్నారు. ఇద్దరు గర్భిణీలను తనిఖీ చేసి, బి. కాంప్లెక్స్, ఐరన్ ఫోలిక్ టాబ్లెట్స్, కాల్షియం మాత్రలు అందించారు. పండ్లు, పాలు, గుడ్లు, రాగి మాల్ట్, పప్పు చెక్కిలు, బెల్లం, మునగాకు, దానిమ్మ పండ్లు తింటే రక్తహీనత రాకుండా ఉంటుందని వైద్యులు తెలిపారు. జంక్ ఫుడ్స్ తినరాదని, రక్తహీనత రాకుండా ఆల్బెండాజోలు మాత్రలు వేసుకోవాలని తెలిపారు. అంగన్వాడీసెంటర్ విజిట్ చేసి పిల్లలకి వయసుకి తగిన ఎత్తు, ఎత్తుకి తగిన బరువు ఉన్నారా లేదా ఆరోగ్య తనిఖీలు చేసి ఉచితంగా మందులు అందించారు. పిల్లలు భోజనానికి ముందు మల విసర్జన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడిగి అంగన్వాడీ పిల్లలకి ప్రతీ బుధవారం, శనివారం ఐరన్ ఫోలిక్ సిరప్స్ వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రమణమ్మ, నాగేశ్వరావు,ఎమ్‌పిహెచ్‌ఈఓలు గోవిందరాజులు, ఎం.ఎల్ హెచ్ పీ పావని ఏ. ఎన్. ఎమ్ లక్ష్మి హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఆశ వర్కర్ స్వప్న, అంగన్వాడీ వర్కర్ ధనలక్ష్మి,వాలంటీర్స్,డేటా ఆపరేటర్ శైలజ, పైలట్ గౌస్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం

### చంపా నదిపై 9 కోట్ల 50 లక్షలతో బ్రిడ్జి నిర్మాణం : ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర



**మెంటాడ, ఏప్రిల్ 18 (ప్రభాత వార్త) :** ఆంధ్ర సచివాలయం పరిధిలో ఆంధ్ర జగన్నాధపురం పంచాయితీ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ ఫలాలు నిరుపేదలకు అందేపరిస్థితి లేదన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలకు అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. జగన్నాధపురం వద్ద చంపావతి బ్రిడ్జికి 9 కోట్ల 50 లక్షలతో రానున్న రోజుల్లో బ్రిడ్జి నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, జెడ్పీటీసీ అధికార ప్రతినిధి లెంక రత్నాకర్ నాయుడు, గ్రామ సర్పంచ్ బంకపిల్లి ప్రసాద్, అచ్చెం నాయుడు, చిన్నమనాయుడు, రామకృష్ణ, వైసిపి నేతలు సిరిశెట్టి నారాయణరావు, మండల తహశీల్దార్ యు.ఆదిబాబు, ఎంపిడిఓ పి.త్రివిక్రమరావు, హౌసింగ్ ఏఇ డేవిడ్ ప్రసన్న కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు సతీష్, సన్యాసిరావు, సచివాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌ను కలిసిన జిల్లా కలెక్టర్



**విజయనగరం, ఏప్రిల్ 18 (ప్రభాత వార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిని మంగళవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన నాగలక్ష్మి త్వరలో జరగనున్న భోగాపురం అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం శంకుస్థాపనకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేయనున్న ఏర్పాట్ల గురించి ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ముఖ్యమంత్రికి నివేదించారు.

## ఆసుపత్రుల్లో ప్రసవాలు జరగాలి

### – ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్



**పార్వతీపురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** ఆసుపత్రుల్లో ప్రసవాలు జరగాలని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్ అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలపై ఐటిడిఎ గిరిమిత్ర సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ప్రాజెక్టు అధికారి మంగళవారం సమీక్షించారు. గర్భిణీల వివరాలు పక్కాగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రసవ తేదీలను ముందుగానే గుర్తించి గర్భిణీల వసతి గృహాల్లో చేర్చాలని అక్కడ అన్ని వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మంచి సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. తద్వారా హై రిస్క్ సమస్య తలెత్తే అవకాశాలు ఉండవన్నారు. రక్తహీనత పరీక్షలందరికీ నిర్వహించి తగిన అవగాహన కల్పించాలన్నారు. . సంపూర్ణ పోషణ కిట్లు విధిగా అందాలని వాటిపై స్పష్టమైన పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. తల్లి పిల్లల ఆధార్ రిజిస్ట్రేషన్, ఇతర వివరాలను సంబంధిత పోర్టల్‌లో విధిగా నమోదు చేయాలని ఆదేశించారు.ఇమ్యూనైజేషన్ ప్రతి ఒక్కరికీ జరగాలని స్పష్టం చేశారు. ఇమ్యూనైజేషన్ చేయడంలో ఎటువంటి అలసత్వం ఉండరాదని అన్నారు. . సంక్రామిత, అసంక్రమిత వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి జీవన విధానంలో చిన్న మార్పుల వల్ల అనేక వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తెలియజేయాలని చెప్పారు. మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధుల పట్ల అప్రమత్తం చేయాలని సూచించారు. స్ప్రేయింగ్ కార్యక్రమం పక్కాగా జరగాలని ఆదేశించారు. ఫీడర్ అంబులెన్సులు, 104, 108, 102 వాహనాల అందుబాటు, సేవలు సంతృప్తికరంగా ఉండాలని ప్రాజెక్టు అధికారి అన్నారు. వైద్యులు, సిబ్బంది అందరూ విధిగా బయో మెట్రిక్ హాజరు వేయాలని, నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి టి.జగన్మోహన రావు, ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్టు అధికారి, ఇన్‌ఛార్జ్ డెప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా.డి.వి.రమణ, ప్రోగ్రాం అధికారి డా.వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పి.వి.జి.శత జయంతి ఉత్సవాలను

## ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలి

### – కళా వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి



**విజయనగరంటౌన్, ఏప్రిల్18 (ప్రభాత వార్త) :** దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకమైన స్థానం ఏర్పరుచుకున్న స్వర్గీయ డాక్టర్ పి.వి.జి.రాజు శత జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని డాక్టర్ పి.వి.జి.రాజు కళా వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం గురజాడ అప్పారావు గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పి.వి.జి.1924లో జన్మించి 1995లో పరమపదించారని, నాలుగు సార్లు పార్లమెంట్ సభ్యుడుగా, 5 సార్లు శాసనసభ్యుడుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిగా, విద్యా శాఖ మంత్రిగా, ఆంధ్రా యూనివర్సిటీ ఛాన్సలర్‌గా తెలుగు జాతికి అద్భుతమైన సేవలు అందించారన్నారు. 1958లో బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించేందుకు మాన్సాస్ సంస్థని స్థాపించి రాజుల కోటను, వేల ఎకరాల భూమిని దానం చేసిన మానవతా వాది డాక్టర్ పి.వి.జి.రాజు అని కొనియాడారు. అటువంటి గొప్ప మనిషి జీవితం నేటి తరం రాజకీయ నేతలకు, యువతకు చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. వేదిక తరపున తమ ప్రతినిధులు విస్తృతంగా ప్రచారం చేస్తూనే మే 1న శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లోని వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారికి ప్రతి ఏడాదిలా పి.వి.జి.శత జయంతి పురస్కారాలు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వేదిక ప్రతినిధులు జలంత్రి రామచంద్ర రాజు, పి.భానురాజ, పిడకల ప్రభాకరరావు, గురజాడ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## దూరదర్శన్ మాజీ డెరైక్టర్ ఆకిరి రామకృష్ణా రావు మృతి

### – సంతాపం తెలిపిన ప్రెస్ అకాడమీ మాజీ ఛైర్మన్ సత్యారావు

**విజయనగరంటౌన్, ఏప్రిల్18 (ప్రభాత వార్త) :** ఆకాశవాణి, దూరదర్శన్ విశాఖపట్నం, హైదరాబాద్, ఢిల్లీ కేంద్రాల డైరెక్టర్‌గా, ప్రసార భారతి సీనియర్ అధికారిగా పని చేసిన ఆకిరి రామకృష్ణారావు మంగళవారం ఉదయం విశాఖపట్నంలో స్వర్గస్తులయ్యారన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడెమీ మాజీ ఛైర్మన్ అదపాక సత్యా రావు విచారం వ్యక్తం చేశారు. చాలా కాలం పాటు ఆకాశవాణి, దూరదర్శన్ వార్తా విభాగం ఇన్‌ఛార్జ్‌గా ఉన్న రామకృష్ణారావు జర్నలిస్టులతో సత్సంబంధాలు నెరపేవారని, ఎంతో ఆత్మీయత కనబరిచేవారని సత్యా రావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు, ఇతర వీవీఐపీల పర్యటనల సందర్భంగా ఆయన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేవారని సత్యారావు గుర్తు చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సత్యారావు తెలిపారు.

## అగ్ని ప్రమాదాలపై గ్యాస్, పెట్రో సిబ్బందికి అవగాహన



**గజపతినగరం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక అగ్నిమాపక అధికారి ఎం.ఎస్.వి రవిప్రసాద్ ఆధ్వర్యంలో ఆ శాఖ సిబ్బంది మంగళవారం నగరంలోని గల గ్యాస్, పెట్రో సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ముందుగా శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ సిబ్బందికి గ్యాస్ ప్రమాదాలు తలెత్తినప్పుడు ఆ మంటలు ఆర్పే విధానంపై ప్రదర్శన ద్వారా సంపూర్ణ అవగాహన కల్పించారు. అనంతరం విజయగజపతి పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి అక్కడ సిబ్బందికి ఆయిల్ ఫైర్ తలెత్తినప్పుడు తీసుకోవలసిన చర్యలపై అవగాహన పెంపొందించారు. అనంతరం సిబ్బందికి కరపత్రాలు పంపిణీ చేశారు.

## హరి రామజోగయ్యను కలిసిన జనసేననాయకులు



**గరివిడి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మాజీ మంత్రి, సీనియర్ నేత చేగొండి హరిరామజోగయ్యను చీపురుపల్లి నియోజకవర్గ జనసేన నాయుకులు కలిసి జనసేన జిల్లా నాయకత్వం, సంస్థాగత అంశాలు చర్చించారు. చీపురుపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు, గెడ్డపువలస సర్పంచ్ తుమ్మగుంట సూరి నాయుడు, ఆ పార్టీ నాయకుడు అడ్డాల రామచంద్రరాజు, ఫేకర్ లేబర్ యూనియన్ ప్రదాన కార్యదర్శి రాజాన రమణ, చేగొండిని కలిసి పార్టీ బలోపేతపరమైన అంశాలు చర్చించారు. మర్యాదపూర్వక కలయికలో హరిరామజోగయ్య విజయనగరం జిల్లా జనసేన నాయకత్వం, పార్టీ బలోపేత అంశాలు అడిగితెలుసుకున్నారు. పార్టీ అధినాయకత్వంలో పార్టీ బలోపేతమైన అంశాలు చర్చిస్తానన్నారని తుమ్మగుంట సూరినాయుడు తెలిపారు.

## వడదెబ్బకు గురి కాకుండా ఉపాధి కూలీలకు అవగాహన

**వంగర ఏప్రిల్ 18 (ప్రభాతవార్త) :** ఎండలు తీవ్రంగా ఉండడం వలన ఉపాధిహామీ పథకం పనులకు వెళ్లే కూలీలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల కూలీలకు ఏఎన్ఎం సాసుబిల్లి విశాలాక్షి మంగళవారం అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ మజ్జి, నీటిని పని జరిగే చోట ఉంచుకోవాలన్నారు. అనంతరం ఉపాధి పని దగ్గర కూలీలకు ఓఆర్ఎస్ పేకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ బొత్స అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
బుధవారం, 19 ఏప్రిల్ 2023

## వార్డు సచివాలయాల్లో ప్రక్షాళనా చర్యలు ప్రారంభం

### – రంగంలో దిగిన కమీషనర్ శ్రీరాములునాయుడు
### – ఆరుగురు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ కార్యదర్శుల సస్పెన్షన్

**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త :** విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయాలపై ప్రక్షాళన చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు కమీషనర్ శ్రీరాములునాయుడు రంగంలో దిగారు. వార్డు సచివాలయాల్లో కార్యదర్శుల పనితీరు, అలసత్వంపై 'వార్డు సచివాలయాల్లో అంతులేని నిర్లక్ష్యం' అనే శీర్షికతో వార్తలో వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన శ్రీరాములునాయుడు ప్రక్షాళనా చర్యలకు శ్రీకారం చుట్టారు. విధులకు గైర్హజరయ్యారనే ఆరోపణలపై ఆరుగురు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ కార్యదర్శులను సస్పెండ్ చేశారు. తప్పుచేస్తే వేటు తప్పదని ఆరుగురు కార్యదర్శులను సస్పెన్షన్ చేయడం ద్వారా మిగతా కార్యదర్శులకు హెచ్చరికలు జారీ చేశారు. నగరంలోని వార్డు సచివాలయాలను ప్రక్షాళన చేసే కార్యక్రమంలో భాగంగా ఇకనుంచి ప్రతీ సోమవారం, బుధవారం ఐదేసి సచివాలయాల కార్యదర్శులకు, వలంటీర్లకు సమావేశం నిర్వహించి దశ, దిశ నిర్దేశించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా నెల 17వ తేదీన 5,6,7,8,9 సచివాలయాల కార్యదర్శులకు, వలంటీర్లకు సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు విధులను సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. ఇక నుంచి ప్రతీ కార్యదర్శి బాధ్యతా యుతంగా పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రతీ కార్యదర్శి సమయానికి సచివాలయాలకు హాజరు కావాలని, ఎఫ్ఆర్‌సి నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. దీనిలోభాగంగా ఇక నుంచి అన్ని సచివాలయాల్లో కార్యదర్శులకు సమావేశాలు నిర్వహించిన తర్వాత ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించాలని భావిస్తున్నారు. ముఖ్యంగా నగరంలో పారిశుద్ధ్య విభాగంలో పని చేస్తున్న శానిటేషన్ సెక్రటరీలు సక్రమంగా పని చేయడం లేదని విధులకు గైర్హాజరవుతున్నారని వస్తున్న ఆరోపణల్లో భాగంగా ఆరుగురిని తాత్కాలికంగా విధులను నుంచి నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పారిశుద్ధ్య నిర్వహణ తనిఖీల్లో భాగంగా గత 15 రోజులుగా ఆరుగురు వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు ఎటువంటి ముందస్తు అనుమతి పొందకుండా విధులకు గైర్హాజరైనట్టు సంబంధిత అధికారుల దృష్టికి వచ్చింది. ఎన్నిసార్లు హెచ్చరించినా విధుల నిర్వహణలో, ప్రవర్తనాశైలిలో ఏ మాత్రం మార్పు రానందున, అధికారుల ఆదేశాలను బేఖాతరు చేయడమే కాకుండా విధుల నిర్వహణలో నిర్లక్ష్య ధోరణి కనబర్చినట్లు గుర్తించిన నేపథ్యంలో వారిని తాత్కాలికంగా విధుల నుంచి నిలుపుదల చేశారు. అదేవిధంగా అడ్మిన్, ఇతర కార్యదర్శులు కూడా బాధ్యతల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో వారిపై కూడా ప్రత్యేకంగా నిఘా పెట్టారు. ఇక నుంచి ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని కమీషనర్ శ్రీరాములునాయుడు హెచ్చరించారు. వార్డు పోలీసు కార్యదర్శుల పనితీరుపై కూడా విమర్శలు వస్తున్నాయి. వీరిపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు

### సర్వజన ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



**విజయనగరం, ఏప్రిల్18 (ప్రభాత వార్త) :** పేద, బడుగు, బలహీన వర్గ ప్రజలు వైద్య పరంగా ఎటువంటి ఇబ్బందులూ పడకూడదన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతి జిల్లాకూ ప్రభుత్వ వైద్య కళాశాలను మంజూరు చేశారని ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి తెలిపారు. అందులో భాగంగా విజయనగరం జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల రావడం రోగులకు ఎంతగానో ఉపయోగకరమన్నారు. వైద్యసేవలను అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా సర్వజన ఆస్పత్రిని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఐసీయూ, క్యాజువాలిటీ, ఇతర వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఆయన పర్యటన సమయంలో వార్డుల్లో ఏసీలు సక్రమంగా పనిచేయకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులు ఉక్కపోతతో ఎలా ఉండగలరని, తక్షణమే వాటిని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రోగులకు చిన్నపాటి అసౌకర్యం కలిగినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రధానంగా పారిశుధ్య లోపం లేకుండా చూడాలన్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో సమావేశమయ్యారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పడకలు, వైద్య కళాశాలలో తరగతుల ప్రారంభం, వైద్యుల వివరాలు, రోగులకు అందిస్తున్న సౌకర్యాలపై ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ లీల వివరించారు. మౌలిక సదుపాయాలకు సంబంధించి ఏమైనా అవసరాలు ఉంటే తనను సంప్రదించాలని, వెంటనే పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా కోలగట్ల హామీ ఇచ్చారు.

**వైద్య కళాశాలతో ఇక్కడే అందుబాటులో అధునాతన వైద్య సేవలు :**

గతంలో ఏదైనా అత్యవసర సందర్భంలో మెరుగైన వైద్యం కోసం జిల్లా ప్రజలకు విశాఖ కేజీహెచ్ దిక్కుగా ఉండేదని, వైద్య కళాశాల రాకతో ఇప్పుడు ఇక్కడే అధునాతన సేవలు రోగులకు అందుతాయని కోలగట్ల తెలిపారు. ఆసుపత్రి వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, సీనియర్ డాక్టర్లు 24 గంటలూ అందుబాటులో ఉంటారని, ఆధునిక వైద్య పరికరాలన్నీ సమకూరుతాయని చెప్పారు. ఆసుపత్రిలో పడకల సంఖ్య పెరిగిందన్నారు. వైద్య కళాశాల పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కరోనా కేసులు అధికమవుతున్నాయని, ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని వైద్యాధికారులకు సూచించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ అప్పలనాయుడు, హెచ్‌డిసి సభ్యులు డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, రామేశ్వరరావు రామారావు, వైద్యాధికారులు సత్య ప్రభాకర్, గోషా గైనకోలజిస్ట్ డా.అరుణ శుభశ్రీ, కార్పొరేటర్లు పిన్నింటి కళావతి, సత్యవతి, వైద్యులు పాల్గొన్నారు.

## మట్టి నమూనా సేకరణపై వ్యవసాయ సిబ్బందికి శిక్షణ



**రామభద్రపురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండలం స్థానిక రైతు భరోసా కేంద్రం పరిధిలో మండల స్థాయి మట్టి నమూనా సేకరణ, విశ్లేషణ మీద వర్క్ షాప్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవసాయాధికారి వి.వెంకటయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పొలంలో మట్టి నమూనా సేకరణ ఎలా తీయలో వ్యవసాయ సిబ్బందికి శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగనన్నను ఆశీర్వదించాలి



**బొండపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య కోరారు. మండలంలోని వేంద్రం గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ కర్రోతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గడపగడకు వెళ్ళి లబ్దిదారులతో ఎమ్మెల్యే బొత్స మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చల్లచలంనాయుడు, ఎ.ఎం.సి ఛైర్మన్ ముత్యాలనాయుడు, బి.వి ప్రభూజీ, ఎంపిడిఓ వేదవతి, తహశీల్దార్ శ్రీనివాసమిశ్రా, పిఎసిఎస్ అధ్యక్షుడు మహంతి రమణ, పార్టీ కన్వీనర్ ఈదుబిల్లి కృష్ణ, ఎడిఎం సులోచనదేవి, ఎపిఒ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. బిబిఎల్

## రాజకీయాలకు అతీతంగా గ్రామాలాభివృద్ధికి కృషి చేయాలి




**వేపాడ,ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** నీలకంఠరాజపురం గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామాలు అభివృద్ధికి గ్రామ పెద్దలు, ప్రజలు రాజకీయాలకతీతంగా కృషి చేయాలని డిసీసీబీ చైర్మన్ వి.వి చినరాము నాయుడు,ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి కోరారు. మంగళవారం నీలకంఠ రాజపురం సచివాలయం వద్ద ఇన్‌ఛార్జ్ కార్యదర్శి అప్పలనాయుడు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంచినీటి సమస్యపై ఏకరువు పెట్టారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయని మంచినీరు దొరకడం లేదని ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. అలాగే పంచాయితీ పాలకుల మధ్య సమన్వయం లేకపోవడంతో 14వ ఆర్థిక సంఘం నిధులు 16 లక్షల రూపాయలు మురిగిపోయాయని తద్వారా గ్రామ అభివృద్ధి కుంటుపడిందని గ్రామ పెద్ద వేచలపు చిట్టిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు అక్కడే ఉన్న డిసిసిబి,ఏఎంసి చైర్మన్లు స్పందించి అక్కడే ఉన్న సర్పంచ్ గొటివాడ దేవి, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులతో చర్చించి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన 20 లక్షలు, 15వ ఆర్థిక సంఘం నిధులు ఆరు లక్షల రూపాయలతో, గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత క్రమంలో ఖర్చు చేయాలని, గ్రామ సభలోనే పనులను ఎంపిక చేసి, ఏకగ్రీవంగా తీర్మానం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు నేతలు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎలాఉన్నా ఇకపై గ్రామ పెద్దలు అందరూ చర్చించుకుని రాజకీయాలకుఅతీతంగా గ్రామాలను అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని ,నిధులు చాలకపోతే జిల్లా పరిషత్ నుండి వచ్చే విధంగా తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇవ్వడంతో గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఇంటి పన్ను చెల్లిస్తామని చెప్పినా వాలంటీరు పట్టించుకోవడంలేదని గ్రామ కార్యదర్శి అప్పారావుకు ఫిర్యాదు చేశారు. అందుకు ఆయన స్పందిస్తూ కార్యాలయము లోపలికి వాలంటీర్ వంటాకు నాయుడు ను పిలిపించి తక్షణమే నగదు తీసుకొని ఇంటి పన్ను రసీదు లబ్ధిదారునికి అందించాలని ఆదేశించారు. ఇంటి పన్నుల విషయంలో వాలంటీర్లు పట్టించుకోకపోయినా తనకు సమాచారం అందిస్తే తానే లబ్ధిదారుల ఇంటికి వచ్చి రసీదులు అందజేయగలనని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు వి రామ్మూర్తినాయుడు, గ్రామ ఉపసర్పంచ్ కే పెదనాయుడు, గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది ,వాలంటీర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**సంతకవిటి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండలంలో మండాకురిటి గ్రామంలో జగనన్న ట్యాంక్ ఉపాధిహామీ కూలి పనులను ఎంపీడీవో రఘునాథ ఆచారి పరిశీలన చేయడం జరిగింది. కూలీలందరూ పనికి వచ్చారు లేదో మాస్టర్ తనిఖీ చేయడం జరిగింది. ప్రతి కుటుంబానికి ఈ సంవత్సరం వంద రోజులు పని కల్పించాలని చెప్పారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో ఉదయాన్నే 6 గంటలకు వచ్చి 11 వరకు పని చేసుకుని వెళ్లిపోవాలని చెప్పారు. సాయంత్రం మూడు గంటలకు వచ్చి ఆరు వరకు పని చేయాలన్నారు పనికి తగ్గ వేతనం కల్పిస్తామని చెప్పారు. ఒకరి పేరున ఒకరు పనికి రాకూడదని చెప్పారు. అందుబాటులో టెంటులు వేయాలని ఫీల్ అసిస్టెంట్లకు,మేట్లకు సూచించారు. ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎవరు బాటిల్ వారు నీరు పట్టుకుని రావాలని సూచించారు. ఈ సంవత్సరం కొత్త పనులకు అంచనాలు వేయాలని టెక్నికల్ అసిస్టెంట్లకు చెప్పారు. పాఠశాలలో జగనన్న గోరు ముద్ద కార్యక్రమం జరుగుతోంది. భోజనం ఎలా ఉందో చూసి సంతృప్తి చెందారు. అనంతరం సచివాలయంలో స్పందన కార్యక్రమం చేపట్టడం జరిగింది. స్పందనలో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వీధి కాలువలను పరిశుభ్రం చేయాలన్నారు.

## గొట్టివలసలో చలివేంద్రం ప్రారంభం



**గరుగుబిల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలోని బస్‌స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంను మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డి.పి.ఓ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ఎండలు తీవ్రత దృష్ట్యా గ్రామస్తులు బస్‌స్టాప్ వద్ద చలివేంద్రంను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన చలివేంద్రంను వేసవికాలం చివరి వరకు కొనసాగించాలని ఈ సందర్భంగా గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఈఓపిఆర్‌డి లెంక గోపాలరావు, గ్రామ సచివాలయ కార్యదర్శి తిరుపతి, భాస్కరరావు, గ్రామరెవెన్యూ అధికారి రేగిడి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వేదుల్ల పైడిమాంబను దర్శించుకున్న ఎమ్మెల్సీ దంపతులు



**కొత్తవలస ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండలంలో వీరభద్రపురం (నరపాం) గ్రామంలో సర్పంచ్ త్రినాథ్ మూర్తి ఆధ్వర్యంలో జరిదగిన శ్రీశ్రీశ్రీ వెదుళ్ళ పైడిమాంబ ఉత్సవం సందర్భంగా అమ్మవారిని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నరాపాం గ్రామంలో జరుగు వెదుల్ల పైడిమాంబ అమ్మవారిని దర్శించుకోవడం తమ అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పలవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎస్.కోట ఎంపిపి సండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి ఎమ్.వెంకటలక్ష్మి, మాజీ ఎం.పి.పి ఒంటి అప్పారావు, ఎం.పి.టి.సిలు ఆదిలక్ష్మి, దేవి, సింహాచలం, దేముడు, సన్యాసప్పడు, మొపాడ పెంటాజీ, సర్పంచులు ఈశ్వరరావు, రమణ, వార్డు మెంబర్లు సూరిబాబు, కృష్ణవేణి, గణేష్, మాజీ సర్పంచులు బుజ్జి, కె.వెంకటరావు, నారాయణరావు, నాయకులు ప్రసాద్, మోపాడ శ్రీను, గౌరినాయుడు, గంగరాజు, సతీష్, శేఖర్, మోపాడ నాయుడు పాల్గొన్నారు.

## నూతన వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేత



**గంట్యాడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గంట్యాడ ఎంపీడీవో కార్యాలయంలో వసంత,వసాది గ్రామాలకు చెందిన నూతనంగా ఎంపికైన వాలంటీర్‌లకు ఎంపీపీ హైమావతి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియామక పత్రాలు అందుకున్న వాలంటీర్లు చిత్తశుద్ధితో పని చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి మంచి పేరు ప్రతిష్టలు ప్రభుత్వానికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ సంబంధిత గ్రామాలకు చెందిన కార్యదర్శులు పాల్గొన్నారు.

## ట్యాంకు ద్వారా అక్రమంగా నీరు తరలింపు



**దత్తిరాజేరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండలంలోని వంగర గ్రామంలో మంచినీటి ట్యాంక్ నుండి పైపు ద్వారా పొలాలకు అక్రమంగా నీరును మామిడి సన్యాసి. తరలిస్తున్నారని గ్రామస్తులు. విలేకరులకు తెలిపారు.అదే గ్రామానికి పంపు ఆపరేటర్ గా పని చేస్తున్నందున సగం నీరు ఊర్లోకి సగం నీరు పొలానికి వదలడంతో గ్రామంలో నీరు సమస్య ఎక్కువగా ఉండేది అన్నారు ప్రజలకు తెలియకుండా ఈ పనికి.పాటుపడ్డాడని గ్రామంలో వేసవి దృశ్య నీరు. చాలడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు తెలపగా వెంటనే. అధికారులు స్పందించి గ్రామానికి వచ్చి పంపు.ఆపరేటర్.పై ఆగ్రహం వ్యక్తం చేశారు ఇటువంటి తప్పుడు పనులు చేయరాదని మందలించారు.

# తవ్వేస్తున్నారు... తరలించుకుపోతున్నారు..!



### యథేచ్ఛగా మట్టి తవ్వకాలు!
### చోద్యం చూస్తున్న అధికారులు!
### పట్టించుకోని పోలీసులు !
### ఆందోళనలో స్థానికులు!




**విజయనగరం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** తెల్లరింది మొదలు... రాత్రి వరకు అదేపని. ఆ ప్రాంతమంతా జెసిబి శబ్దాలతో, ట్రాక్టర్ల రాకపోకలతో హోరెత్తు తోంది. అలాచూస్తుండగానే ట్రాక్టర్ల కొద్దీ మట్టి తరలిపోతోంది. అదేపనిగా అక్కడి భూమిని తవ్వేస్తున్నారు. మట్టిని తోడేస్తున్నారు. ట్రాక్టర్లలో తీసుకెళ్లిపోతున్నారు. వారు ఎవరో, ఏమిటో తెలీదు. గత కొన్ని నెలలుగా అదేజరుగుతోంది. ఆ భూముల్లో ప్రైవేటు వారివి ఉన్నాయి, ప్రభుత్వం వారివి ఉన్నాయి. యథేచ్ఛగా తవ్వుకుపోతున్నారు. ఈ బహిరంగ మట్టి దోపిడీ తంతు కొండవెలగాడ గ్రామం, విజయనగరం బిట్-2 పరిసరాల్లో జరుగుతోంది. ఉండబట్టలేక స్థానికులు వారిని నిలేశారు. జెసిబిని అడ్డుకున్నారు. ట్రాక్టర్లను నిలిపేశారు. ప్రైవేటు భూములకు చెందిన యజమానులు సమాచారం అందుకుని తరలి వచ్చారు. ఇదేమిటని ప్రశ్నించారు. అయినాసరే వారెవరూ పట్టించుకోవడం లేదు. అసలు అయితే ఏంటి అన్నట్లే వ్యవహరిస్తున్నారు. అంతా మా ఇష్టం అన్నట్లు మాట్లాడుతున్నారు. వారి వ్యవహారం, దూకుడు చూస్తుంటే వెనుక అండదండలు బాగానే ఉన్నట్లు కనిపిస్తోంది. వారి మాటలను బట్టి ఇదంతా అధికారపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి చెందిన కొంతమంది పెద్దల కనుసన్నల్లోనే జరుగుతున్నట్లు తెలి పోయింది. ఏం చేసుకుంటారో చేసుకోండన్న వారి మాటలే వారి వెనుక ఉన్న రాజకీయ పెద్దల అండదండలు గురించి చెప్పకనే చెబుతున్నాయి. అప్పటికీ సహించలేని, పరిస్థితిని తట్టుకోలేని ప్రైవేటు భూముల యజమానులు చొరవ తీసుకున్నారు. విజయనగరం రూరల్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేశారు. మాకేంటి సంబంధం అన్న సమాధానమే వచ్చింది. పట్టించుకోలేదు. కనీసం వివరంగా మాట్లాడలేదు. విషయం అర్థమైపోయింది. అక్కడి నుంచి వెనుతిరగాల్సి వచ్చింది. అక్కడి నుంచి నేరుగా తహాశీల్దార్ కార్యాలయానికి వెళ్ళారు. విషయాన్ని వివరించారు. అబ్బే... ఎవరూ స్పందించలేదు. అసలు పట్టించుకోలేదు. అక్కడ కూడా మాకేటి సంబంధం అనే సమాధానం వచ్చింది. ఈసురో మంటూ భూగర్భఖనిజాలశాఖ కార్యాలయానికి వెళ్ళారు. విషయాన్ని వివరించారు. అక్కడా అదేపరిస్థితి. పట్టించుకునే నాథుడు లేడు. నిరాశతో వెనుదిరిగారు. ఇహ ఎక్కడికి వెళ్ళాలో, ఎవరిని సంప్రదించాలో వారికి అంతుబట్టడం లేదు. వారికి ఒక విషయం మాత్రం అర్థమైంది. మట్టి తవ్వకాల విషయంలో ఎవరూ జోక్యం చేసుకోవడానికి సిద్దంగా లేరు. ఎందుకంటే వారి వెనుక ఉన్న రాజకీయ శక్తి అలాంటిది. మరోవైపు యథేచ్ఛగా, యధావిధిగా ట్రాక్టర్ల కొద్ది మట్టి తరలిపోతోంది. చూస్తుండగానే భూమి లోతుకు వెళ్లిపోతోంది. ఆ మట్టి ఎక్కడికి, ఎందుకు తరలిస్తున్నారన్నది కూడా తెలియడం లేదు. మరోవైపు స్థానికులు ఆశ్చర్యానికి, ఆందోళనకి గురవుతున్నారు. ఇక్కడ మొదలైన మట్టి తవ్వకాలు ఎటువైపు మళ్లుతాయో తెలియక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మట్టి దౌర్జన్యం ఏమిటని మల్లగుల్లాలుపడుతున్నారు.




## నత్తనడకన సాగుతున్న ఆధునీకరణ పనులు



**వీరఘట్టం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త** పోరాటాలు ఫలితంగా సాధించుకున్న ఆధునీకరణ పనులు చేపట్టడంలో పాలకవర్గాలకు చిత్తశుద్ధి లేకపోవడమే కారణమని జరుగుతున్న తోటపల్లి కాలువల ఆధునీకరణ పనులల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సి న అవసరం ఎంతైనా ఉందని, ప్రధానంగా జల వనరుల శాఖ అధికారుల పర్యవేక్షణతో పనులు జరపాలని సాధన సమితి ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం కత్తులు కవిటి గ్రామం వద్ద జరుగుతున్న తోటపల్లి కాలువ పనులను మంగళవారం సాధన సమితి అధ్యక్షులు చేబోదుల లక్ష్మీనారాయణ, బుడితి అప్పలనాయుడు ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనుల్లో లోపాలను గుర్తించడం వాటిని సరి చేయడానికి జల వనరుల శాఖ అధికారుల పర్యవేక్షణ ఎంతైనా అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఆధునీకరణ పనులకు కావల్సి న నిధులు విడుదల చేసి జరిగిన పనులకు బిల్లును చెల్లించినట్లయితే గుత్తేదారుపై ఒత్తిడి చేయ వచ్చునని వారు అభిప్రాయపడ్డారు. ఆధునీకరణ పనులు చేపడతామని పేరుతో నవంబర్‌లో నీరు నిలుపుదల చేసి సుమారు నాలుగు నెలల పాటు పనులు ఊసే ఎత్తకుండా, ఖరీఫ్ సీజన్ ముందు తూతూ మంత్రంగా పనులు చేపట్టి సకాలంలో పూర్తి కావల్సి న ఆధునీకరణ పనులు చేయలేకపోవడమే కాకుండా ఖరీఫ్ సీజన్‌లో సాగునీటి విడుదలపై ప్రభావం చూపడం జరుగుతుందన్నారు. రైతు సంఘం నాయకులు రేగులపాడు గ్రామ మాజీ సర్పంచ్ గేదెల గజేంద్ర నాయుడు, పామోటి వైకుంఠరావు మాట్లాడుతూ పనులలో ఇసుక పాలు పెరుగుతుందని ఇటువంటి చర్యల దీర్ఘకాలికంగా ఉండాల్సి న కట్టడాలను నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కాలువ పరిశీలన కార్యక్రమంలో రౌతు కృష్ణనాయుడు, రౌతు తాతబాబు, (కె.కమిటీ), చిరంజీవి, వి.గణేష్ (రేగులపాడు) తులసి (ఎం.రాజపురం) పాల్గొన్నారు.

## తన భూమి ఆక్రమణలను తొలగించి న్యాయం చేయండి

### తహాశీల్దార్‌ను కోరిన పేద మహిళ..

**వంగర, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** తనకున్నటువంటి భూమి సర్వే నంబర్ 374లో గల 45 సెంట్లు భూమిలో పక్క నున్నటు వంటి కొంతమంది రైతులు కలుపుకుని తనకు ఇబ్బందులు కలగజేస్తున్నారని, తనకున్యాయం చేసేటట్లు చూడాలని ఓనె మాగ్గూరు గ్రామానికి చెందిన బొమ్మి సాయమ్మ తహాశీల్దార్ డి.ఐజాక్‌ను కోరారు. మంగళవారం ఆమె ఆయన్ని కలిసి ఫిర్యాదును అందజేసి మొర పెట్టుకొంది. తనపొలంలో చెట్లు నాటి తనపొలంలో కొంతభూమిని కలుపుకొని సర్వే రాళ్ళను తీసి వేసి ఇష్టాను సారంగా చేస్తున్నారని ఆమె ఆయన వద్ద మొరుపెట్టి ఆందోళన వ్యక్తం చేసింది.ఈ విషయం మీదను తాను జనవరి 30 సోమవారం జిల్లాకలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశానన్నారు. సమస్యను పరిష్కారం చేయాలని నేరుగా జిల్లా కలెక్టర్ ఆదేశించినప్పటికీ రెండు నెలలు వరకూ ఎవ్వరూ పట్టించుకోలేదన్నారు. రెండు నెలలు అయినంతవరకు మండల సర్వేయర్ పొలం మీదకు వచ్చి న్యాయం చేయలేదని ఆమె ఆయనకి సమర్పించిన ఫిర్యాదులో పేర్కొంది.మండల సర్వేయర్ పొలం మీదకు రెండు నెలలు అనంతరం వచ్చి భూసమస్యను పరిష్కరించలేదని ఆమె ఆరోపించారు. సర్వేయర్ అవతల వ్యక్తులతో కుమ్మక్కై, సర్వే రాళ్ళను పక్కనపెట్టి తప్పుగా కొలవటానికి ప్రయత్నించి, సమస్యను మరింత జఠిలంచేశారే తప్ప పరిష్కరించలేదని ఆమె తహాశీల్దార్ వద్ద సర్వేయర్‌పై ఆరోపణలు గుప్పించారు. న్యాయం చేయవలసిన సంబంధిత అధికారులే ఇలా వ్యవ హరిస్తే పేదవాళ్లకు న్యాయం జరిగేదెప్పుడని ఆమె తన ఆవేదనను వ్యక్తం చేసింది. దీనికి తహాశీల్దార్ స్పందిస్తూ భూ సమస్యను పరిష్కరించటానికి చర్యలు తీసుకోకున్నట్లు ఆమెకు వివరించారు.

### రాజాంలో జిఎంఆర్ సంస్థలను సందర్శించిన

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**రాజాం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు రాజాంలో ప్రముఖ వ్యాపార వేత్త అయినటువంటి గ్రంధి మల్లికార్జున రావుకు చెందిన పలు సంస్థలకు కేర్ హాస్పిటల్, నేరేడు, ఇంజనీరింగ్ కాలేజీలను, మంగళవారం సందర్శించడం జరిగింది. ఇంజనీరింగ్ విద్యార్థుల సదస్సులో మాట్లాడుతూ మల్లికార్జున రావు వ్యాపారంతో పాటు, ఎంతోమంది పేద విద్యార్థులకు ఉపాధిని అందించడంలో తన సహాయాన్ని అందిస్తున్నారని కొనియాడారు. పేద ప్రజలకు వైద్యం సౌకర్యాలు కోసం సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లకుండా ఉండడం కోసం స్థానికంగా అధునాతన పరికరాలతో జిఎంఆర్ కేర్ హాస్పిటల్లో ఏర్పాటు చేయడం జరిగిందని సమావేశంలో తెలియజేశారు. ఎంతోమంది పేద విద్యార్థులకు, సాంకేతిక విద్యను అందించడంలో జిఎంఆర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కాలేజీను ఏర్పాటు చేసి రాజాంకు వన్నెతెచ్చిన మహానుభావుడని కొనియాడారు. అలాగే స్థోమత లేక మద్యలో చదువుమానేసిన పేద విద్యార్థులకు నాగావళి ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెవలప్మెంట్ రూరల్ డెవలప్మెంట్ ఉపాధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థులకు స్వయం ఉపాధి కల్పించిన మహానుభావుడని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత గ్రంధి మల్లికార్జున రావు, కేర్ హాస్పిటల్ ఎండి, రాజేందర్, అన్నం నాయుడు, చక్రపాణి, నైరేడ్ పీ.వో నాగరాజు, ఇంజనీరింగ్ కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రీసర్వే భూములను సందర్శించిన జెసి మయూరి అశోక్



**దత్తిరాజేరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండలంలోని గడసాం సచివాలయం పరిధిలో గల విశ్వేశరాయపురం రెవెన్యూ రీసర్వే భూములను జిల్లా జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ మంగళవారం సందర్శించారు. రీసర్వేలో భాగంగా 35 ఎకరాలకు హద్దులను గుర్తిస్తున్నామని తహాశీల్దార్ జెసికి వివరించారు. ఇంకా మిగిలిన రీసర్వే భూములు పూర్తిచేయాలని తహాశీల్దార్‌కు జెసి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సత్యం రీసర్వే డిటి రత్నం, వీఆర్వోలు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లిస్తాం

### స్పెషల్ డిప్యూటీ తాసిల్దార్ భవ్య శ్రీ



**దత్తిరాజేరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** మండలంలోని మూడో రైల్వే లైన్కు సంబంధించి భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందజేస్తామని స్పెషల్ డిప్యూటీ తాసిల్దార్ భవ్య శ్రీ అన్నారు మంగళవారం మానాపురం వాసవి కళ్యాణ మండపంలో రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా మాట్లాడారు 53 మంది రైతులకు నష్టం జరుగుతుందని నష్ట పరిహారం చెల్లిస్తామని మెట్టు భూమికి ఎకరాకు 6 లక్షలు. పల్లం భూములకు నాలుగు లక్షలు చొప్పున దానికి రెండున్నరెంతులు కలిపి మొత్తం మెట్టుకు ఎకరానికి 1900 లక్షలు పల్లం భూములకు 12 లక్షలు నష్ట పరిహారం చెల్లిస్తామని రైతులకు తెలియజేశారు రైతులు నష్ట పరిహారం. పెంచితే గాని.మేము భూములు ఇస్తాము లేకపోతే ఇవ్వమని అధికారులకు తెలిపారు ఈ రేటుకు ఒక్కోపోతే ఆర్డితో మాట్లాడుకోవాలని ఆమె రైతులకు తెలిపారు ఈ కార్యక్రమంలో రీసర్వ్ మేనేజర్ శరత్ కుమార్ జడ్పిటిసి రౌతు.రాజేశ్వరి విఆర్ఓ అశిరివాడు సర్పంచ్ గోటివాడ దాసు ఉప సర్పంచ్ ఆదినారాయణ రైతులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మీ పాత్ర కీలకం : ఎస్ఐ గంగరాజు



**గజపతినగరం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** గ్రామాల్లో మహిళా పోలీసులు పాత్ర ఎంతో కీలకమైందని స్థానిక ఎస్సై సిహెచ్ గంగరాజు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మహిళా పోలీసులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న తగాదాలు గ్రామ స్థాయిలోనే పరిష్కరించే విధంగా చొరవ చూపాలన్నారు. సైబర్ నేరాలు, మహిళలపై దాడులు, చోరీ కేసులపై ఎలా వ్యవహరించాలో అనే అంశంపై సమీక్ష చేపట్టారు. గ్రామ సమాచారంపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని సచివాలయాల మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## 66 కిలోల గంజాయి పట్టివేత



**విజయనగరం క్రైం, ఏప్రిల్ 18 (ప్రభాత వార్త) :** విజయనగరం రైల్వే స్టేషన్‌లో రిజర్వేషన్ కౌంటర్ వద్ద గంజాయి కలిగి ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని నుంచి 66 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వన్ టౌన్ సీఐ బి.వెంకటరావు తెలిపారు. మంగళవారం పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు సీఐ వెంకటరావు సూచనలతో ఎస్ఐలు భాస్కరరావు, అశోక్ కుమార్‌లు రైల్వేస్టేషన్‌కు వెళ్లారు. అక్కడ ఒక వ్యక్తి నాలుగు బ్యాగులతో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకుని విచారించగా గంజాయి ఉన్నట్లు గుర్తించారు. పశ్చిమ బెంగాల్ రాష్టానికి చెందిన మౌలా బాక్స్‌ను అరెస్టు చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## 23న సాంఘిక సంక్షేమ గురుకుల ప్రవేశ పరీక్ష

**నెల్లిమర్ల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** జిల్లాలోని బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాలకు సంబంధించి 5వ తరగతి, ఇంటర్మీడియేట్ ప్రవేశ పరీక్ష నెల్లిమర్లలోని డైట్ కాలనీ సమీపంలోని బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈ నెల 23వ తేదీన ఆదివారం జరుగుతుందని, ఇందుకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న వారి హాల్ టిక్కెట్‌లు వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చుని ఆ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఉషారాణి తెలిపారు.5వ తరగతి ప్రవేశ పరీక్ష ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతుందని, ఇంటర్మీడియేట్ ప్రవేశ పరీక్ష మద్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్షలు ఓఎంఆర్ విదానంలో ఉంటాయని, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌తో మాత్రమే బబ్లింగ్ చేయాలని ఆమె సూచించారు.

## మానవహక్కుల జిల్లా అధ్యక్షులుగా కొత్త నియామకం




**శృంగవరపుకోట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** జిల్లా మానవహక్కుల సంఘం అధ్యక్షులుగా మల్లి కొత్తలి గౌరినాయుడు ఎంపికయ్యారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ జిల్లా మానవహక్కుల సంఘం అధ్యక్షులుగా గత ఆరు సంవత్సరాలుగా కొనసాగుతున్నానని మల్లి జిల్లా అధ్యక్షులుగా నియమించారని ఆయన తెలిపారు.ఈ మేరకు డిల్లీలో అఖిల భారత మానవహక్కుల సంఘం స్థాపకులు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎంయు దువే,నేషనల్ సెక్రటరీ మహమ్మద్ ఖలీద్ పాషా ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రాష్ ప్రోగ్రామ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**నెల్లిమర్ల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** వేసవిలో తాగు నీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్త చర్యగా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు చేపడుతున్న క్రాష్ ప్రోగ్రామ్‌ను అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ జి.గిరిబాల సూచించారు. మండలంలోని కొండవెలగాడ గ్రామంలో మంగళవారం నిర్వహించిన క్రాష్ ప్రోగ్రామ్‌ను ఆమె పరిశీలించారు. ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా మరమ్మత్తుకు గురైన బోర్లను శత శాతం బాగుచేయాలని సిబ్బందికి సూచించారు. బోర్లను మరమ్మతుచేసేందుకు గ్రామస్తులు, యువకులు సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్‌డి హెచ్.భానోజిరావు తదితరులు పాల్గొన్నారు

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన



విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం స్వర్ణపుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108 స్వర్ణ పుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఈ పూజలో నలుగుర్లు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ రుసుము రూ.1116/- ఈ పూజకు దంపతులను లేక ఇద్దరినీ అనుమతించబడును ఈ పూజలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వి.రాంబాబు పాల్గొన్నారు. ఈ పూజలకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తరోడ్డు అకౌంట్ నెం060810011006691, ఐఎఫ్ఎస్ కోడ్ యుబిఐఎన్ 0806081లో చెల్లించవచ్చును. ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్ ఫర్ చేసిన వారుమీ యొక్క ట్రాన్సాక్షన్ వివరాలు పూజా జరపించవలసిన వారి పేరు, గోత్రనామాలు, పూర్తి చిరునామా ఫోన్ నెంబర్ ఈ కింద వాట్సాప్ నెంబర్లు 8985515989, మెయిల్ ఐడీ ఇన్‌డో-ఈవోకనకెట్‌దిరేట్ఆఫ్‌జీవోవి.ఇన్ ద్వారాపంపవచ్చును అని కార్యనిర్వహణాధికారి కె రమేష్‌నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న కె కె రాజు



విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 45వ వార్డు సచివాలయం పరిధి వైఎస్ఆర్‌నగర్‌లో 45వ వార్డు కార్పొరేటర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని ఇంటింటికి వెళ్ళి జగనన్న పాలనలో జరుగుతున్న మంచి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, జెసిఎస్ మండల కన్వీనర్ వెంగళరావు సచివాలయం కన్వీనర్ నేపాల్ శ్రీను, సన్నీ నాయుడు, దుర్గా నాని, యేసు, మహేష్, జగదీష్ గృహ సారధులు, వాలంటీర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన విజేఎఫ్ కమిటీ

### -ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి - ఎటువంటి విచారణకైనా సిద్ధమన్న కమిటీ - సానుకూలంగా స్పందించిన కలెక్టర్



విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

శాంతియుత వాతావరణంలో వైజాగ్ జర్నలిస్టు ఫోరం ఎన్నికలు జరిగేలా జిల్లా యంత్రాంగం సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ మల్లికార్జునరావుకు విజేఎఫ్ కమిటీ విజ్ఞప్తి చేసింది. మంగళవారం విజేఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు సారధ్యంలో కార్యదర్శి దాడి రవికుమార్ ఉపాధ్యక్షులు ఆర్.నాగరాజు పట్నాయక్‌లతో కూడిన జర్నలిస్టుల బృందం జిల్లా కలెక్టర్‌ను కలిసింది. మెజార్టీ సభ్యుల కోరిక మేరకే సభ్యత్వ నమోదు ఎన్నికల నిర్వహణ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గతంలో మాదిరిగా ఎన్నికల నిర్వహణ అడ్డుకోవాలని కొంతమంది ప్రయత్నిస్తూ చేస్తున్న ఆరోపణలకు తమ ఆధ్వర్యంలో జరిగే ఎటువంటి విచారణకైన తాము సిద్ధమన్నారు. ఒకవేళ ఎన్నికలు జరిగితే మళ్లీ తామే గెలుస్తామనే అక్కసుతో ఉద్దేశపూర్వకంగా కొందరు ఎలాగైనా ఎన్నికల నిర్వహణను అలాగే సభ్యత్వ నమోదు విషయంలో మెజార్టీ సభ్యుల అభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఎటువంటి వివాదాలకు తావు లేకుండా ప్రజాస్వామ్య బద్ధంగా జరిగేలా తోడ్పడాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ ఒక కమిటీని నియమిస్తున్నామని అలాగే ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు తగుచర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఇరోతి ఈశ్వరరావు, ఎం ఎస్ ఆర్ ప్రసాద్, గిరితో పాటు పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు ఆత్మీయ పలకరింపు

### -47వ వార్డు కొండవాలు ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న కెకెరాజు



విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డుఅంబేడ్కర్ ఎస్టేట్ సచివాలయం 1086274 బాపూజీ నగర్, అంబేడ్కర్ ఎస్టేట్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవ్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కెకెరాజు 47వ వార్డుకార్పొరేటర్ కంటిపాముకామేశ్ వ్రరితోకలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటి వరకుప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సదర్భంగా కెకెరాజు మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేవిధంగా సంక్షేమ పథకాలను అమలుచేసి ఆయా పథకాలు నేరుగా లబ్దిదారులకు అందేవిధంగా ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహనరెడ్డిపనిచేస్తున్నారన్నారు. అదేవిదంగా పథకాల అమలు ఆయా ప్రాంతాల్లో మైళౌళిక వసతులు, ప్రజల సమస్యలు ప్రజా త్రపినిధులునేరుగా తెల్సుకునేందకు సిఎం జగన్‌రెడ్డి గడప గడపకు మన్నఉత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రాయుడుశ్రీను, నూకరాజు 47వ వార్డు నాయకులు వసంతల అస్పారావు, సుకుమార్, విజయ్,ముక్కరమణ, సురేష్, గురువోజి, రాఘవులు, అనిల్‌చందు, కనకరాజు, కృఫా, సాయి, తారకేసు, శంకర్,వాసు, నరసింగ్, సీనియర్‌నాయకులు, షేక్‌బాబ్జి కె.చిన్న, ధనరాజ్, వెంకటేష్, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన తెలుగు, హిందీ కరోకీ ట్రాక్ సాంగ్స్




జగదాంబ, ఏప్రిల్ 18,ప్రభాతవార్త

ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో శారద స్వర సంగమం సంస్థ ఆధ్వర్యంలో తెలుగు, హిందీ కరోకీ ట్రాక్ సాంగ్స్ కార్యక్రమాన్ని గాయకుడు లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించి సంగీత ప్రియులను అలరించారు. ఈ కార్యక్రమాన్ని కళారంగ ప్రముఖులు కొణతాల రాజు, ఫెడరేషన ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్ట్స్ డైరెక్టర్ సన్మూర్తి పలువురు గాయనీ, గాయకులు ఆహ్వానితులతో కలిసి కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. అందాల ఆడబొమ్మ...పద్మిని, లోకేస్ పాడిన కహోనా ప్యార్‌హై... పాపాకహతే హై బడానామ్‌కరేగా...గిచ్చి గిచ్చి చంపమాకుహాయ్‌రా... అంటూ వివిధ చిత్రాలలో గీతాలను మధురంగా ఆలపించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. వి.రామ్‌కుమార్, శారద, లత, నాయుడు, లక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి, సాత్వికరవిచంద్ర, గీత, లక్ష్మిస్వరూప, కవిత, వెంకటేష్ తదితర గాయనీ గాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ లక్ష్మణ్‌రావు, ఫనిస్వామి తదితరులు పాల్గొని గాయనీ, గాయకులను అభినందించారు.

## 45వ వార్డు ఏఎస్ఆర్‌నగర్‌లో లబ్ధిదారులు ఎంపికపై గ్రామసభ నిర్వహించిన కె కె రాజు



విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 45వ వార్డు ఏఎస్ఆర్ నగర్‌లో గత ప్రభుత్వ హయాంలో అక్కడ నివసిస్తున్న ప్రజలు నివాసాలను తొలగించడం జరిగింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి అక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది ఈ విషయమై విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పలుమార్లు ఆ ప్రాంతంలో పర్యటించి స్థానిక ప్రజల నుంచి వినతులు తీసుకోని వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈమేరకు మంగళవారం ఏఎస్ ఆర్‌నగర్‌లో లబ్ధిదారుల ఎంపిక విషయమై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఇండాలని మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశ యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు అర్హత గల లబ్ధిదారులందరికీ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని ఇక్కడ ఇళ్ళులు సరిపోకపోతే వేరే చోట అయినా సరే తప్పకుండా ఇల్లు వచ్చేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 45వ వార్డు కార్పొరేటర్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కంపా హనుక్, 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, జెసిఎస్ మండల కన్వీనర్ కె వెంగళరావు, జోనల్ కమిషనర్ ఆర్ జి వి క్రిష్ణ, ఏపిడిలు శైలాజ, పద్మావతి, 45వ వార్డు నాయకులు హరిపట్నాయక్, నేపాల్ శ్రీను, ఆదిలక్ష్మీ, సన్నీ, దుర్గా, నాయుడు, నాని తదితరులు పాల్గొన్నారు.



## విశాఖ పోర్టు ఆధారిటీ, జాతీయ విపత్తుల నిర్వహాణా సంస్థ సిబిఆర్ఎన్‌పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం




విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు ఆధారిటీ, జాతీయ విపత్తుల నిర్వహణా సంస్థ సంయుక్తంగా సిబిఆర్ఎన్ పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని విశాఖ పోర్టులో మంగళవారం ప్రారంభమైంది. పోర్టు మానవ వనరుల అభివృద్ధి విభాగం కేంద్రంలో (టిఎం కార్యాలయం) జరిగిన కార్యక్రమానికి చైర్మన్ టి కె రామచంద్రన్ ముఖ్య అతిధిగా హాజరయ్యి ప్రారంభించారు. శిక్షణలో భాగంగా పోర్టులలో అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ముఖ్యంగా కెమికల్ బయోలాజికల్, రేడియోలాజికల్, న్యూక్లియర్ (సిబిఆర్ఎన్) దాడులు జరిగిన సమయంలో వాటిని సమర్ధవంతంగా ఎలా ఎదుర్కొవాలి అనే అంశంపై నేటి నుంచి మూడు రోజుల పాటు నిపుణులతో తరగతులను నిర్వహించనున్నారు. కెమికల్, బయోలజీకల్ న్యూక్లియర్ దాడులు జరిగిన సమయంలో వాటిని సమర్ధవంతంగా ఎలా ఎదుర్కొవాలి అనే అంశంపై నేటి నుంచి మూడు రోజులపాటు నిపుణులతో తరగతులను నిర్వహించనున్నారు. పోర్టు అధికారులు, సీఐఎస్ఎఫ్ పిపిపి మరియు బివోటి నిర్వాహకులు పోలీసులకు అవగాహన కల్పించడం ఈ శిక్షణా కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ఈ శిక్షణా కార్యక్రమానికి సంబంధించిన అంశాలను జాతీయ విపత్తుల నిర్వహణా సంస్థ (ఎన్డిఎంఎ) డిఆర్డీవో ఆధ్వర్యంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ మెడిసిన్ ఎన్ డిఆర్ ఎఫ్ శాస్త్రవేత్తలు మరియు ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్‌లు కలిసి రూపొందించారు. ఈ అంశాలను అన్ని పోర్టులలో నిర్వహించే విధంగా ప్రాణాళిక రూపొందించారు. ఈ సందర్భంగా పోర్టు చైర్మన్ మాట్లాడుతూ ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేందుకు సరైన ప్రణాళిక శిక్షణ అవసరమని అన్నారు. కెమికల్ బయోలాజికల్, రేడియోలాజికల్, న్యూక్లియర్ వంటి విపత్తులు సంబంవించినప్పుడు వాటిని ఎదుర్కొవడం ఎలాగా అనే అంశాలపై మాక్ డ్రిల్‌తో కూడి శిక్షణ, అవగాహన అవసరమని ఆయన పేర్కొన్నారు. ఎన్డిఎంఎ,ర డిఆర్డీవో, బార్క్ వంటి సంస్థల నుంచి వచ్చిన నిపుణులు పోర్టు అధికారులకు వైద్యులు సీఐఎస్ఎఫ్ సిపిపి, బోవోటి ఆపరేటర్లకు అవగాహన కల్పించడం అత్యంత మంచి పరిణామని చైర్మన్ వెల్లడించారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రమాదాల నివారణపై అవగాహన పెంచుకోవాలని పోర్టు అధికారులకు చైర్మన్ సూచించారు. ఈ కారయక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్, దూబె, సెక్రటరీ వేణుగోపాల్ విభాగాధిపతులు, పోర్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నటుడు అల్లురమేష్‌కు పలువురి నివాళులు

### -సినిమా, బుల్లితెర ప్రేక్షకుల మెప్పు పొందిన అల్లురమేష్ -500 చిత్రాల్లో నటించిన అల్లురమేష్



జగదాంబ, ఏప్రిల్ 18,ప్రభాతవార్త

సినీ, బుల్లితెరల నటుడు 'అల్లురమేష్' మరణంతో అటుసినీ పరిశ్రమ, ఇటు బుల్లి వెండి తెరలు చిన్నబోయాయి. అల్లురమేష్‌ని తనలో ఐక్యం చేసేసుకున్న కళమతల్లి సైతం అయ్యో పొరపాటైనట్టుందేమోనన్న సందేహంలో మునిగిపోయినట్టుందే అన్నసందేహం చాలా మందిలో అనుమానం తలెత్తింది. ఆయన మరణం అందరి హృదయాలను విచారానికి గురిచేసింది. అల్లురమేష్ ఓ నటుడిగా, చిత్రకారుడిగా రసజ్ఞులైన ప్రేక్షకులకు తెలిస్తే, తోటి కళాకారులను ప్రోత్సహిస్తు, ఎవరికి ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ, మాటసాయంచేసే ఓ మంచి స్నేహితుడిన్ని కోల్పోయామంటు పలువురు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అతనికి నాటకమైనా, టివి సీరియల్ అయినా, వెబ్‌సిరీస్ అయినా, సినిమా అయినా ఒకటే శ్రద్ధ.ఒకటే తపన, అతని శక్తిమేర నటించి, ప్రేక్షకుల మెప్పు పొందాలన్న ధ్యేయం తప్పవేరే ధ్యాసలేని నిత్య కృషీవలుడు అల్లురమేష్.అందుకే అటు నాటకరంగంలో ఉద్దండులైన రావికొండలరావుతో నాలుగిళ్ళచావిడి తదితర నాటికల్లో నటించి, వ ఆరిచేత శభాస్ అనిపించుకున్నాడు. నాటిచిరుజల్లుచిత్రం నుంచి జేమ్షు బాండ్ నేను కాదు నాపెళ్ళాం వంటి దాదాపు ఐదు వందల చిత్రాల్లో ఎన్నోహాస్యపాత్రలు ధరించి ఎమ్మెస్ నారాయణ, కృష్ణభగవాన్‌గార్ల కాంబినేషన్‌లో మన్ననలు పొందారు అల్లురమేష్, ముఖ్యంగా ఈటివి వారి భాగవంత సీరియల్లో కుచేలుడి పాత్రలో ఒదిగిపోయాడు. కేరింత చిత్రంలో తండ్రి పాత్ర అందరికీ గుర్తుండిపోయేరీతిలోనటించి మెప్పు పొందాడుబేల్డఉబాబ్జి,నంది అవార్డుపొందినచినుకుచిత్రంలో నటించారు. ఇటీవల 'మా విడాకులు' వెబ్‌సిరీస్‌లో తండ్రిపాత్రలో నటించి అందరి ప్రశంసలు పొందారు అల్లురమేష్. లీడర్ దినపత్రిక ఎడిటర్ వివి.రమణమూర్తి,రంగసాయి నాటక సంఘం వ్యవస్థాపకుడు బాదంగీరుసాయి, వర్రెనాం చారయ్య, తన్మయి క్రియేటివ్స్ చంద్రశేఖర్, గాయకుడు మింది ఇజ్రాయిల్, ఎ.వీరేష్, కె.వెంకటేశ్వరరావు, కె.సత్యప్రసాద్, జబర్దస్త్ ప్రకాష్, చలసాని కృష్ణప్రసాద్, బొబ్బాధవలేశ్వరరావు, డా.వి.త్రినాద్‌రావు, టెన్‌సెకండ్స్ నాయుడు, వియ్యపు చిన్నారావు, బుగత సత్యనారాయణ, ఆచారి, బ్రహ్మాజీ, యస్‌వియల్‌యన్ ప్రసాద్, కన్నబాబు, గిరిబాబు, మహిళా కళాకారులు హేమ, సంధ్యాప్రియదర్శిని, రాజేశ్వరి, శాంతి ఇంకా అనేకమంది కళాకారులు, స్నేహితులు, పురప్రముఖులు, అల్లురమేష్ బంధువులు పాల్గొన్నారు.

## పాత ఫోన్ల క్స్ఛేంజ్ కార్యక్రమం ప్రారంభించిన ఫ్లిప్కార్ట్

విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ప్రముఖ ఈ మార్కెట్ ప్రాంగణం ఫ్లిపార్కర్ట్ నేడు వినూతన్నమైన ఇప్పుడు మార్చుకోండి తరువాత అప్పగించండి కార్యక్రమం ప్రారంభించింది దీని ద్వారా వినియోగదారులు అత్యుత్తమ మార్పిడి విలువను తమ పాత ఫోన్లపై పొందడంతో పాటుగా ఫ్లిప్‌కార్డు పై నూతన ఫోన్‌ను కొనుగోలు చేసిన తరువాత పాత ఫోన్ అప్పగించేందుకు 10 రోజుల సమయం కూడా పొందవచ్చు ఈ కార్యక్రమం అత్యధిక స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ల మోడల్స్ దాదాపు అన్ని ధరల శ్రేణి వద్ద అందుబాటులో ఉంటుందని సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ ఆదర్శమీనన్ చెప్పారు. వినియోగదారులు తమ స్మార్ట్ఫోన్ను ఎక్కడ కొనుగోలు చేసినప్పటికి ఫ్లిప్కార్డ్‌పై నూతన ఫోన్ కొనుగోలు కోసం మార్చుకోవచ్చునని కార్యక్రమం ఫ్లిపార్ట్ తమ సేవలను అందిస్తుందని 15వేలకు పైగా సేవలను అందిస్తుంది. డోర్ స్టెప్ పికప్ సౌలభ్యం మాత్రమే కాకుండా వినియోగదారులు ఫ్లిప్కార్ట్ గిఫ్ ఓచర్, లేదా వారి యుపీఐ ఐడీ, బ్యాంకు ఖాతాలోకి నేరుగా బదిలి చేసే అవకాశం ఎంచుకోవచ్చునని వినియోగదారుల చెల్లింపు అవకాశాలపై ఆధారపడి ఈ చెల్లింపులను పాత ఫోన్ అందుకున్న 48 గంటలలో పూర్తి చేస్తారని చెప్పారు.

## మడుతూరు, రావిపాలెం పాలఉత్పత్తిదారులతో సమావేశమైన ఆడారి ఆనంద్‌కుమార్



విశాఖపట్నం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా మడుతూరు రావిపాలెం పాల ఉత్పత్తిదారుల సంస్థల నందు పాల ఉత్పత్తిదారుల సమావేశం నందు పాల ఉత్పత్తిదారుల సమావేశం కార్యక్రమంలో విశాఖ డెయిరీ చైర్మన్, విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మడుతూరు పాల ఉత్పత్తిదారులకు పాడి రైతులకు చాఫ్ కట్టర్లు (గడ్డి కత్తిరించే యంత్రలు) మంజూరు చేశారు. గ్రామం నందు గల శ్మశాన వాటిక ను రిపేరు చేయించుటకు, అనంతరం రావిపాలెం పాల ఉత్పత్తి దారులకు రైతుల పశువుల కాకల వద్ద పశుములు తాగునీటికొరకు చేతి బోరు మంజూరు చేశారు. రైతులు రాకపోకలకు వీలుగా 500 మీటర్ల కల్వర్టు మంజూరు చేశారు. తదనంతరం మడుతూరు, రావులపాలెం ఎక్కువ పాలు పోసి పాడి రైతుల కల్లాల్లో గల పశువులను చూడడం జరిగింది. అత్యధికంగా పాలు సరఫరాల చేసిన పాడి రైతులను సన్మానించడం జరిగింది. తదనంతరం అచ్చుతాపురం యూనిట్ సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రతిరైతు ఒక రోజుకి 10 లీటర్లు పాలు సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని అందుకు అవసరమైన సహాయసహకారాలు రైతులకు అందజేయాలని ఆనంద్ కుమార్ ఆదేశించారు. కార్యక్రమంలో బోర్డ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ డిజిఎం పాండ్యరాజన్ మడుతురు రావిపాలెం పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు పాల ఉత్పత్తిదారుల సంస్థ డైరెక్టర్లు పాల ఉత్పత్తిదారులు విశాఖడైయిరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







ఎమ్.కోటపాడు ఎమ్ వల్లాపురం గ్రామలలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామివారి తీర్థమహోత్సవ వేడుకల్లో భాగంగా స్వామివారిని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.
(విశాఖపట్నం-ప్రభాతవార్త)

## సత్తా చాటిన గీతం ఎమ్మెస్సీ కెమిస్ట్రీ విద్యార్థులు

రుషికొండ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ఇంజనీరింగ్ విద్యార్థులతో సమానంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం విద్యార్థులు ప్రాంగణనియామకాలలో సత్తాచాటారు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం నుంచి ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ అనలిటికల్ కెమిస్ట్రీ కోర్సులు అభ్యసిస్తున్న దాదాపు 120మంది విద్యార్థులకు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు లభించడం విశేషం కాగా విద్యార్థులను మంగళవారం జరిగిన కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు అభినందించారు. ఈసందర్భంగా విభాగం అదిపతి ప్రొఫెసర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు హెటిరో ల్యాబ్స్ జీవికె బయో,ఎమ్ఎస్‌ల్యాబ్, బైజూస్ సంస్థలు భారీ వేతనంతో ఎంపిక చేసుకున్నాయని వెల్లడించారు. ఔషధ పరిశ్రమలలో క్వాలిటీ ఎనలిస్ట్ మరియు క్వాలిటీ కంగ్రోలర్ వంటి ఉద్యోగాలు లభించగా ఆన్‌లైన్ విద్యను బోధించే బైజూస్ వంటి సంస్థ రూ. 10లక్షల వార్షిక వేతనంతో పలువురు విద్యార్థులకు ఉద్యోగాలు అందించిందన్నారు. విభాగం పరిశోధక విద్యార్థిని సాయి సొనాలి అనంత ప్రతిష్టాత్మక స్టెమ్ రీసెర్చ్ ఫెలోషిప్‌నకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. కాగా ఎంపికైన విద్యార్థులను గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె శ్రీకృష్ణ ఇంచార్జి ప్రొఫెసర్ వేదవతి అభినందించారు.



### విద్యార్థుల స్పందన

ఎంపికైన విద్యార్థులలో ఎమ్మెస్సీ అనలిటికల్ కెమిస్ట్రీ విద్యార్థి టి పవన్‌కుమార్ స్పందిస్తూ తమ విభాగం ప్రొఫెసర్ మార్గదర్శికంలో వివిధ ఉపకరణాల వినియోగం ఔషధ పరిశోధనలపై అవగాహన ఉద్యోగం సాధించడంలో ఉపయోగపడిందని తెలిపారు. మరో విద్యార్థిని ఎమ్ రమ్యశ్రీ మాట్లాడుతూ గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో రసాయన శాస్త్ర విభాగం ద్వారా పరిశోధనలపై ఆసక్తి పెరిగిందని పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా శిక్షణ ఇవ్వడం తనకు అవకాశం కల్పించాయని వెల్లడించారు. ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రి విద్యార్థిని బలివాడ వైశాలి మాట్లాడుతూ గీతంలోని ప్రయోగశాలలు గ్రంధాలయం అద్యాపకుల మార్గదర్శికం తనకు యాక్సెంచూర్ ఆకాశ్ బైజూస్ లలో ఉద్యోగాలు సాధించడానికి సహయ పడిందన్నారు. మరో విద్యార్థి టి శివకుమార్ గీతం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలుపై రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకులు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందించి ప్రోత్సహించారని తెలిపారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్యాలు



జగదాంబ, ఏప్రిల్ 18,ప్రభాతవార్త

పెదవాల్తేరు దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీకరకచెట్టుపోలమాంబ అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న వార్షిక జాతర మహోత్సవాలలో భాగంగా శ్రీనృత్యనికేతన్ వ్యవస్థాపకురాలు శ్రావణి విదార్థినిలు ప్రదర్శించిన కూచిపూడి ,ర భరతనాట్య నథీత్యాంశాలు అందరిని అకట్టుకున్నాయి.శ్రీవరాహ నరసింహభజన మంలి మహిళాసభయలుకోలటం ప్రదర్శించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.ఆజశేఖర్‌ఆంస్కృతిక కార్యక్రమానికి సంధానకర్తగా వ్యవహరించగా, కార్యక్రమం అనంతరం ఆలయన ఇఇ డివి.సురేష్ బాబా కళాకారులకు కృతజ్ఞతలుతెలిపారు. కళాకారులకు అమ్మవారి దర్శన బాఘ్యాన్ని కల్పించి తీర్థప్రసాదాలు అందచేసి వేద ఆశీర్వచనం చేసారు. ఈ కార్యమంలో ఆలయ చైర్మన్‌ట్రస్టుబోర్డుసభ్యులుఅర్చకులు వేద పండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

EDUCATION

★ CALARIT ( Center for Advanced Learning, Applied Research and Innova tive Technology) offers (1) Summer Internship Projects at Visakhapatnam Center for Engineering Students, (2) Online Certificate Course on Mobile Application Development and Security Testing for any graduate and (3) Research Projects etc. See details at https://calarit.in and send email to director@calarit.in or WhatsApp to 9440052815.

(Ro.No.2490)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## సీతం కళాశాలలో బిజినెస్ మోడల్ కాన్వాస్ కార్యశాల




మాధవధార, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో వ్యాపార నమూనా కాన్వాస్ కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలకు రిసోర్స్ పర్సన్‌గా విచ్చేసిన కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్ విభాగం డీన్ ప్రొ.జితేంద్ర మోహన్ మిశ్రా మాట్లాడుతూ వ్యాపార వ్యవస్థాపకుడు, దేశ ఆర్థిక వ్యవస్థను మార్చి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాడని సమాజంలోని అవసరాలను అర్థం చేసుకొని దానికి అనుగుణంగా వ్యాపార నమూనాను తయారు చేసుకొని, వ్యాపారాన్ని ప్రారంభించాలని వ్యాపార వ్యవస్థాపకుని ఆలోచన విధానం ఒక కొత్త వ్యాపారానికి శ్రీకారం చుడుతుందని తద్వార సమాజాభివృద్ధి కి పాటుపడతారన్నారు. సమాజంలోని సమస్యలను అవగాహన చేసుకుని ఒక కొత్త వ్యాపారాన్ని ప్రారంభించండని విద్యార్థులకు తెలిపారు. అలాగే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణ్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు వ్యాపార నమూనా ఆవశ్యకతను తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి విద్యార్థులకు వ్యాపార ఆవశ్యకతకు సంబంధించిన సూచనలు సలహాలు ఇచ్చారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ హెచ్.ఓ.డి. డా.ఎస్.వరూధిని, వ్యాపార నమూనా కాన్వాస్ ముఖ్య ఉద్దేశాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన పిఎసి చైర్మన్ సాయిప్రసాద్



మాడుగుల, ఏప్రిల్18, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా వ్యవసాయ సహకార శాఖ, ప్రాథమిక వ్యవసాయ కో-ఆపరేటివ్ సంఘ (పిఎసి) చైర్మన్‌గా నూతనంగా నియామకైన కోటపాడు మండలం చౌడు వాడ గ్రామానికి చెందిన ఎ.సాయిప్రసాద్ మంగళ వారం తారువ గ్రామంలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ మంత్రిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోటపాడు ఎంపిపి రెడ్డి జగన్ మోహన్, దాట్ల శివాజీ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉపకరణాల అందజేసిన ఎమ్మెల్యే ధర్మశ్రీ



చోడవరం,ఏప్రిల్ 18, ప్రభాతవార్త

రావికమతం మండలం మేడివాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రావికమతం మండలానికి చెందిన దివ్యాంగులకు అవసరమైన వివిధ రకాల ఉపకరణాలను ప్రభుత్వ విప్ ధర్మశ్రీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## జల జీవన్ మిషన్ పనులు పరిశీలించిన ధర్మశ్రీ



చోడవరం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్తకోట గ్రామానికి ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా నీరందించే ధర్మవరం వాటర్ ట్యాంక్ పనులను క్షేత్రస్థాయిలో శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ పరిశీలన చేశారు. సుమారు రూ.7.50 కోట్లతో తల పెట్టిన ఈ పనులు ఇప్పటికే దాదాపుగా పూర్త యిన నేపథ్యంలో వీలైనంత తొందరలోనే మిగతా పనులన్నీ కూడా పూర్తయి నీటి సరఫరా ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో తీసుకురావాలని సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఫైల రాజు, డిసిఎంఎస్ డైరెక్టర్ సత్యదేవ్, గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, జడ్పిటిసి తలారి ఆదిమూర్తి, ఇతర ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

## పాత భవనాలు పరిశీలించిన మంత్రి బూడి



మాడుగుల, ఏప్రిల్18, ప్రభాతవార్త

మాడుగుల గల ప్రభుత్వ పాత భవనాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మంగళవారం పరిశీలించారు. గతంలో మాడుగుల నిర్వహించిన బాలికల వసతిగృహం, ఎస్సీ బాలుర వసతి గృహం గత కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉంటూ మరమ్మతుకు గురయ్యాయి. సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు అడ్డాగా మారాయని ఆ ప్రాంగణాలు తుప్పులు, చెట్లతో నిండి ఉన్నాయని పాములు వంటి విష సర్పాలు తరచుగా సంచరించే ప్రదేశాలుగా మారాయని, ఇప్పటికే జీర్ణవస్థకు చేరుకుంటున్న ఈ భవనాలను వినియోగంలోకి తేవాలని మంత్రి భావించారు. దీంతో ఈ భవనాల పరిస్థితిని స్థితిగతులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ భవనాలను ఏ విధంగా ఉపయోగించాలి ఎలా మరమ్మతులు చేపట్టాలి ఎలా వినియోగించాలి అనే విషయాలపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పారు. మొత్తం మీద మాడుగుల ప్రధాన రహదారులను ఆనుకొని ఉన్న ఈ భవనాలు తొందరలో వినియోగిస్తామని ఆయన చెప్పారు. అయితే సంఘ విద్రోహక కార్యక్రమాలకు ఈ భవనాలను అడ్డగా మార్చుకోవడం విచారకరమన్నారు. మంత్రితోపాటు ఎంపీపీ రామ ధర్మజ, ఓఎస్టిఎం పోలినాయుడు సర్పంచ్ యడ్ల కళావతి ఉప సర్పంచ్ ఎస్.శ్రీనివాసరావు, సహకార సంఘ అధ్యక్షుడు పి.వెంకట్రావు, ఎంపీటీసీలు విజయలక్ష్మి, మహేశ్వరి, వాటి సభ్యులు జ్యోతి, అచ్యుతం, వైసిపి నాయకులు బి.శ్రీనివాస రావు, కె.భాస్కర్‌రావు, ఎం.అశోక్, జైవరపులు, వై.హేమంత, కె.శ్రీధర్, పంచాయితీ కార్యదర్శి సిహెచ్ నాయుడు, ఎంపీడీవో మీనాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి నమూనాలపై రైతులకు అవగాహన సదస్సు



మాడుగుల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మట్టి నమూనాలపై రైతులకు మంగళవారం వ్యవసాయ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో ఆర్బికె చైర్మన్ కె.శ్రీధర్ అజ్జన్ జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బి.సత్యనారాయణ జగన్నాధరావు మట్టి నమూనాల సేకరణ ఆవశ్యకతపై రైతులకు వివరణ ఇచ్చారు. మట్టి నమూనా పరీక్షలు చేయడం వల్ల ఖర్చులు తగ్గి అధిక దిగుబడులు పొందవచ్చని చెప్పారు. భవిష్యత్తు తరాల వారికి మంచి పంట పండించుకునేందుకు అను కూలమైన నేలను అందించవచ్చన్నారు. అలాగే నేల వాతావరణంలో ఏర్పడే దుష్పరిణామాలు కూడా అరికట్టవచ్చన్నారు. కాబట్టి మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవడం ఎంతో శ్రేయస్కరమని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎట్ల కళావతి, ఎంపీటీసీలు పి విజయలక్ష్మి, కె.మహేశ్వరి, ఆర్బికె చైర్మన్ బి.మహాలక్ష్మి నాయుడు, సిబ్బంది బి.జ్యోతి, రేఖక ఏపిఓ సభ్యులు పాల్గొన్నారు.

## అందని లోకాలకు హాస్యనటుడు అల్లు



మాడుగుల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

అల్లు రమేష్ ఈ పేరు చెబితేనే నోళ్లను పుట్టుకొస్తుంది. ముఖ్యంగా మాడుగుల ప్రాంతానికి ఈ హాస్యనటుడు ఎంతో సుపరిచితుడు స్వగ్రామం కాన్నప్పటికీ తండ్రి ఉద్యోగరీత్యా కొంతకాలం ఇక్కడ చదువుకోవడంతో ఈ ప్రాంతం సొంత ప్రాంతంగా అవడంతోపాటు మాడుగుల రమేష్ గాని పేరుపొందారు. అలాంటి వ్యక్తి ఈ నెల 16వ తేదీ రాత్రి గుండెపోటుతో విశాఖలో మృతి చెందడం ఈ ప్రాంత వాసులను కలచివేసింది. మాడుగుల కళాశాలలో చదువుతున్నప్పుడు విద్యార్థి సంఘ నాయకుడిగా మంచి పేరు తెచ్చుకోవడంతోపాటు హాస్యనటుడిగా మంచం మీద మనిషితో పాటు వివిధ నాటకాలను ప్రదర్శించి హాస్య నటుడిగా గుర్తింపు పొందారు. తన తండ్రి ఉద్యోగరీత్యా విశాఖపట్నంలో స్థిరపడినప్పటికీ వివిధ నాటకాలతో పాటు చిత్ర పరిశ్రమలు కూడా అడుగుపెట్టి 50 పైగా చిత్రాలలో వివిధ పాత్రను పోషించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ముఖ్యంగా భాగవతం డైలీ సీరియల్‌లో రమేష్ పోషించిన కుచేలుడి పాత్ర అప్పట్లో టీవీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అలాగే కళ్ళు నాటిక ఆతడి నటనకు మైలు రాయిగా నిలిచింది. ప్రస్తుతం అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం తోటకూర పాలెం గ్రామానికి చెందిన రమేష్ కుటుంబం విశాఖలో స్థిరపడింది. 30సం.గా టీవీ సినిమా రంగంలో స్థిరపడ్డ ఇతడికి కేరింత సినిమాతో కెరీర్ పెరిగిందని చెప్పాలి. అలాగే చిరుజల్లు, ఫ్రెండ్ బాబీ, నిజం, నెపోలియన్ వంటి చిత్రాలతో పాటు మావిడాకులు, కళావతి వంటి టీవీ సీరియల్‌లో కూడా నటించి పేరు తెచ్చుకున్నారు. పిలిస్తే పలికే వ్యక్తిగా సౌమ్యుడిగా పేరుపొందిన రమేష్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మాడుగుల ప్రజలు అతడిని తలచుకొని అంతా చేస్తూ ఆయన వ్యక్తికి సంతాపం తెలియజేస్తూ కుటుంబానికి సానుభూతిని అందజేశారు.

## ఆధార్ మార్పు చేర్పులకు ప్రత్యేక శిబిరాలు : ఎంపీడీవో ఎస్.డేవిడ్ రాజు



గొలుగొండ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మండలంలో ఈనెల 18 నుండి 20 వరకు మరలా 26, 27 తేదీల్లో ఆధార్‌లో మార్పులు చేర్పులు చేసుకునేందుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్టు ఎంపీడీవో ఎస్ డేవిడ్‌రాజు తెలిపారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ గొలుగొండ, కృష్ణదేవిపేట, గుండు పాల, పుత్తడి గైరంపేట సచివాలయం పరిధిలో ఈ శిబిరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఆధార్‌లో తప్పులను సరి చేసుకోవాలని సూచించారు. శిబిరాలు ఏర్పాటుచేసిన సచివాలయాలతోపాటు అనుబంధంగా ఉన్న సచివాలయాల ప్రజలు కూడా ఈ ఆధార్ సెంటర్ లను సంప్రదించవచ్చని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేసిందని అన్నారు. ఏప్రిల్ 18, 19,20 తేదీలతో పాటు 26, 27 తేదీల్లో ఆధార్ సెంటర్లు కొనసాగుతాయన్నారు.

## మాడుగుల అభివృద్ధి పనులపై డిప్యూటీ సిఎం బూడి సుడిగాలి పర్యటన



మాడుగుల, ఏప్రిల్18, ప్రభాతవార్త

మాడుగుల సచివాలయం-3 పరిధిలోని టీచర్స్, అర్బన్ (మోడల్ కాలనీ) కాలనీలలో జరుగుతున్న 21 సి.సి. రోడ్ల నిర్మాణ పనులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మంగళవారం పరిశీలించారు. మొత్తం రూ.1.3 కోట్లతో వ్యయంతో సాగుతున్న రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పరిశీలించిన ఆయన తగు సూచ నలు చేశారు. మోదమాంబ కాలనీలో వినియోగం లేని పురాతన బాలుర వసతి గృహాన్ని మార్కెట్ యార్డ్ గా తీర్చిదిద్దేందుకు అలోచన చేస్తున్నామని ఆయన చెప్పారు. పూర్తిగా శిథిలావస్థలో ఉండి అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారిన టీచర్స్ కాలనీలోని పురాతన భవనం గుర్తించి, వాటి స్థానంలో ప్రజల సౌకర్యార్థం నూతన ప్రభుత్వ భవనాల ఏర్పాటు కొరకు కలెక్టరుకు ప్రతిపాదిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తెలిపారు.

## యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పర్యటించిన కలెక్టర్



యలమంచిలి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో ఒక ఎస్‌టిపి (మురికి నీటిని శుద్ధికరణ చేసే ప్లాంట్) ఫేవరేజ్మెంట్ ప్లాంట్ 12 ఎన్ఎస్టిపి నేచురల్ ఫేవరేజ్‌మెంట్లను మురికి నీటిని శుద్ధికరణ ప్లాంట్ ఉన్నతీకరణ పథకం కింద ఎక్కడ నిర్మిస్తున్నారో ఆ ప్రదేశాలను పరిశీలించారు. ప్రధానంగా ప్రస్తుతానికి నాలుగు ప్లాంట్లను భూ సేకరణ చేశారు వీటిలో తేరువుపల్లి కొత్తపాలెం పెద గొల్లలపాలెం శేషుకొండ్ ప్రాంతాలలో ఈ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు ప్రారంభించారు. వీటిలో తెరువుపల్లి గ్రామంలో సేకరించిన 15 సెంట్లు భూమిని ఈ ప్లాంట్ నిర్మించే స్థలాన్ని పరిశీలించారు. తేరువుపల్లి గ్రామంలో పాఠశాలలో చేపడుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. నాణ్యత విషయంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన ఉపేక్షించేది లేదని తెలిపారు. తహశీల్దార్ రాణి అమ్మాజీ మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం



యలమంచిలి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డు గాంధీనగరం ఎండిఓ ఆఫీస్ వీధిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా 14వ వార్డు కౌన్సిలర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి గడపగడపకు పర్యటిస్తూ ప్రస్తుతం జగనన్న ఇస్తున్న సంక్షేమ పథకాలు గత ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు మధ్య తేడాను గోవిందు ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వంలో ఏ సంక్షేమ పథకం ప్రజలకు అందుబాటులోకి రావాలన్నా అవినీతిమయంగా ఉండేదని ప్రస్తుత ప్రభుత్వంలో వాలంటీర్ వ్యవస్థ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ఏ సంక్షేమ పథకంలోనూ అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారులకు చేకూరేలా జగన్మోహన్ రెడ్డి అద్భుతమైన పాలన ప్రజలకు అందిస్తున్నారని తిరిగి జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఇంటి యజమానులు అనుమతితో ప్రతి ఇంటికి స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు త్రినాధ్, దొడ్డి వెంకటేష్ డిఎస్ఎన్ రాజు, నర్సింగరావు, గోపి, కార్యకర్తలు కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

## ప్రధాని మోది కుట్రలన్ని ఆదివాసీలను అడవుల నుండి తరిమివేసేవే



విఆర్ పురం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కుట్రలన్ని, ఆదివాసీ గిరిజనులను అడవుల నుండి తరలివేసే వేనని, వచ్చే ఎన్నికల్లో మోదిని గద్దె దించకుంటే దేశానికే ప్రమాదమని, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు అన్నారు. మోదీ కో హటావో.... దేశ్ కో బచావో (మోదిని గద్దే దించండి... దేశాన్ని కాపాడండి) అనే నినాదంతో సిపిఎం, సిపిఐ పార్టీలు ఈ నెల 14 నుండి 24 వరకు జరప తలపెట్టిన ప్రచార భేరి పోరు యాత్ర 5వ రోజుకు చేరింది. మండలంలోని కుంజవారిగూడెం గ్రామంలో ప్రచార భేరి బృందం ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు సిపిఎం బృందానికి రోడ్డు, తాగునీరు, అధిక ధరలు ఇలా అనేక సమస్యలను చెప్పుకొని వాపోయారు.

**శంకుస్థాపన చేసి, ఉన్న రోడ్లు తవ్వి వదిలేశారు.......**

పెద్దమటపల్లి గ్రామం నుండి కుందులూరు వరకు 15 కిలో మీటర్లు రోడ్డు నిర్మాణం పనుల కోసం, మూడు సంవత్సరాల క్రితం ఎంఎల్ఏ ధనలక్ష్మి శంకుస్థాపన చేశారని, దీంతో అధికారులు ఉన్న రోడ్లను తవ్వి వదిలేశారని సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు విమర్శించారు. ఫలితంగా గత మూడేళ్ళుగా సంభందిత రహదారి మార్గంలోని గ్రామాల గిరిజనులు అత్యవసర వేళల్లో ఆసుపత్రులకు, ప్రభుత్వ కార్యాలయాలకు, బ్యాంకులకు, నిత్యావసర సరుకులకు వెళ్లాలంటే నరకం చవిచూస్తున్నారన్నారు. మూడేళ్ళుగా గిరిజనులు అనుభవిస్తున్న నరకయాతన నియోజక వర్గ ఎంఎల్ఏకు కనిపించటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు, వడ్లాది రమేష్, కుంజా నాగిరెడ్డి, సర్పంచ్ సవలం మారయ్య, రాజయ్య, పెద్దయ్య, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా మా నమ్మకం నువ్వే జగన్

### వంజరిలో మా నమ్మకం నువ్వే జగన్‌కు విశేష స్పందన : ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



పాడేరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

జి.మాడుగుల మండలం వంజరి పంచాయితీ పరిధిలో మంగళవారం పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించారు. వంజరి, కొత్తూరుపాడు, ఉలవరపాడు గ్రామాల్లో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ గ్రామాల్లో ఈ కార్యక్రమంతో పాటు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కూడా నిర్వహించారు. మొత్తం 174 గడపలను సందర్శించారు. కన్వీనర్లు, గృహసారథులు, వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలసి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి లబ్ధిదారున్ని కలుసుకొని పీపుల్స్ సర్వే నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరు, వాటిని ఎలా పొందాలన్న విషయంపై అవగాహన కల్పించారు. అనంతరం ఇంటి యజమానులు అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను గోడలపై అంటించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువు చేస్తున్నామని చెప్పారు. నాలుగేళ్లలో చేకూరిన లబ్ధికి సంబంధించి తెలియజేసే బుక్ లెట్లను ఆయా లబ్ధిదారులకు అందజేసి ఏదైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకుంటున్నామని అన్నారు. అర్హత ఉండి పథకాలు వర్తించకపోతే వాటిని ఎలా పొందాలన్న విషయంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. గతంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు, నేతలు చుట్టూ కాళ్ళరిగేలా తిరగాల్సిన అవసరం లేదని ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకుండా చేయాలన్న ఉద్దేశంతో అర్హతే ప్రామాణికంగా సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా నేరుగా ఇంటివద్దకే సంక్షేమాన్ని చేరవేస్తున్నామన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి గిరిజనులు అందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనులంతా జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్ర్యకమంలో స్థానిక జెడ్పీటీసీ వెంకటలక్ష్మీ, ఎంపీటీసీ కొర్ర మధు, సీనియర్ నాయకుడు, మాజీ మండల అధ్యక్షులు వంజరి సీతారాం నాయుడు, మండల అధ్యక్షుడు నుర్మని మత్స్యకొండం నాయుడు, లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర, యువజన నాయకుడు వంజరి శ్రీనివాస్ నాయుడు, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు సురభంగి రామకృష్ణ, సింగర్భ కన్వీనర్ వండ్లబు సూర్యప్రకాష్ నాయుడు, వంజరి కన్వీనర్ కొండపల్లి రాజు, ప్రవీణ్ సాయి, సీనియర్ నాయకులు వంజరి పోతురాజునాయుడు, గెమ్మెలి కన్వీనర్ బోనంగి బాలయ్యపడాల్, పాలమామిడి కన్వీనర్ ఉలంగి గణపతి, కిల్లో సన్యాసిరావు, అధికారులు ఎంపీడీఓ చంద్రశేఖర్, ఆర్ డబ్ల్యూఎస్ జెఈ విజయకుమార్, పిఆర్ జెఈ మాణిక్యం వివిధ శాఖల అధికారులు నాయకులు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో ప్రచార భేరి

### బిజెపికి వ్యతిరేకంగా ఇంటింటి ప్రచార కార్యక్రమం



చోడవరం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

చోడవరం మండలం చోడవరం పంచాయితీలో ద్వారకా నగర్ ప్రాంతంలో సిపిఐ, సిపిఐ లిబరేషన్ పార్టీలు, బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు ఇబ్బందులు గురవుతూ ఉన్నారని కార్పొరేట్ వ్యవస్థలకు బిజెపి గవర్నమెంట్ కొమ్ముకాస్తుందని గవర్నమెంట్ సెక్టర్‌లన్ని ప్రైవేటుపరం చేయడం ఇప్పటికే చాలా వరకు చేసిందని రానున్న కాలంలో బిజెపికి, ఆర్ఎస్ఎస్‌ను గద్దెదించాలని కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో ఢిల్లీ నుంచి గల్లీ వరకు పోరాటం చేయవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు ప్రజలకు ఇంటింటికి వెళ్లి తెలియపరిచారు. సిపిఐ లిబరేషన్ సవరల గణేష్ మాట్లాడుతూ బిజెపి ప్రజల్ని విలువల్ల మోసం చేస్తా ఉందని గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరల్ని విప రీతంగా పెంచి వంట గ్యాస్‌పై సబ్సిడీని తొలగించి ప్రజలు మోసం చేస్తుందని ఇప్పటికైనా కేంద్రంలో బిజెపికి బుద్ధి చెప్పాలని అన్నారు. చోడవరం కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు విసర్ఫ్ నాగూర్ మాట్లాడుతూ కేంద్రంతో రాష్ట్ర పార్టీ కుమ్మకై పేద ప్రజలు కడుపు పుడతా ఉందని అన్నారు. కే పద్మ, సోమవారం దేవి, కమ్యూ నిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఐదో రోజు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా ద్వారకా నగర్ ప్రాంతంలో చేపట్టడం జరిగింది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారికి జరిమాన



మాధవధార, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

గత వారం రోజులుగా కంచరపాలెం, ఎయిర్పోర్ట్ ఏరియాలలో త్రాగి వాహనాలు నడుపుతున్న 40 మందిపై కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. కంచరపాలెంలోని ముఖ్య కూడళ్ళు అయిన కంచరపాలెం మెట్టు, ఊర్వశి జంక్షన్, ఎన్ఏడి కూడలి, బిర్లా జంక్షన్, ఎన్ఎస్టీఎల్ జ్ఞానపురం మొదలగు ఏరియాలలో కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు ఆధ్వర్యంలో ఎస్సైలు వాసుదేవరావు, పాపారావు, ఉలహాక్‌లు ప్రత్యేక బృందలుగా వాహనాల తనిఖీ చేపట్టి త్రాగి వాహనములు నడుపుతున్న 40 మందిని పట్టుకొని వారి వాహనాలు సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేయడమైనది. వారిలో 19 మందిని ఈరోజు విశాఖపట్నం 3వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ గణపతిరావు ముం దు హాజరు పరచగా వారికి రూ.39 వేలు జరిమానాగా విధించారు. తాగి వాహనాలు నడుపుట నేర మని అలాంటి వారిని వాహనాల తనిఖీ ద్వారా పట్టుకొంటున్నామని, తదుపరి యాక్సిడెంట్లు జరగ కుండా వారిని పట్టుకుని వాహనాలను సీజ్ చేసి కోర్ట్‌లో పెట్టడం జరుగుతుందని సిఐ తెలిపారు.

## అంగన్వాడీలో సమయపాలన పాటించని సిబ్బంది

గొలుగొండ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మండలంలో అంగన్వాడీ సెంటర్‌లో సమయపాలన లేకుండా కేంద్రాలు నిర్వహిస్తున్నారు. పిల్లలకు సమయం పౌష్టికాహారం అందించడంలో కూడా అలక్ష్యం వహిస్తున్నారని పలు గ్రామాల నుండి ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న మెనూను సమయపాలన లేకుండా అందిస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అలాగే కొన్ని కేంద్రాల్లో పిల్లల కరువయ్యారని, కేవలం రికార్డు లోనే నమోదు అవుతున్నాయని చెప్పుకొస్తున్నారు. అలాగే కొన్ని పరిశీలనలో కూడా ఈ వివరాలు వెల్లడయ్యాయి. క్లస్టర్ పరిధిలో సూపర్‌వైజర్లు సరైన పర్యవేక్షణ లేకపోవడం, రివ్యూ నిర్వహణలో అలక్ష్యం వహించడంతో పాటు ఈ విషయాలపై సరైన పరిశీలన పరిశీలన లేకపోవడం ఇందుకు కారణమని చెప్పవచ్చు. ఎంపీడీవో గత నెల రోజులుగా అంగన్వాడీలను సందర్శిస్తున్న సందర్భాలలో ఈ వివరాలు వెల్లడైనట్లు తెలిసింది. అయితే ఈ విషయాలను బయటకు రాకుండా అంగన్వాడీ సిబ్బంది కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని బహిరంగంగా చెబుతున్నారు. ఇప్పటికైనా డివిజన్ స్థాయి అధికారులు పర్యవేక్షణ చేసి మెనూ సక్రమంగా అమలు, సమయపాలన ఏ విధంగా చూడాలని పలువురు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ప్రజా పోరాటాలకు తీరని లోటు



అనకాపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్, ఎ.ఎం.ఎ.ఎల్ హైస్కూల్ అధ్యక్షులు మళ్ళ సత్యనారాయణ మంగళవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన భౌతికయానికి విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలోని ప్రముఖులు, రాజకీయ నాయకులు, సిపిఎం పార్టీ శ్రేణులు కడసారి దర్శించు కునేందుకు భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈరోజు ఉదయం మళ్ళ సత్యనారాయణ స్వగృహం నుంచి నెహ్రూ చౌక్, పెరుగు బజార్ మీదుగా గవరపాలెం స్మశాన వాటిక వరకు అంతిమయాత్ర వేలాది మందితో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో అనేకమంది కామ్రేడ్ మళ్ళ సత్య నారాయణ సేవాలను, ఆయన సమాజానికి చేసిన కృషిని కొనియాడారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డా.బి.వి సత్యవతి ఆయన భౌతికాయానికి పూలమాల వేసి నివాళ్ళను అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గంటా శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆమె మాట్లాడుతూ కమ్యూనిస్టు సిద్ధాంతానికి తుదికంట నిలబడి అనేక ప్రజా పోరాటాలు నిర్వహించిన మళ్ళ సత్య నారాయణ లేని లోటు ఈ ప్రాంత ప్రజలకి తీవ్ర లోటు అన్నారు. ఈ సంతాప సభలో సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అనకాపల్లి ఉద్యమానికి, గత 40 ఏళ్లుగా అనేక ఉద్యమాలు పోరాటాలకు నాయకత్వం వహించిన మల్ల సత్యనారాయణ ఇక్కడ వామపక్ష ఉద్యమానికి, ప్రజా పోరాటాలకు తీవ్రలోటు అని అన్నారు. ఈ ప్రాంతంలో అనేక సంఘాల ఏర్పాటు చేయడంలోనూ పీడిత ప్రజల తరపున నిలబడి ఉద్యమాలు నిర్వహించడంలోనూ మళ్ళ సత్యనారాయణ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. మాజీ శాసనసభ్యులు పీలా గోవిందా సత్యనారాయణ, వైఎస్ ఆర్‌సిపి నాయకులు దాడి రత్నాకర్, జానికీ రామరాజు, గవర కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బోడ్డెడ ప్రసాద్, దిలీప్ కుమార్, దేవెన్సీ విద్యా సంస్థ చైర్మన్ కర్రి సుందరయ్య, ఉషోదయ విద్యాసంస్థలు అధినేత జే.రమణా, సిపిఎం నాయకులు ఎం.జగ్గునాయుడు, ఆర్.కె.ఎస్.కమార్, 78వ కార్పురేటర్ బి.గంగారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు, ఎం.అప్పలరాజు, డి.వెంకన్న, బి.ప్రభావతి, ఆర్.శంకరరావు, వి.వి.శ్రీనువాసరావు, కర్రి అప్పారావు, జి.సత్యనారాయణ, మాజీ జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులు సీనియర్ పాత్రికేయులు కోరాడ చంద్రరావు ,రైతు సంఘం నాయకులు ఎం. అప్పలరాజు, విశాఖ నగర్ సిపిఎం నాయకులు కుమార్, మనీ, ఆర్.రాము, డి.సత్తిబాబు, దేముడు నాయుడు, రాజు పాల్గొన్నారు.

### పోలవరం నిర్వాసిత ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఐటీడీఏ ముట్టడి




మోతుగూడెం/ చింతూరు, ఏప్రిల్18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయాలంటూ మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఐటిడిఏ ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, పల్లపు వెంకట్, మండల కార్యదర్శి సీసం సురేష్లు మాట్లాడుతూ చింతూరులో ఆపివేసిన పోలవరం సర్వేను తక్షణమే ప్రారంభించాలని గిరిజనేతరులకు కూడా ప్రభుత్వమే భూమి ఇచ్చి ఇల్లు కట్టి ఇవ్వాలని మొదటి ప్రాధాన్యతగా ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తాడ్వాయిలో మాత్రమే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా ఇల్లు నిర్మాణాలకు చేయాలని డిమాండ్ చేశారు. 2022లో వచ్చిన వరదల్లో పోలవరం బ్యాక్ పార్ట్ కారణంగా చింతూరు మొత్తం మునిగిపోయిందని దానికోసం 41.15 కాంటూరులో చింతూరు గ్రామాన్ని క్లారిటీగా చేర్చాలని ఆ విధంగా ఇటీవల కుటుంబాలు సర్వే నిర్వహించాలని గ్రామసభలు కూడా పెట్టడం జరిగిందని అనంతరం సవరణలు సర్వేలు సచివాలయ వాలంటీర్లు సర్వే నెరవేస్తున్నారని అనంతరం రెవెన్యూ వారు సర్వే ప్రారంభించడం జరిగిందని సర్వేను ఆపివేసి మరోపక్క మొదటి ఆప్షన్ అనగా ప్రభుత్వం నిర్మించి ఇచ్చే ఇంటిని అధికారులు మీటింగ్లో వెల్లడి చేసి వాలంటీర్లకు చెప్పడం జరిగిందన్నారు. కుక్కునూరు వేలేరుపాడు విఆర్ పురం మండలాల్లోని గిరిజనేతరులకు తాడువాయిలో ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన ఇళ్లను కేటాయించడం జరిగిందన్నారు. ఇక్కడ కూడా మొదట మూడవ ఆప్షన్ ఇవ్వటం జరిగిందని మరల ఎటువంటి జీవో లేని ఈ ప్రతిపాదనను ప్రచారాన్ని అధికారులు ముందుకు తేవటం దుర్మార్గమన్నారు. వెంటనే నిర్వాసితుల మధ్య ఏర్పడిన చిలిక తేవద్దని అధికారులు గందరగోళంలో నిర్వాసితులను నెట్టవద్దని డిమాండ్ చేశారు. అనంతరం ఐటీడీఏ పీవో సూరజ్ గనూరే ఆందోళన వద్దకు చేరుకొని సమస్యలను తెలుసుకున్నారు. నాయకులు మాట్లాడుతూ గిరిజనేతరులకు కేవలం చింతూరు మండలానికి ప్రయారిటీ పేరుతో ఒకటో ఆప్షన్ తొలగించి రెండు మూడు ఆప్షన్లు మాత్రమే కేటాయించడం సరికాదన్నారు. నిర్వాసితులంతా ముంపు బాధితులైనని ఇక్కడ కులమత భేదాలు తావులేదని మునిగే వారందరూ ఒకే కోవలోకి వస్తారని వారందరికీ ఒకే న్యాయం జరగాలని కోరారు. 2022లో వచ్చిన వరదలకు వందల కుటుంబాలు సర్వస్వం కోల్పోయి తీవ్రంగా నష్టపోయారని ఇంకా కోలుకోలేని పరిస్థితి ఉందన్నారు. ఈ విషయంపై పిఓ సమాధానమిస్తూ 17 గ్రామాలను ముంపు జాబితాలో చేర్చడం జరిగిందని ఇది ప్రయారిటీ పేరుతో ప్రభుత్వం నిర్వాసితులకు అవకాశం కల్పించిందన్నారు. నిర్వాసితుల అభ్యర్థన మేరకు ఈ విషయంపై ప్రభుత్వానికి తమ డిమాండ్లను పంపడం జరుగుతుందని అన్నారు. గిరిజనులకు మాదిరిగానే గిరిజన ఇతర పేదల కూడా ప్రభుత్వం ఇంటిని నిర్మించి ఇచ్చే ఆప్షన్ను కొనసాగించాలని నిర్వాసితుల పక్షంగా సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం నిర్వాసితులు దరఖాస్తులను పిఓపి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు లక్ష్మణ్, ఎస్సీ, బీసీ కాలనీ మరియు సంత పాకల నిర్వాసితుల ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమంగా కలప తరలిస్తున్న వాహనం పట్టివేత

### లక్ష రూపాయల విలువైన కలప సీజ్



మోతుగూడెం/చింతూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

అక్రమంగా కలపను తరలిస్తున్న ఏపీ 05 పిబి 4544 నెంబర్ గల వాహనం చింతూరు అటవీశాఖ అధికారులకు మంగళవారం పట్టుబడింది. డొంకరాయి నుంచి అక్రమంగా కలపను భద్రాచలంకు తరలిస్తున్నట్లు చింతూరు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందటంతో, చింతూరు మండలం సింగన్నగూడెం గ్రామం వద్ద కొండ చీపురుల లోడుతో వెళ్తున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. చీపురుల క్రింద కలప ఉన్నట్టు పసిగట్టి చింతూరు డిఎఫ్ కార్యాలయానికి తరలించి తనిఖీ చేశారు. సుమారు లక్షరూపాయల విలువ కలిగిన జిట్రెగు కలపతో తయారు చేసిన మంచం, డైనింగ్ టేబుల్ తరలిస్తున్నట్టు బయటపడింది. వాహనాన్ని కలపను సీజ్ చేసిన అధికారులు, వ్యాన్ డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. వాహనాన్ని సీజ్ చేసిన వారిలో చింతూరు డిఎఫ్ పి.సాయిబాబు, కూనవరం రేంజ్ అధికారి పి.మోహిని విజయలక్ష్మి, ఎఫ్ఎస్ఓ అరుణ, స్టైకింగ్ ఫోర్స్ సిబ్బంది ఎన్ రవి, ఎస్ వెంకటేష్, కే రమేష్, పి రాజు, కే వెంకటేష్ ఉన్నారు.

## మృతిరాలి కుటుంబానికి స్థానిక సర్పంచ్ వెంకటపూర్ణిమ పరామర్శ



హుకుంపేట, ఏప్రిల్ 19 , ప్రభాతవార్త

మండల కేంద్రం స్థానిక గ్రామ పంచాయితీ గ్రామానికి చెందిన వేమవరపు శ్రీను గత మూడు రోజులు క్రితం ఆనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ సమ్మిడి వెంకట పూర్ణిమ మంగళవారం మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వ వైఎస్సార్ భీమా పథకానికి అర్హుడైన వ్యక్తి కావున ఈ పథకం ద్వారా మంజూరయ్యే 1 లక్ష రూపాయలు గాను తక్షణమే మృతుడు భార్య వేమవరపు వెంకటలక్ష్మికి రూ.10 వేలు సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. మిగత రూ.90 వేలు మృతుడు భార్య వేమవరపు వెంకటలక్ష్మి అకౌంట్లో జమ చేస్తామని చెప్పారు. సచివాలయం కార్యదర్శి ప్రదీప్‌చంద్ర, వెల్ఫేర్ అసిస్టెంట్ శిరోమణి, వాలంటీర్స్ రవితేజ, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# అతీక్ రాసిన రహస్య లేఖ యుపి సిఎం, సిజెఐల కోసమే!



**లక్నో, ఏప్రిల్ 18:** గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ అతీక్ అహ్మద్‌తో పాటు అతని సోదరుడు అష్రఫ్ అహ్మద్‌ను శనివారం కాల్చి చంపిన విషయం విదితమే. ఈ క్రమంలోనే తాజా గా ఓ రహస్య లేఖ విషయం వెలుగులోకి వచ్చింది. ఒకవేళ తాను మరణిస్తే, ఆ లేఖను ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి, భారత ప్రధాన న్యాయమూర్తికి చేరవేయాలంటూ అతీక్ ముందుగానే సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈ మేరకు ఆ లెటర్‌ను ఆ ఇద్దరికి పంపుతున్నట్లు అతీక్ తరపు న్యాయవాది మంగళవారం వెల్లడించారు. ఒకవేళ ఏదైనా దుర్ఘటన జరిగితే, లేదా తాను హత్యకు గురైతే సంబంధిత లేఖను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి భారత ప్రధాన న్యాయమూర్తికి పంపాలని అతీక్ అహ్మద్ చెప్పారు. సీల్డ్ కవరులో ఉన్న ఆ లేఖ ప్రస్తుతం నా దగ్గర లేదు. వేరే వ్యక్తి దాన్ని చేరవేయనున్నారు. లేఖలోని విషయాలూ నాకు తెలియవు అని న్యాయవాది విజయ్ మిశ్రా మీడియాకు తెలిపారు. భారీ నేర సామ్రాజ్యాన్ని ఏలడంతోపాటు సుదీర్ఘ కాలం ప్రజా ప్రతినిధిగా వ్యవహరించిన అతీక్ అహ్మద్ ఆ లేఖలో ఏం రాశా దన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా, అతీక్ అహ్మద్, అతని సోదరుడు అష్రఫ్‌లను వైద్య పరీక్షల కోసం పోలీసులు ప్రయాగ్‌రాజ్‌లోని మెడికల్ కాలేజీకి తీసుకెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు అతి సమీపం నుంచి కాల్చి చంపారు. జర్నలిస్టుల్లా వచ్చిన సన్నీసింగ్, లవ్లేశ్, అరుణ్ మౌర్యలు ఈ హత్యలకు పాల్పడ్డారు. అతీక్‌ను హత్య చేసి పేరు సంపాదించాలనే లక్ష్యంతోనే కాల్పులు జరిపామని నిందితులు వెల్ల డించారు. ఇందులో ప్రధాన సూత్ర ధారిగా సన్నీ సింగ్‌ను భావిస్తున్నారు. అతీక్, సోదరుడిపై కాల్పులు జరిపేందుకు మిగతా ఇద్దరిని ఒప్పించినట్లు తెలుస్తోంది.



# బిల్కిస్ బానో కేసులో కేంద్రం, గుజరాత్‌లకు సుప్రీం నోటీసులు

## 11 మంది నిందితులకు రెమిషన్ ఎలా ఇచ్చారు?

## మే 2వ తేదీకి విచారణ వాయిదా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** బిల్కిస్‌బానో కేసులో 11 మంది నిందితులకు పెరోల్ ఎందుకు మంజూరుచేసారని సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. కేసు తీవ్రత అత్యంత ఎక్కువస్థాయిలో ఉండగా గుజరాత్‌ప్రభుత్వం వీరికి పెరోల్ ఎందుకు అనుమతించిందని సుప్రీం విస్మపోయింది. యాపిల్‌పండ్లను బత్తాయిలతో పోల్చ లేదమని, అదేవిధంగా అరాచకం, విధ్వంసాన్ని కేవలం ఒక్క హత్యతో బేరీజువేయలేమని సుప్రీం వెల్లడించింది. సర్వోన్నత న్యాయస్థానంలోని ఇద్దరు న్యాయమూర్తుల బెంచ్ జస్టిస్ కెఎంజోసెఫ్, జస్టిస్ బివి నాగరత్నలతో కూడిన ధర్మాసనం ఈకేసు విచారించింది. 21ఏళ్ల వయసులో ఉన్నపుడు బిల్కిస్ బానో ఐదునెలల గర్భిణీ అని దాడులకు భయపడి ఆమె పరారావుతున్న తరుణంలోనే ఆమపై సామూహిక అత్యాచారం జరిగిందని అంతేకాకుండా ఏడుగురుకుటుంబసభ్యులను హత్యచేసారని వారిలో బిల్కిస్ మూడేళ్ల కుమార్తెకూడా ఉందని సుప్రీంకు ఆమె తరపు న్యాయవాదులు వెల్లడించారు. ఈరోజు బిల్కిస్‌కు అయింది రేపు మరొకరికి జరగవచ్చు. ఇలాంటి వాటికి కొన్ని నిర్దిష్టప్రమాణాలుండాలని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. బెంచ్ కేంద్రం, గుజరాత్‌ప్రభుత్వాలతో పాటు కేసులో దోషులకు కూడా నోటీసులు జారీచేసింది. వచ్చే విచారణ తేదీనాటికి మొత్తం వారి వారి అభ్యర్థనలు, స్పందనలు వివరణలు ఇవ్వాలని సుప్రీం బెంచ్ ఆదేశాలు జారీచేసింది. ప్రతి చర్య కూడా ప్రజాశ్రేయస్సు కోసం అయి ఉండాలని సుప్రీం తీవ్రస్థాయి వ్యాఖ్యలుచేసింది. మే నెల మొదటి వారానికి కేసు విచారణను వాయిదావేసింది. అంతేకాకుండా సుప్రీంకోర్టు నిందితులకు ఈకేసులో రెమిషన్ మంజూరుచేయడంపై సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్లను ఏకమొత్తంగా విచారణచేయాలనినిర్ణయించింది. మే ఒకటవ తేదీనాటికి కేంద్ర ప్రభుత్వం, గుజరాత్‌ప్రభుత్వాలు స్పందన ఇవ్వాలని ఆదేశించింది. అంతేకాకుండా కేంద్రం ఈ అంశానికి సంబంధించి ఒక రివ్యూపిటిషన్ దాఖలుచేసేదీ లేనిదీ కూడా తెలియజేయాలని సూచించింది. మార్చి 27వ తేదీ జారీచేసిన ఉత్తర్వులతోపాటు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 11 మంది నిందితులకు రిమిషన్ మంజూరు చేయడంపై స్పందించాలని ఆదేశించింది. సర్వోన్నత న్యాయస్థానం తదుపరి విచారణను మే 2వ తేదీకి వాయిదా వేసింది. కేసు అత్యంత తీవ్రమైనది అయినప్పటికీ గుజరాత్‌ప్రభుత్వం విచక్షణ లేకుండా 11 మంది నిందితులను ముందుగానే విడుదలచేయడంపై సుప్రీం మండిపడింది. బిల్కిస్‌బానో తరపు న్యాయవాది శోభ గుప్తా బానో తరపున పిటిషన్ దాఖలుచేస్తూ నిందితులకు రిమిషన్ దాఖలుచేయడంపై సవాల్‌చేసారు. గత ఏడాది డిసెంబరులోనే బానో పిటిషన్ దాఖలుకాగా ప్రస్తుతం విచారణ త్వరిత గతిన పూర్తిచేయాలని సుప్రీం నిర్ణయించింది. 2002 మార్చి గోధ్రా అల్లర్ల అనంతరం బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారంచేయడంతోపాటు ఆమె కుటుంబంలోని 14 మంది సభ్యులను హత్యచేసారు. వారిలో ఆమెమూడేళ్ల కుమార్తెకూడా ఉంది. అత్యాచారంచేసే నాటికి ఆమె ఐదునెలల గర్భవతి అని తేలింది. వదోదరలో జరిగిన ఈ సంఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. సుప్రీంకోర్టు గత డిసెంబరు 13వ తేదీ మూడుపేజీల ఉత్తర్వులు జారీచేస్తూ ఆమె రివ్యూపిటిషన్‌ను డిస్మిస్‌చేసింది. రాష్ట్ర కోర్టుఇచ్చిన తీర్పులపై వచ్చిన రివ్యూ పిటిషన్‌ను విచారణచేస్తున్నందున ప్రత్యేక విచారణ అవసరం లేదని తేల్చింది. అంతేకాకుండా బిల్కిస్‌బానో చేసిన ఓపెన్‌కోర్టు విచారణ అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు తిరస్కరించింది. గుజరాత్‌ప్రభుత్వం 11 మంది నిందితులను విడుదలచేసింది. 11 మందికి జీవితఖైదు విధించిన వీరిని ప్రభుత్వం విడుదలచేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అయ్యాయి. గుజరాత్‌లోని రిమిషన్ విధానంలో ఉన్న నిబంధనలకు లోబడి వీరిని విడుదలచేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 2008లో ఆనాటికి ఉన్న ప్రభుత్వ రిమిషన్ నిబంధనలకు అనుగుణంగానే వీరిని విడుదలచేసామని గుజరాత్‌ప్రభుత్వం వెల్లడించింది.

# ఇసుక మాఫియా అరాచకం

## మహిళా ఆఫీసర్‌పై విచక్షణారహితంగా దాడి

**పాట్నా, ఏప్రిల్ 18:** బీహార్‌లో ఇసుక మాఫియా ముఠా బరి తెగించింది. సోదాలకు వెళ్లిన మహిళా ఇన్స్‌పెక్టర్ సహా మైనింగ్ అధికారులపై ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారు విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. రాళ్లు, కర్రలతో దాడి చేశారు.



ఇందుకు సంబంధించిన విడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ ఘటన బీహార్‌లోని పాట్నా జిల్లా బిహ్టాలో జరిగింది. ఇసుక మాఫియా లారీలలో ఓవర్ లోడింగ్ చేస్తున్నారని అధికారులకు సమాచారం అందించింది. వెంటనే పాట్నా జిల్లా మైనింగ్ విభాగం ప్రధానాధికారి కుమార్ గౌరవ్, ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి రంగంలోకి దిగారు. పోలీసుల అండతో తనిఖీలు చేపట్టారు. రోడ్డుపక్కన లారీలు ఆపి సోదాలు చేస్తుండగా, ఇసుక మాఫియా సభ్యులు అక్కడకు పెద్దసంఖ్యలో చేరుకున్నారు. రాళ్లు, కర్రలతో మైనింగ్ ఆఫీసర్లు, పోలీసులపై దాడికి దిగారు. ప్రాణ భయంతో పోలీసులు సహా ఇతర అధికారులంతా పరుగులు తీశారు. ఈ ఘటనలో కుమార్ గౌరవ్‌తో పాటు మహిళా మైనింగ్ ఇన్స్‌పెక్టర్లు ఆమ్యా, ఫర్హీన్, మరికొందరు గాయపడ్డారు. ఈ ఘటన సమాచారం అందిన తర్వాత పోలీసు ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. మైనింగ్ ఆఫీసర్లపై దాడి చేసిన కేసులో 44 మందిని పోలీసులు అరెస్టు చేసి, 3 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. 50 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని అరెస్టులు జరుగుతాయి. ఈ ఘటన వెనుక ఉన్న మాస్టర్ మైండ్‌ను పోలీసులు త్వరలోనే అరెస్ట్ చేస్తారు అని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాజీవ్ మిశ్రా చెప్పారు. కాగా ఈ ఘటనపై బీహార్ ప్రభుత్వం దృష్టిసారించింది. దాడికి పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సిఎం నితీశ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఆర్జేడీ నేత శివానంద్ తివారీ తెలిపారు.

# దండకారణ్యంలో కాల్పుల మోత.. మావోయిస్టు మృతి

**ఛత్తీస్‌గఢ్, ఏప్రిల్ 18:** ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో మరోసారి ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్‌లోని అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా సిబ్బందితో జరిగిన కాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఎన్‌కౌంటర్ తర్వాత ఇద్దరు మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నామని, అందులో ఒకరు గాయపడినట్లు వెల్లడించారు. రాయ్‌పూర్‌కు 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న నైమెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కచ్లవారి గ్రామ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఉదయం 8 గంటలకు జిల్లా రిజర్వ్ గార్డ్ బృందం సెర్చింగ్ ఆపరేషన్‌లో ఉన్నప్పుడు ఎదురుకాల్పులు జరిగాయని బీజాపూర్ పోలీసు సూపరింటెండెంట్ ఆంజనేయ వర్ష్నే తెలిపారు. ఎదురుకాల్పుల తర్వాత ఘటనా స్థలం నుంచి ఒక మావోయిస్టు మృతదేహాన్ని భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు మావోయిస్టులను అదుపులోకి తీసుకోగా, వారిలో ఒకరు గాయాలపాలైనట్లు పోలీసులు చెప్పారు. గాయపడిన మావోయిస్టును ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు.

# ప్రపంచదేశాల్లో 68.57 కోట్లకుచేరిన వైరస్ బాధితులు

## 68.43 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, ఏప్రిల్ 18:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న చిన్నదేశాల్లో అయితే పలురకాల వేరియంట్లు వెల్లువలా పుట్టుకొస్తుండటంతో మరింత ఆందోళన ఎదురవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 68.57 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.43 లక్షలమందిచనిపోయారు. మరో 39,485 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 24.83 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 20.35 లక్షలమంది చనిపోయారు. మరో 6408 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.41 కోట్లకుపైగా నమోదు కాగా మరో 21.67 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.60 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.25 లక్షలమంది చనిపోయారు. మరో 6760 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.79 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 21.60 కోట్లకుపైగా నమోదుకాగా 15.42 లక్షలమరణాలు సంభవించాయి. మరో 15,532 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.02 కోట్లవరకూ ఉంటే మరో 1.42 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84 కోట్ల మందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.53 లక్షల మంది చనిపోయారు. 10,166 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు.

# కర్నాల్ రైస్‌మిల్లు కూలి నలుగురు మృతి

## 20 మంది తీవ్రగాయాలు

**కర్నాల్(హర్యానా) ఏప్రిల్ 18:** హర్యానాలోని కర్నాల్‌ప్రాంతంలో ఒక రైస్‌మిల్లు కుప్పకూలిపోవడంతో నలుగురు వలసకార్మికులు చనిపోయారు. వీరంతా బీహార్‌నుంచి వచ్చినవారేనని తేలింది. మరో 20 మంది తీవ్ర గాయాలపాలయి ఆసుపత్రుల్లో చేరారు. హర్యానాల్లో కర్నాల్‌జిల్లాలోని తారోరి ప్రాంతంలోని మూడంతస్తుల రైస్‌మిల్ ఒక్కసారిగా మంగళవారం తెల్లవారుఝామున కూలిపోయింది. సుమారు 150 మంది కార్మికులు ఈభవనంలో ఉంటున్నారు. తెల్లవారుఝామును మూడు గంటలప్రాంతంలో ఈప్రమాదం సంభవించింది. కర్నాల్‌ఎస్‌పి మాట్లాడుతూ ఈ ప్రమాదంలో నలుగురుబీహార్ కార్మికులుచనిపోయారని, 20 మందికిపైగా గాయపడినట్లు ఎస్‌పి శశాంక్‌కుమార్ తెలిపారు. కర్నాల్ డిప్యూటి కమిషనర్ అనిష్‌యాదవ్‌మాట్లాడుతూ అందరూ ఒకే భవనంలో నివసిస్తున్నట్లు తెలిపారు. మొత్తంగా ఈ ప్రమాదంలో 24 మంది తీవ్రగాయాలపాలయ్యారు. 150 మంది వరకూ ఈ కట్టడంలో నివసిస్తున్నారు. కొందరు ఈప్రమాదంనుంచి తప్పించుకున్నారు. కిటికీలు బద్దలుకొట్టి కొందరు కిందకు దూకేసారు. ఈ భవన నిర్మాణంలోనే లోపాలున్నాయని, నిర్మాణ పరంగా భద్రత లేదని విచారణకు ఒక కమిటీని నియమించినట్లు ఎస్‌డిఎం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సభ్యులుగా ఉంటారన్నారు. ఈ సంఘటనపై వారే నివేదిక ఇస్తారన్నారు. కమిటీ నివేదిక వచ్చిన తర్వాత చట్టప్ర కారం భవన యజమానిపై చర్యలు ఉంటాయన్నారు. ప్రస్తుతం భవనం శిథిలాలకింద చిక్కుకున్నవారిని బైటకు తీయడంతోపాటు శకలాలను అక్కడినుంచి తొలగిస్తున్నట్లు ఎస్‌డిఎం తెలిపారు.



# కాంగ్రెస్ బలోపేతానికి చర్యలు

## బిజెపికి చెక్ పెట్టేందుకు వ్యూహం

**బెంగళూరు, ఏప్రిల్ 18:** రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకోసం కర్ణాటక ఎన్నికలను ఓ ప్రయోగశాలగా ఉపయోగించుకోవాలని భావిస్తోంది. ఇక్కడ పార్టీకి గెలుపు అవకాశాలు ఎక్కువ ఉన్నాయని పలు సర్వే సంస్థలు నిర్వహించిన సర్వేల్లో తేలడంతో ఇంకాస్త కష్టపడితే అధికారం తమదేనన్న ధీమా పార్టీ నేతల్లో కనిపిస్తోంది. దీంతో సౌత్ ఇండియాలో బిజెపికి చెక్ పెట్టడంతో పాటు రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి బిజెపిని మరింత డిఫెన్స్‌లో పడేయాలని కాంగ్రెస్ యోచిస్తోంది. ఇందుకోసం కర్ణాటకలో అధికార బిజెపిని ఇరుకున పెట్టేలా పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రచారాన్ని ముమ్మరం చేస్తుంటే మరోవైపు పార్టీపరంగా వ్యూహాత్మక నిర్ణయాలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారాయి. సోమవారం రాహుల్ గాంధీ కూడా కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొని కన్నడనాట కీలక హామీలు ఇచ్చిన విషయం విదితమే. తాము ప్రధాని నరేంద్ర మోడీలా తప్పుడు హామీలివ్వబోమని తమపై భరోసా ఉంచాలన్నారు. కాంగ్రెస్‌కు 150 సీట్లను గెలిపించి సంపూర్ణ మెజార్టీ ఇవ్వాలని ఓటర్లను కోరారు. అయితే రాహుల్ ఓ వైపు హామీలు ఇవ్వగా మరోవైపు హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి పాత పెన్షన్ విధానం అమల్లోకి వచ్చిందని ఆ రాష్ట్ర సిఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు తెలిపారు. గత యేడాది జరిగిన ఎన్నికల్లో ఎపిఎస్ అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీని ఇచ్చిందని ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని చెప్పారు. అయితే హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల సమయంలోనూ కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలో ఉన్న రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో హామీలపై కీలక ప్రకటనలు చేసింది. ఆ ప్రకటనలు హిమాచల్‌ప్రదేశ్‌లో పార్టీ గెలుపునకు దోహదపడ్డాయనే చర్చ జరిగింది. తాజాగా కర్ణాటక ఎన్నికల సమయంలోనూ హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ద్వారా తమ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేస్తుందనే విషయాన్ని ప్రజల్లోకి మరింత చేరువ చేయాలనే వ్యూహంతో హస్తం నేతలు ఉన్నట్లు తెలుస్తోంది.

మరోవైపు బిజెపి అసంతృప్తులనే పెద్ద ఎత్తున కాంగ్రెస్ ఆహ్వానిస్తోంది. దీంతో కన్నడనాట కాంగ్రెస్ పార్టీ రాబోయే సార్వత్రిక ఎన్నికల కోసం రాజకీయ ప్రయోగాలు చేస్తోందనే చర్చ జరుగుతోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 7629, మృతులు 7

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,34,859

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7629కేసులు నమోదయ్యాయి. మృతి 7 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,34,859కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,42,474మంది కోలుకోగా 61,233మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,152కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.68 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,56,344కి చేరగా,80,01,778మంది వరకు కోలుకున్నారు.1,48,479మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,70,498కి చేరింది.అందులో 67,79,091మంది కోలుకున్నారు.71,693మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,82,425కి చేరింది.అందులో 40,40,185 మంది కోలుకున్నారు.40,336మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,02,736కి చేరింది.అందులో 35,61,350 మంది కోలుకున్నారు. 38,056 మంది మరణించారు.

# ఆ వార్తలన్నీ నిరాధారమే.. ఎలాంటి చర్చలు జరపలేదు

## ఎన్సీపి నేత మాజీ డిప్యూటి సిఎం అజిత్‌పవార్

**ముంబయి, ఏప్రిల్ 18:** నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ డిప్యూటి సిఎం అజిత్‌పవార్ తాను బిజెపితో కలిసి ప్రభుత్వ ఏర్పాటుచేసేందుకు సిద్ధం వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని ఖండించారు. తన పార్టీలో కొందరు ఎమ్మెల్యేల సాయంతో తాను బిజెపితో జట్టుకట్టి సిఎం పదవిని అధిష్టించనున్నట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని ఆయన ఖండించారు. ఇది పూర్తిగా అవాస్తమని తాను ఇంతవరకూ మా పార్టీ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులతో సమావేశానికి రావాలని ఇప్పటికీ పిలవలేదని ఆయన స్పష్టంచేసారు.

అలాగే బిజెపి మహారాష్ట్ర చీఫ్ చంద్రశేఖర్ బవాన్‌కులే కూడా ఈ ఊహాజనిత వార్తలను ఖండించారు. కాషాయం పార్టీ శిబిరం నిర్వహిస్తున్నట్లు వచ్చిన వార్తలు కూడా నిజంకాదన్నారు. శరద్‌పవార్ ఆధ్వర్యంలోని ఎన్‌సిపి ఇప్పటివరకూ తమతో ఎలాంటి చర్చలుజరపలేదన్నారు. బిజెపితో చేరడం కానీ, లేదా తమతో చర్చలుజరపడం కాని జరిగినట్లుతమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. ఇలాంటి వార్తలుమహావికాస్ ఆగాఢికే నష్టం కలిగిస్తాయన్నారు. అజిత్ పవార్ తమతో ఇప్పటివరకూ ఎలాంటి చర్చలుజరపలేదన్నారు. శివసేన ఉద్ధవ్‌థాకరే విభాగం నాయకుడు రాజ్యసభ ఎంపి సంజయ్‌రౌత్ మాట్లాడుతూ ఇవన్నీ నిరాధారమైన ఆరోపణలన్నారు. అజిత్‌పవార్‌తో తాము మాట్లాడామని, ఇతర ఎన్‌సిపి నేతలతో కూడా మంగళవారం చర్చలుజరిపినట్లు తెలిపారు.



# ఇకపై గ్యాంగ్‌స్టర్లు ఏ ఒక్కరూ ఎవ్వరినీ హెచ్చరించలేరు!

## యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ హెచ్చరిక

**లక్నో, ఏప్రిల్ 18:** యుపి శాంతిభద్రతలపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తొలిసారి గళం విప్పారు. గ్యాంగ్‌స్టర్ రాజకీయనేత ఆతిక్ అహ్మద్ ఆతని సోదరుడు అష్రాఫలు ప్రయాగరాజ్‌లో పోలీస్ కస్టడీలోనే హత్యకు గురయిన సంఘటన తర్వాత యుపి సిఎం యోగి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో గ్యాంగ్‌స్టర్లకు ఇక నూకలు చెల్లాయని కరడు కట్టిన నేరస్తులు ఇకపై వారికి నూకలు చెల్లినట్లే భావించాలన్నారు. ఇపుడు మాఫియా రాష్ట్రంలో ఎవ్వరినీ హెచ్చరించ లేవ న్నారు. యుపికి గతంలో వీరంతా ఒక ముప్పుగా ఉండేవారని ఇపుడు యుపియే వారికి ముప్పు లా తయారయిం దన్నా రు. యుపిలో ఏర్పాటుచేయతలపెట్టిన టెక్స్‌టైల్ పార్కుకు సంబంధించి కేంద్రం, యుపి ప్రభుత్వంమధ్య జరిగిన ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్న యుపి సిఎం యోగి మాట్లాడుతూ ఇన్వెస్టర్లకు పూర్తి భద్రత కల్పిస్తామని, వారి ఆస్తులు, పెట్టుబడులకు పూర్తి రక్షణ ఉంటుందని హామీ ఇచ్చారు. మీ వ్యక్తిగత భద్రతకు కూడా మేం పూచీగా ఉంటామని, మీ సొమ్ములకు భద్రత కల్పిస్తామన్నారు. ఉత్తరప్రదేశ్‌లో 2017నుంచి శాంతిభద్రతలు శరవేగంగా మెరుగుపడుతున్నాయన్నారు. ఇపుడు రాష్ట్రంలో శాంతిభద్రతలు కొనసాగుతున్నాయని, చట్టం పనిచేస్తోందన్నారు. 2017కు ముందు అధ్వాన్నంగా పోలీసులు వారి కస్టడీలో ఉండగానే హత్యచేయడం శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఇకపై రాష్ట్రంలో ఏ ఒక్క గ్యాంగ్‌స్టర్;ఏ ఒక్క నేరగాడు కూడా ఎవ్వరినీ హెచ్చరించలేడని యోగి ప్రకటించారు.



# ఉగ్రదాడుల భయంతోనే పాక్‌లో చైనా వ్యాపార సంస్థల మూసివేత

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 18:** పాకిస్థాన్‌లో చైనా వ్యాపారాలు ప్రమాదంలో పడ్డాయి. అక్కడి ప్రజల్లో చైనా వ్యతిరేకత పెరగడంతో పోలీసులు రక్షణ కల్పించలేని పరిస్థితి నెలకొంది. ఇటీవల కరాచీలో చైనీయులు నిర్వహించే వ్యాపార సంస్థల్లో కొన్నింటిని తాత్కాలికంగా మూసి వేయించారు. ఈ సంస్థలపై ఉగ్రదాడులు జరుగనున్నాయన్న భయంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. నెల క్రితం ఇస్లామాబాద్‌లోని తమ దౌత్య కార్యాలయంలో కొంత భాగాన్ని మూసివేయాలని చైనా నిర్ణయించింది. అంతేగాక పాక్‌లో నివసిస్తున్న చైనీయులకు అప్రమత్తంగా ఉండాలని బీజింగ్ సూచించింది. దాడులపై ముందస్తు నిఘా సమాచారంతోనే ఈ ఆదేశాలు జారీ చేసింది. చైనీయుల భద్రతకు పాక్ అధికారులు తగిన చర్యలు చేపట్టే వరకూ తమ వ్యాపార సంస్థలను మూసివేయాలని చైనా భావిస్తోంది. ప్రస్తుతం మూసివేతకు గురైనవాటిలో చైనా సూపర్ మార్కెట్, సముద్ర ఉత్పత్తుల కంపెనీలాంటివి ఉన్నాయి. ఈ సంస్థలు సింధ్ రాష్ట్ర చట్టాలకు అనుగుణంగా తగిన భద్రతా చర్యలు చేపట్టకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాక్ అధికారులు చెబుతున్నారు. చైనీయుల భద్రత కోసం చర్యలు తీసుకోవాలని బీజింగ్ పలుమార్లు కోరింది.

# అతిక్ సోదరుల ఎన్‌కౌంటర్‌పై 24న విచారణ

## న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** ఉత్తరప్రదేశ్‌లో గ్యాంగ్‌స్టర్‌రాజకీయ నేత ఆతిక్ అహ్మద్ ఆయన సోదరుడు హత్యపై దాఖలయిన పిటిషన్‌ను ఈనెల 24వ తేదీ విచారిస్తామని సుప్రీంకోర్టుప్రకటించింది. అంతేకాకుండా రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో ఈ హత్యకేసును దర్యాప్తుజరిపించాలని ఆతిక్‌తరపు న్యాయవాది పిటిషన్ దాఖలుచేసారు.విశాల్ తివారి దాఖలుచేసిన ఈ పిటిషన్‌పై స్పందించిన సుప్రీంకోర్టు ఈనెల 24వ తేదీ విచారణచేస్తామని ప్రకటించింది. తివారి తన పిటిషన్‌లో స్వతంత్ర నిపుణుల కమిటీని ఏర్పాటుచేయాలని, ఆ కమిటీకూడా రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని ఛైర్మన్‌గా నియమించాలని కోరారు. పోలీస్ కస్టడీలో ఉండగానే ఆతిక్ సోదరులు హత్యకు గురికావడంపై సమగ్ర విచారణజరిపించాలనికోరారు. అంతేకాకుండా మొత్తం ఉత్తర్‌ప్రదేశ్‌లో 2017 నుంచి జరిగిన అన్ని ఎన్‌కౌంటర్లపైనా స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలోని బెంచ్ తివారి అభ్యర్థనను ఈనెల 24వ తేదీ విచారిస్తామని ప్రకటించింది. శాంతిభద్రతల కట్టడిలో ఈతరహా చర్యలు ఎదురుకాకూడదని, ఎవ్వరూ చట్టాలను తమచేతుల్లోకి తీసుకోడానికి వీలులేదని, కేసుల్లో నిందితులు లేదా దోషులుగా ఉన్నవారిని కొందరు వ్యక్తులు హత్యచేయడాన్ని ఆమోదించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సమంజసం కాదన్నారు. నిందితులపై చర్యలు తీసుకునేందుకు చట్టాలున్నాయని విశాల్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇలాంటిచర్యలుప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు వంటివన్నారు. ఇలాంటి సంఘటనలు పోలీస్ రాజ్యాన్ని శాసించడమేనని, చట్టం, న్యాయసూత్రాలను ఉల్లంఘించి వ్యవహరించడమేనని తివారి తన పిటిషన్‌లో వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటివరకూ మొత్తం 183 ఎన్‌కౌంటర్లు జరిగాయని, ఉత్తరప్రదేశ్ స్పెషల్ డిజిపి ఈ విషయం స్వయంగా వెల్లడించారన్నారు. అలాగే బోగస్ ఎన్‌కౌంటర్లపైనా విచారణజరిపించాలని, సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. 2020లో జరిగిన కాన్పూర్ బిక్రు ఎన్‌కౌంటర్‌పైనా విచారణ జరగాలన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో వికాస్ దూబే ఆయన అను యాయులు మొత్తం పోలీస్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని, విచారణ కమిషన్ సాక్ష్యాలను నమోదు చేయాలేదని, అంతేకాకుండా తన విచారణ నివేదికను కూడా అందచేయలేదన్నారు.



కాన్పూర్‌లో వికాస్ దూబేపై చేసిన ఎన్‌కౌంటర్ సమయంలోనే తాను కోర్టునూశ్రయించానని, తిరిగి అదే తరహా ఎన్‌కౌంటర్‌లో అసద్, ఆతిక్‌అఉ హతమయ్యారన్నారు. ప్రైవేటు హంతకులు ఆతిక్ అహ్మద్, ఆదని సోదరుడు అష్రాఫ్‌లు పోలీస్ కస్టడీలో ఉండగానే హతమవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. హంతకులు, నిందితులకు శిక్షలు వేయడం అనేది న్యాయవ్యవస్థ పరిధిలోనిదన్నారు. చట్టానికి ఎవ్వరూ అతీతులు కాదన్నారు. ఇలాంటి బోగస్ ఎన్‌కౌంటర్లు శాంతిభద్రతలు పరిరక్షణలో చట్టవ్యతిరేకవిధానాలు అనుసరించేందుకు దోహదం చేస్తున్నాయని పిటిషనర్ వాదించారు.



# చైనాకు చెక్ పెట్టేందుకు

## అమెరికా నుంచి 400 క్షిపణులు కొననున్న తైవాన్

**తైపీ, ఏప్రిల్ 18:** అమెరికా నుంచి 400 హార్పూన్ క్షిపణులను తైవాన్ కొనుగోలు చేయనుంది. సముద్రంలో నౌకల్ని విధ్వంసం చేయడానికి ఈ క్షిపణులను వినియోగిస్తారు. చైనా ఆక్రమణ నుంచి కాపాడుకోవడానికి వీటిని వినియోగించే అవకాశం ఉన్నదని నిపుణులు చెబుతున్నారు. ఏప్రిల్ 7న 1.17 బిలియన్ డాలర్ల విలువైన క్షిపణుల కాంట్రాక్ట్ దక్కిందని పెంటగాన్(అమెరికా రక్షణశాఖ) ప్రకటించింది. కానీ, ఏ దేశం నుంచి వచ్చిందో మాత్రం వెల్లడించలేదు. తైవాన్ తగినంత స్వీయ రక్షణ సామర్థ్యం కలిగి ఉండేందుకు ఎల్లప్పుడూ సహకరిస్తామని అమెరికా సైనిక ఆధునీకరణలో భాగంగా ఉపరితలం నుంచి ప్రయోగించే నౌక విధ్వంసక క్షిపణులను కొనుగోలు చేయాలని యోచిస్తున్నట్లు తైవాన్ రక్షణశాఖ 2020లో తెలిపింది. క్షిపణుల కొనుగోలు ఒప్పందం ప్రకారం కొనసాగుతుందని తైవాన్ రక్షణశాఖ ప్రతినిధి సన్‌లీఫ్యాంగ్ తెలిపారు. తైవాన్ ఇప్పటివరకూ నౌకలపై నుంచి ప్రయోగించే వెర్షన్‌ని కలిగి ఉంది. తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్ ఇంగ్ వెన్‌కు అమెరికా స్పీకర్ కెవిన్ మెకార్తీ కాలిఫోర్నియాలో ఇటీవల ఆతిథ్యమిచ్చారు. చైనా నుంచి ముప్పు పొంచి ఉన్నందున ఆయుధాలను త్వరగా సరఫరా చేయాలని ఆ సందర్భంగా అమెరికాకు ఆమె విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే కాన్వాయ్‌పై మావోల దాడి

**నయారాయ్‌పూర్, ఏప్రిల్ 18:** ఛత్తీస్‌ఘర్‌లోని కాంగ్రెస్‌ఎమ్మెల్యే కాన్వాయ్‌పై బీజాపూర్‌ప్రాంతంలో మావోయిస్టులు దాడిచేసారు. అయితే మావోలు జరిపిన కాల్పుల్లో ఏ ఒక్కరూ గాయపడలేదు. దాడినుంచి చాకచక్యంగా తప్పించుకోగలిగారనిపోలీసులు వెల్లడించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే విక్రమ్ మండవి పంచాయత్ సభ్యుడు పార్వతి కశ్యప్‌తోకలిసి కాన్వాయ్‌లో వెళుతుండగా మావోయిస్టులు ఈ దాడిచేసారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ

సంఖ్య:1224/2023-24, **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు** తేదీ:11.04.2023

శ్రీకాకుళం జిల్లాలో 1 పనికి అంచనా విలువ: రూ.34.88 లక్షలు అర్హత గల గుత్తేదారుల నుండి టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్ లభించు తేదీ:18.04.2023, ఉ.11గం. నుండి 25.04.2023, సా.4 గం.వరకు. వివరాలను www.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్: 9100120607.

సం/-.కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పా.శాఖ, డివిజన్ కార్యాలయము, శ్రీకాకుళం.

DIPR.No.9195/CL/Advt/1/1/2022-23 తేదీ: 18.04.2023

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
LENIN CENTRE, GOVERNORPET, VIJAYAWADA-520002(A.P.)

E Procurement Tender Notice
Tender cum-Reverse Auctioning or Reverse Tendering

NIT No.01/CE/ MAU61-US10HB(OTH)/31/2023-HB Dated: 15.04.2023

Name of Work: "Providing skywalk bridge between the existng High Court building (Interim Judicial Complex) and new building (14 Court Halls building) at AP High Court, Nelapadu" - Estimate Amount: Rs. 210.00 Lakhs.

The bid can be downloaded on AP e-procurement portal from 20.04.2023 to 04.05.2023 up to 14.00 Hrs. Due date for submission of Bid 04.05.2023 up to 15.00 Hrs, Technical bid opening 04.05.2023 @16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

Sd/- Commissioner, APCRDA,Vijayawada.

# 'ఓజీ' సెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన పవర్‌స్టార్

## ముంబైలో ప్రారంభం: ఈనెలాఖరుదాకా షూటింగ్

పవన్‌కళ్యాణ్ హీరోగా ప్రతిభగల యువ దర్శకుడు సుజీత్ దర్శకత్వంలో భారీ యాక్షన్ డ్రామాను డివివి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రముఖ నిర్మాత డివివి దానయ్య నిర్మిస్తున్నారు. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈచిత్రం ఓజీ (ఒరిజినల్ గ్యాంగ్ స్టర్)గా ప్రాచుర్యం పొందింది.. జనవరి 30న పలువురు సినీ ప్రముఖుల సమ క్షంలో ఈచిత్రం పూజా కార్య క్రమాలతో ప్రారంభమైన సంగతి





విదితమే.. అప్పటి నుంచి అభిమానుల్లో, సినీ ప్రియుల్లో ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమా షూటింగ్‌లో పవన్ ఎప్పుడెప్పుడు పాల్గొంటారా అని అభిమానులు, ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.. ఆరోజురానే వచ్చింది..ఓజీ సెట్స్ లో పవన్‌కల్యాణ్ అడుగుపెట్టారు. తాజాగా ముంబై చిత్రీకరణ ప్రారంభమైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ కొన్ని ఫొటోలను విడుదల చేశారు.. ఇందులో బ్లాక్ హూడీ ధరించి, కళ్లద్దాలతో పవన్ చాలా స్టైల్‌గా కన్పిస్తున్నారు..ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సన్నివేశాలతోపాటు పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. రవి.కెచంద్రన్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.. థమన్ సంగీతం అందిస్తున్నారు.

# 'హాంట్ ఫర్ పుష్ప' కాన్సెప్ట్ వీడియో

పాన్‌ఇండియా స్టార్ అల్లు అర్జున్ హీరోగా డైరెక్టర్ సు కుమార్ తెరకెక్కించిన చిత్రం పుష్ప.. ఈ సినిమా రికార్డులను గురించి కలెక్షన్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సి న పనిలేదు.. పుష్ప సినిమా ప్రపంచ వ్యాప్తం గా ప్రేక్షకులపై చూపిం చిన ఇంపాక్ట్ అంతా ఇంతా కాదు.. పుష్పరాజ్ అనే క్యారెక్టర్‌ను అద్భుతంగా డిజైన్ చేసిన ప్రపంచ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించారు దర్శకుడు సుకుమార్.. ఈచిత్రాన్నిమైత్రీ మూవీమేకర్‌స ఇన్ అసోసియేట్ విత్ సుకుమార్ రైటింగ్స్



బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా పుష్ప ది రూల్ చిత్రం యొక్క హాంట్ ఫర్ పుష్ప అనే కాన్సెప్ట్ వీడియోను రిలీజ్ చేశారు. 3 నిముషాల 17 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియో గూస్‌బమ్స్ తెప్పించి సినిమాపై అంచనాలను పెంచేసింది.. ఇపుడు 100 మిలియన్స్ పైగా వ్యూస్ సాధించింది.. 3.3 మిలియన్ లైక్స్‌తో ఒక అరుదైన రికార్డును సృష్టించింది.. పుష్ప తరహాలోనే పుష్పను మించి పుష్ప ది రూల్ ప్రకంపనలు సృష్టించనుంది.

# యుఎస్ బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లు



మాస్ మహారాజా రవితేజ 'ధమాకా', 'వాల్తేరు వీరయ్య' చిత్రాలతో బ్యాక్‌టు బ్యాక్ హిట్ చిత్రా లను అందుకున్నారు. ఇపుడు యాక్షన్ థ్రిల్లర్ రావణాసురతో థియేటర్లలోకి వచ్చారు.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రానికి శ్రీకాంత్ విస్సా కథను అందించారు. ఈచిత్రంలో రవితేజ నెగటివ్ షేడ్స్ లో కూడ బాగా నటించారు. ఇప్పటి వరకు , ఈ చిత్రం యుఎస్ ప్రాంతంలో 164 డాలర్లు వసూలు చేసింది.. ప్రీమియర్లు, మొదటి రోజుతో 117 కే డాలర్లు కలెక్ట్ చేసిన తర్వాత ఈచిత్రం మొదటి శనివారం లెక్కకు 47కే డాలర్లు వసూలు చేయటం జరిగింది. అక్కినేని హీరో సుశాంత్ కీలకపాత్రలో నటించిన సంగతి తెలిసిందే. హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, శ్రీరామ్, అను ఇమ్మా న్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్ష నగర్కార్., పూజిత పొన్నాడ , రావు రమేష్, మురళీ శర్మ , సంపత్‌రాజ్ నటించారు. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్‌వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ ఈచిత్రాన్ని




# 'రామబాణం' ట్రైలర్ రిలీజ్ డేట్



గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ రామబాణం... పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత.. ఈచిత్రంలో గోపీ చంద్ సరసన డింపుల్ హయతి నటిస్తోంది.. ఇప్ప టికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్‌న ప్రకటించారు.. ఏప్రిల్ 20న రాజమండ్రిలో జరిగే కార్యక్రమంలో గ్రాండ్ గా విడుదల చేయనున్నారు.. ఈ సందర్భంగా పోస్టర్‌ను విడుదల చేశారు.. మిక్కీ జే మేయర్ సంగీతం అంది స్తున్నారు. మే 5న ఈచిత్రం భారీస్థాయిలో విడుదల కానుంది.

**గోపీచంద్, డింపుల్ హాయతి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం రామబాణం.. శ్రీవాస్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల సంయుక్తగా భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. మే 5న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ఈచిత్రంలో కీలకపాత్రలో నటించిన ప్రముఖ నటి ఖుష్బూ మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు...**

# బాలకృష్ణగారితో సినిమా చేయాలని ఉంది:



**సినిమాలో మీ పాత్ర గురించి చెప్పండి?**

ఈసినిమా ప్రధానంగా కుటుంబ సంబంధాల గురించి ఉంటుంది.. మనం ఎంత డబ్బు సంపాదించినా, ఉన్నత స్థాయికి చేరినా..కుటుంబ బంధం అనేది చాలా ముఖ్యం.. అలాంటి కథతో ఈ చిత్రం రూపొం దింది.. అందుకే రామ బాణం నాకు ఇంత దగ్గరైంది.. ఇందులో నాపాత్ర మనం మరిచిపోతున్న సంప్రదా యాలు, ఆచార వ్యవహారాలు గుర్తు చేసేలా ఉంటుంది. ప్రస్తుతం మనం తింటున్న ఫాస్ట్‌ఫుడ్ వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి.. సంప్రదాయ ఆహారం తెలిపేలా నా పాత్ర ఉంటుంది.. నాపాత్ర పేరు భువనేశ్వరి.. ఆ పాత్రను దర్శకులు మలిచిన తీరు చాలా బాగుంది.

**తమిళ్‌లో వచ్చినంత పేరు తెలుగులో రాకపోవటానికి కారణం?**

మొదట్లో తెలుగు సినీ పరిశ్రమ కూడ చెన్నైలోనే ఉండుది.. కానీ తెలుగు పరిశ్రమ ఇక్కడికి తరలి వచ్చాక నేను నా కుటుంబం కోసం అక్కడే ఉండిపోయాను.. తమిళంలో ఎక్కువ అవకాశాలు వచ్చాయి.. డేట్స్ సర్దుబాటు గాక తెలుగులో చంటి వంటి సినిమాలను వదులుకోవాల్సి వచ్చింది.. ఆ విషయంలో ఇప్పటికీ కొంచెం బాధ ఉంది.

**గోపీచంద్, జగపతిబాబుతో కలిసి నటించటం ఎలా ఉంది?**

గోపీచంద్‌తో కలిసి మొదటిసారి నటించాను.. సెట్స్‌లో ఆయన చాలా సైలెంట్‌గా ఉంటారు. ఆయన పనేదో ఆయన చేసుకుని వెళ్లిపోతుంటారు.. కారవాన్‌లో కంటే ఎక్కువగా లొకేషన్‌లో కుర్చీలోకూర్చోవటానికి ఇష్టపడతారు.. ఆయన ప్రతి విషయాన్ని గమనిస్తూ ఉంటారు. జగపతిబాబు గారంటే ఆయన నటుడు కాకముందు నుంచే తెలుసు.. బాలనటిగా వారి బ్యానర్ జగపతి ఆర్ట్స్‌లో రెండు సినిమాలు చేశాను.. ఆయన మంచి మనసున్న వ్యక్తి.. నేను చౌ మామ అని పిలుస్తాను.

**ఈ సినిమాలో సందేశం ఉంటుందా?**

ఈ సినిమాలలో చాలా మంచి సందేశం ఉంటుంది. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా కుటుంబమంతా కలిసి ఉండాలని, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఈసినిమా చెబుతుంది.

**ఎలాంటి పాత్రలు, సినిమాలు ఎంచుకుంటున్నారు?**

మంచి సినిమాలు చేయాలనే ఆలోచనతో పాత్రలు ఎంచుకుంటున్నాను.. గ్లామర్ రోల్స్ చేశాం.. డ్యాన్సులు చేశాం... అవన్నీ అయిపోయాయి... ప్రేక్షకులు సినిమా చూసే కోణం కూడ మారింది.. ఎలాంటి పాత్రలు చేస్తున్నారని చూస్తున్నారు.. ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించుకునే పాత్రలు పోషించాలి.. అలాంటి పాత్రనే రామబాణంలో చేశాను. అజ్ఞాతవాసిలో మంచి పాత్ర చేశాను.. కానీ నన్ను, పవన్ కల్యాణ్ తల్లిగా ప్రేక్షకులకు అంగీకరించలేదని అనుకుంటాను.. ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది.. వారిసులో బలమైన పాత్ర చేశాను.

**ఫలానా పాత్ర చేయలేకపోయా..అని ఎపుడైనా అనుకున్నారా?**

అమితాబ్‌బచ్చన్‌గారితో కలిసి చీనీ కంలో టబు చేసింది.. ఆ చాన్స్ టబు కొట్టేసినందుకు ఫీల య్యాను. ఎందుకంటే నేను అమితాబ్ గారికి చాలా పెద్దఫ్యాన్‌ని.. నా బెడ్‌రూమ్‌లో ఆయన పోస్టర్లు కూడ ఉంటాయి.. అమితాబ్‌గారితో చైల్డ్ ఆర్టిస్టుగా చేశాను. కానీ ఆయనకు జోడీగా చేయలేదనే బాధ ఉంది.

**తెలుగులో ఇంకా ఎవరితో సినిమాలు చేయాలని ఉంది?**

ఇప్పటిదాకా బాలకృష్ణగారితో సినిమా చేయలేదు. ఆయనతో సినిమా చేయాలని ఉంది.

# 100 రోజుల వేడుకలకు సన్నాహాలు

గాడ్ ఆఫ్ మాసస్ నటసింహ నందమూరి బాలకృష్ణ బ్లాక్‌బస్టర్ దర్శకుడు గోపీచంద్ మలినేని మాసీయస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వీరసింహారెడ్డి'..సంక్రాంతి కానుకగా విడుదలైన ఈచిత్రం వీరమాస్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని,



వై.రవిశంకర్ భారీగా నిర్మించారు.. బాలకృష్ణ కెరీర్‌లోనే హయ్యస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. అన్నివర్గాల ప్రేక్షకులను అలరించిన ఈచిత్రానికి 100 రోజులు పూర్తి కావస్తోంది.. 8 కేంద్రాల్లో విజయవంతంగా వందరోజులను పూర్తిచేసుకోనుంది.. ఏప్రిల్ 23న వీరసింహారెడ్డి వీర మాస్ బ్లాక్‌బస్టర్ 100 డేస్ సెలబ్రేషన్స్ ఈవెంట్‌న గ్రాండ్‌గా నిర్వహించనున్నట్టు మేకర్స్ తెలిపారు. యూనిట్ మొత్తం హాజరుకానుంది..



న్యూఈవెంట్ పిక్: 'యంగ్‌టైగర్' ఎన్టీఆర్ 30వ చిత్రం షూటింగ్ సెట్‌లో జాయిన్ అయిన బాలీవుడ్ ప్రముఖ నటుడు సైఫ్ ఆలీఖాన్

# ప్రేక్షకులకు థాంక్స్: విశ్వక్‌సేన్

ప్రముఖ ఓటిటి 'ఆహా'లో ఏప్రిల్ 14 నంచి విశ్వక్‌సేన్ నటించిన సూపర్‌హిట్ మూవీ 'దాస్ కా ధమక్కీ' స్ట్రీమింగ్ అవుతోంది..వైవిధ్యమైన కథాంశంతో పాటు తనదైన నటనతో విశ్వక్‌సేన్ యూత్‌లో, ఫ్యామిలీ ఆడియెన్స్‌లో మంచి క్రేజ్ ఉంది.. హీరోగా నటిస్తూనే ఈసినిమాకు ఆయన దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్స్ సినిమాస్ బ్యానర్లపై



విశ్వక్‌సేన్,కరాటే రాజునిర్మించారు. ఓటిటిలో రిలీజ్‌కు మంచి స్పందన వస్తోంది.. ఈ సందర్భంగా విశ్వక్‌సేన్, నివేదా పేతురాజ్ మీడియాతో మాట్లాడారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఆహాకు థాంక్స్ అన్నారు. ఈచిత్రాన్ని బాగా ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. ఐపిఎల్ నడుస్తున్నప్పటికీ ఆడియెన్‌స ఈ చిత్రాన్ని చక్కగాచూస్తున్నారని అన్నారు. వచ్చేఏడాది సీక్వెల్ ప్లాన్ చేస్తున్నామని అన్నారు. ఇపుడు గామి సినిమా చేస్తున్నానని, అలాగే డిసెంబర్‌లోగా మూడు సినిమాలు చేయటానికి రెడీ అవుతున్నానని అన్నారు. సీక్వెల్‌లో కంటిన్యూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో కంటెంట్ హెడ్ వాసు, నివేదా పేతురాజ్ మాట్లాడారు.

# దుబాయ్‌లో 'తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం ప్రారంభం

తెలంగాణ ప్రభుత్వం సహకారంతో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో టిఎఫ్‌సిసి నంది అవార్డ్సు సౌత్ ఇండియా 2023 వేడుకలను దుబాయ్‌లో ఘనంగా నిర్వహిం చేందుకు డాక్టర్ ప్రతాని రామకృష్ణగౌడ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం దుబాయ్‌లో కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఉత్తమ్ చంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నంది



అవార్డుల వేడుకలకు రావాల్సిందిగా ఆహ్వానించారు.. ఉత్తమ్‌చంద్ ఈ వేడుకలు సక్సెస్ కావాలని ఆకాంక్షించారు.. తమవంతు సహకారం అందిస్తామన్నారు. కాగా మంగళవారం దుబాయ్‌లో తెలం గాణ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయాన్నిప్రారంభించారు.. బుర్జ్ ఖలీపా చెంతన ఉన్న లేవ్ వ్యూ బిల్డింగ్‌లోని 19వ అంతస్తులో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు సంస్థ చైర్మన్ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, దుబాయ్‌లో చాలా మంది తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీకి సంబంధించిన టెక్నీషియన్లు ఉన్నారన్నారు.. వారందరి కోరిక మేరకు చాంబర్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. దుబాయ్ చాంబర్ ఇన్‌చార్జిలుగా రవికుమార్ సింగిరి, ప్రకాష్ నాగ్ బాధ్యతలు స్వీకరించారు.. ప్రకాష్‌నాగ్ టి.మా ఉపాధ్యక్షునిగా ఎన్నుకోబడ్డారు.. త్వరలో దుబాయ్ లో టిఎఫ్‌సిసి నంది అవార్డుల వేడుక భారీస్థాయిలో నిర్వహించబోతున్నామన్నారు.. ఈ బాధ్యతలను వీరిద్దరూ తీసుకున్నారు..

## నేడు మూలపేట పోర్టు నిర్మాణానికి సిఎం శంకుస్థాపన





శ్రీకాకుళం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

మూలపేట పోర్టు నిర్మాణానికి బుధవారం సిఎం జగన్ శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపిన మంత్రి సీదిరి అప్పలరాజు, ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి. బుధవారం ఉదయం 9.20కి ప్రత్యేక విమానంలో విమానాశ్రయానికి చేరుకుంటారు. 9.30కు హెలికాప్టర్‌లో బయలుదేరి శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట గ్రామానికి చేరుకుని పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. ప్రజలెవ్వరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా సన్నాహాలు చేస్తున్నట్లు ఎపి మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి తెలిపారు.

## న్యాయవాదులు విధులు బహిష్కరణ



ఆమదాలవలస, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

దేశం, రాష్ట్రంలో న్యాయవాదులపై పెడుతున్న తప్పుడు కేసులు, ఇటీవల జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆమదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మిభాయ్ అన్నారు. మంగళవారం అత్యవసర సమావేశమై న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఇక నుంచి అయినా న్యాయవాదులపై దాడులు ఆపాలని కాకపోతే ప్రభుత్వంపై పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సాదు ధనుంజయరావు, గురుగుబెల్లి ప్రభాకరరావు, బూరెల్ల సీతారాం, కింతలి త్రినాధరావు, తమ్మినేని అన్నమనాయుడు, డోల రమణమూర్తి, వి.రాజేశ్వరరావు, కె.వి.రమణమూర్తి, వి.రాజేశ్వరరావు, కె.వి.రమణమూర్తి, అల్లాడ విజయ్‌కుమార్, బొడ్డేపల్లి మోహనరావు, హనుమంతు అచ్చంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పోస్టుల భర్తీ



ఆమదాలవలస, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

ఆమదాలవలస నియోజకవర్గంలో వివిధ మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్లు, సహాయకుల పోస్టులను భర్తీ చేసే ప్రక్రియను ఐసిడిఎస్ అధికారులు చేపట్టారు. నియామకం పొందిన వారికి స్పీకర్ తమ్మినేని సీతారాం మంగళవారం నియామకపత్రాలు అందజేశారు. పొందూరు మండలం తోలపి గ్రామం నుంచి పూజారి లత, ఆమదాలవలస మండలం చీమలవలస గ్రామం నుంచి కంచరాపు లత, ఆమదాలవలస మున్సిపాలిటీ కృష్ణాపురం గ్రామం నుంచి బి.ఝాన్సీ రాణి, అంగన్వాడీ సహాయకులుగా సరుబుజ్జిలి మండలం తురకపేట గ్రామం నుంచి టి.తులసిభాయ్, అంగన్వాడీ అధ్యాపకురాలిగా పోస్టులను భర్తీ చేశారు. ఈసందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతోపాటు వారి ఆరోగ్యాలకు అండదండలు అందించేలా చూడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆలోచనలు, లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని, మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా సభాపతి కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిసుధాకర్, సిడిపిఓ బొడ్డేపల్లి బాలామణి, సరుబుజ్జిలి జెడ్పీటిసి సురవరపు నాగేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, దుంపల శ్యామలరావు, డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, పొందూరు మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్‌కుమార్, సరుబుజ్జిలి మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ బెవర మల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు తదితర వైఎస్సార్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూలపేటలో సీఎం కాన్వాయ్ ట్రైల్ రన్



సంతబొమ్మాళి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

మూలపేటలో పోర్టు శంకుస్థాపనకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బుధవారం రానున్న నేపథ్యంలో ఎస్‌పి రాధిక ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్యమంత్రి కాన్వాయ్‌కి పోలీసులు ట్రైల్ రన్ నిర్వహించారు. పోర్టు శంకుస్థాపన, గంగమ్మతల్లి పూజ అనంతరం కారులో హెలిప్యాడ్‌కి వచ్చే ముఖ్యమంత్రికి రోప్ పార్టీ భద్రతతో కాన్వాయ్‌కి ట్రైల్ రన్ నిర్వహించారు. అలాగే నౌపడ సభా ప్రాంగణంలో హెలిప్యాడ్ వరకు కూడా ఎస్పీ ఆధ్వర్యంలో ట్రయల్‌రన్ చేశారు. మూలపేట, నౌపడ హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ దిగి ట్రయల్ నిర్వహిచారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాట్కర్, జాయింట్ కలెక్టర్, నవీన్‌కుమార్, టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన స్థలాన్ని, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. అలాగే అధికారులకు కొన్ని సూచనలు చేశారు. పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మంగళవారం శంకుస్థాపన స్థలాన్ని, హెలిప్యాడ్ స్థలాన్ని భద్రత ఏర్పాట్లును పరిశీలించారు. ఆ తర్వాత నౌపడ చేరుకుని సభా ప్రాంగణ ఏర్పాట్లును పరిశీలించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్యన్నారాయణ నౌపడ సభా వేదికపై జిల్లా కలెక్టర్ శ్రీకేష్‌బి లాటకర్, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాసు, మారిటైం బోర్డు చైర్మన్ ప్రవీన్‌కుమార్, వైకాపా నాయకులు తదితరులతో ఏర్పాట్లుపై సమీక్ష నిర్వహించారు.

## ఇచ్ఛాపురంలో వైకాపా గెలుపు తప్పదు



కంచిలి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

ఇచ్ఛాపురంలో 2024 ఎన్నికల్లో వైసీపీ గెలుపు తప్పదని వైకాపా ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మంగళవారం కంచిలి మండలం గొల్లపుట్టుగ గ్రామంలో ఆయనకు ఘనంగా సన్మానించారు. ఇటీవల నర్తు రామారావుకు ఎమ్మెల్సీ దక్కడంతో గొల్లపుట్టుగ యాదవ సామాజికవర్గమంతా దుశ్శాలువ,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వైఎస్సార్ పార్టీ ఇచ్ఛాపురంలో బలం పుంజుకుందని వైసీపీ గెలుపు తథ్యమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్టీ కోసం కష్టపడిన తనకు గుర్తింపునిచ్చారని అన్నారు. మరలా జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు తన వంతు సహాయం చేస్తున్నానని అన్నారు. ప్రతిరోజు ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఏదో గ్రామంలో పార్టీ కోసం పర్యటిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కృష్ణమూర్తి పార్టీకి తీరని లోటు



కంచిలి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

పులి కృష్ణ మృతి పార్టీకి తీరని లోటని నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జ్ పిరియా విజయసాయిరాజ్ అన్నారు. మంగళవారం వైఎస్సార్‌పార్టీ నాయకుడు కృష్ణ మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకున్న సాయిరాజ్ ఎంపీపీ దేవదాజురెడ్డితో కలిసి కృష్ణ కుటుంబ సభ్యులను కలిసి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు గమ్మడి రాందాసు, ఆర్‌బికె అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో, వజ్జ మృత్యుంజయం, దుర్గాశి ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుల్లో బాగా రాణించాలి



కంచిలి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

విద్యార్థులు చదువుల్లో బాగా రాణించాలని మండల వైకాపా అధ్యక్షులు వజ్జ మృత్యుంజయం, తెలుగుదేశం పార్టీ మకరాంపురం సర్పంచ్ తమరాల శోభన్‌బాబు అన్నారు. మంగళవారం మకరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో బాగా రాణించి ఉన్నతస్థాయిలో నిలవాలని అప్పుడే చదువుకున్న పాఠశాలలకు, ఉపాధ్యాయులకు గ్రామానికి దేశానికి మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. కార్యక్రమంలో యమున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ సీనియర్ బాల, బాలికల జట్టు ఎంపిక



పాతపట్నం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

జిల్లాస్థాయి షూటింగ్‌బాల్ సీనియర్ బాల బాలికల జట్లను ఎంపిక చేసినట్లు షూటింగ్‌బాల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిమ్మ కృష్ణారావు, మురళీమోహనరావులు తెలిపారు. మండలంలోని పెద్ద సీది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా జట్లను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి 65 మంది క్రీడాకారులు హాజరు కాగా అందులో 12 మంది బాలురు, 12 మంది బాలికలను ఎంపిక చేసినట్లు అధ్యక్షుడు కార్యదర్శి తెలిపారు. ఈ నెల 22, 23 తేదీల్లో అనంతపురంలో జరగనున్న జాతీయ క్రీడల్లో వీరు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి, కార్యదర్శి మధు, పిండి శేఖర్‌బాబు, టి.ఈశ్వరరావు, శాస్త్రి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గొట్టబ్యారేజ్ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలన



హిరమండలం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

మండల కేంద్రమైన హిరమండలం వంశధార రిజర్వాయర్ వద్ద 176.35 కోట్ల రూపాయలతో నిర్మించనున్న హిరమండలం ఎత్తిపోతల పథకంకు శంకుస్థాపన మహోత్సవ ఏర్పాట్లును పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి, వంశధార ఎస్ఈ డోల తిరుమలరావు, వంశధార అధికారులతో కలిసి మంగళవారం మధ్యాహ్నం పరిశీలన చేశారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గొట్టా బ్యారేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేయ నున్న నేపథ్యంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి పర్యవేక్షణ చేశారు. ఎమ్మెల్యే వెంట మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, మండల సచివాలయ కన్వీనర్ అందవరం వెంకట సురేష్, సర్పంచ్ దేవు దల సుందరమ్మ పోలయ్య, ఉపసర్పంచ్ వి.బాలరాజ్, వంగపల్ల చిన్నారావు, సచివాలయ కన్వీనర్‌లు బూర శ్రీనివాస్, గొర్లె సురేష్, లుకాలపు ప్రసాద్, సైలాడ పాపారావు, అల్లు కృష్ణారావు, ఎంపిడిఓ బి.శైలజ, పంచాయతీ ఈఓ ఎ.నర్సింగరావు, మీసాల రామారావు, టి.తవుడు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన సిరిపురం తేజేశ్వరరావు



పాతపట్నం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

పాతపట్నంలోని శ్రీనీలమణి దుర్గ అమ్మవారి ఆవరణలో విద్యావేత్త పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువ ఉన్న నేపథ్యంలో ప్రయాణీకులకు దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ చలివేంద్రంలో స్వచ్ఛమైన త్రాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేశామని, ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, నీలమణి దుర్గ ఆలయ కమిటీ ఈఓ టి.వాసుదేవరావు, సింహాచలం, రామారావు తదితర సిరిపురం మిత్ర బృంద సభ్యులు పాల్గొన్నారు.

## తేనేటీగల పెంపకంపై శిక్షణ



బూర్జ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

మండలంలోని గోపీదేవిపేట సీఎల్ఆర్‌సి భవనంలో ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తేనేటీగల పెంపకంపై శిక్షణ నిర్వహించారు. 90 మంది మహిళలకు జీవనోపాధులు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణ జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన్యం జిల్లా పార్వతీపురం నాబార్డ్ మేనేజర్ నాగార్జున ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో వస్తు విలువ ఆధారిత అభివృద్ధి ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం పెంపొందించడం జరుగుతుందన్నారు. రైతు ఉత్పాదన కంపెనీల ద్వారా మార్కెటింగ్ సదుపాయం కూడా కల్పించడం జరిగిందని తద్వారా అదనపు ఆదాయం పొందే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ డైరెక్టర్ నూక సన్యాసిరావు, సీఈఓ బి.శంకరరావు, మన్యం సహజ కంపెనీ ప్రతినిధులు గణేష్, ఆర్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశాన్ని అప్పుల్లో ముంచిన బిజెపి ప్రభుత్వం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ తన తొమ్మిదేళ్ల పాలనలో దేశాన్ని అప్పుల్లో ముంచిందని సిపిఐ పార్టీ నాయకులు అనపాన షన్ముఖరావు, యడ్ల గోపి అన్నారు. సిపిఐ, సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ప్రచారభేరి కార్యక్రమం మంగళవారం మండలంలోని తులసిపేట దళితవాడలో వారు పాల్గొని మాట్లాడారు. 1947 నుంచి 2014 వరకు 68ఏళ్లలో నెహ్రూ, నంద, లాల్‌బహుదూర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ, చరణ్‌సింగ్, రాజీవ్‌గాంధీ, విపిసింగ్, పి.వి.నర్సింహరావు, వాజ్‌పేయి, దేవ్‌గౌడ, మన్మోహన్‌సింగ్ వంటి 15 మంది ప్రధానమంత్రులు 58లక్షల కోట్ల అప్పులు చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. నరేంద్రమోడీ 2014 నుంచి 2023 వరకు 9 ఏళ్ల పాలనలో సుమారు 90 లక్షల కోట్ల అప్పులు చేశారని దేశ ప్రజలు ఎంతోకష్టపడి సృష్టించిన దేశ సంపదను ఆదానీ, అంబానిల వంటి కార్పోరేట్ సంస్థలకు చౌకగా అమ్మివేసి దేశ ప్రజలకు ద్రోహం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌టిఎస్ మండల నాయకులు చిట్టి సింహాచలం, చిట్టి అప్పన్న, కురయ్య, చిట్టి మల్లమ్మ, పార్వతీ, కొల్లు చిన్నప్పుడు, అసిరయ్య, చిట్టి రేవతి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జిల్లాకు రాక



పలాస, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు (భావనపాడు పోర్టు) నిర్మాణానికి అలాగే నౌపడ వద్ద పోర్టు నిర్వాసిత కాలనీకి శంకుస్థాపన చేస్తారు. దీంతో పాటు ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్‌కు, హిరమండలం వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సిఎం జగన్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న మూలపేట పోర్టు పైలాన్ మరియు సమావేశ ప్రాంగణంను పార్టీ నాయకులతోకలిసి పరిశీలించిన రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియుమత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ మూలపేట పోర్టు శంకుస్థాపనతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్తాపన చేయనున్నారని, ఈ పోర్టు వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తుందని, ఇతర జిల్లాలతో పాటు సమానంగా శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి చెందుతుందని, దీనికి మూల కారణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఆకాంక్షించారు. విశాఖపట్నం పోర్టు తర్వాత ఈ పోర్టుకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. అలాగే సీఎం జగన్ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు పరిశీలించారు.

## ప్రజావ్యతిరేక పాలన



కోటబొమ్మాళి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజావ్యతిరేకపాలన కొనసాగుతుందని తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బోయిన రమేష్, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావులు అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని చిన్నబమ్మిడి, వాంగ్రాడ గ్రామాల్లో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, తర్ర రామకృష్ణలతో పాటు తట్ట సింహాచలం, పైల తవిటయ్య, సిమ్మ నారాయణరావు, గొండు లక్ష్మణరావు, పల్లి రాంబాబు, కొత్తపేట కింజరాపు యువసేన సభ్యులు, స్థానిక సర్పంచ్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బ్రెడ్స్ ఎపిపిఐ వేదవాహిని ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణా కార్యక్రమం




కొత్తూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

బాపూజీ సేవా సంస్థ (బ్రెడ్స్) ఆధ్వర్యంలో అజీమ్ ప్రేమ్‌జీ పిలాంత్రపిక్ ఇనీషియేటివ్ ప్రాజెక్ట్ సౌజన్యంతో మంగళవారం స్థానిక బ్రెడ్స్ శిక్షణా కార్యాలయంలో ఎపిసిఎన్ఎఫ్ సిబ్బందికి కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ జరిగింది. రెండు రోజుల శిక్షణా కార్యక్రమానికి ఎపిసిఎన్ఎఫ్ (జెడ్‌బిఎన్ఎఫ్) జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రేవతి సిబ్బంది హాజరయ్యారు. ఈ మేరకు ఆమె శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ ద్వారా గ్రామాల్లో రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతుల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో వ్యవసాయం చేసేలా అవగాహన పెంచుతూ తమ సిబ్బంది మంది ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. బ్రెడ్స్ సేవా సంస్థ కూడా కొత్త ప్రాజెక్ట్ ద్వారా గ్రామాల్లో రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలపై పని చేయడం చాలా సంతోషదాయకమన్నారు. బ్రెడ్స్ సిబ్బంది మరియు ఎపిసిఎంఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది కలిసి పని చేయడం ద్వారా గ్రామాల్లో ఉత్తమ ఫలితాలు సాధించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే భూమిని కాపాడవల్సిన సామాజిక బాధ్యత అందరిపైనా ఉందని డిపిఎం రేవతి పిలుపునిచ్చారు. అంతకంటే ముందు బ్రెడ్స్ కార్యదర్శి వేమకోటి సాంబమూర్తి మాట్లాడుతూ వేదవాహిని ప్రాజెక్ట్ ఉద్దేశ్యం లక్ష్యంతోపాటు ప్రాజెక్టు కార్యక్రమాల గురించి హాజరైన సభ్యులకు అవగాహన కల్పించారు. ప్రాజెక్టు ద్వారా ప్రకృతి వ్యవసాయ విధాన పద్ధతులపై రైతులకు పూర్తిస్థాయి అవగాహన ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించవచ్చున్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బ్రెడ్స్ వేదవాహిని ప్రాజెక్ట్ పీసీ జెవిరమణ, ఎపిసి ఈశ్వరరావులతో సహా ఫీల్డ్ కోఆర్డినేటర్లు ఆర్.రామకృష్ణ గౌతమ్ సిద్ధు, ధర్మారావు, క్రాంతివర్మ, వైకుంఠరావు, ప్రసాద్, ఎన్ఎఫ్ కోఆర్డినేటర్లు చరిష్మా, ప్రదీప్తి, లవకిషోర్, శ్యాంసుందరరావు, మహేష్, సంతోష్ ఫైనాన్స్ మేనేజర్ జగన్నాధ్ బెహరా, ఎంఐఎస్ నవీన్, గ్రీన్ బ్లైండ్ ఎఫ్‌పిఓ సీఈఓ బి.ఆనందరావు, ఎపి సిఎంఎఫ్ (జెడ్‌బిఎన్ఎఫ్) సిబ్బంది దుర్గాప్రసాద్ మాస్టర్, శిక్షకులు యూనిట్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## 'అమ్మ' వెడలె పురవీధులకు...



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారు ఎట్టకేలకు గ్రామంలోకి అంగరంగ వైభవంగా అడుగుపెట్టారు. ఉప్పలవీధి ఉత్సవ మండపం నుంచి మొదటిరోజు పురవీధుల గుండా తిరువీధి కార్యక్రమం ప్రారంభమైంది. ఆలయ అభివృద్ధి కమిటీ ఇచ్చిన రూట్ మ్యాప్ ప్రకారం జంగిడిలో అమ్మవారిని ఊరేగింపుగా మేళతాళాలతో తిరువీధి నిర్వహించారు. ఉప్పలవీధి, పప్పలవీధి, కొండివీధి, డబ్బీరువీధి, గంబీరువీధి, పాతబజారువీధి, గిలాయివీధి, పొందరవీధి, మాలివీధి, జిఐసి కాలనీ, ప్రశాంత్‌నగర్, కోటవీధి, కృష్ణనగర్, గాదెవారివీధి, సిందిరివీధిలలో ఊరేగింపు నిర్వహించారు. దెయ్యపు బొమ్మలు, పులి వేషధారణలు, కాళికానృత్యాలు, సాంస్కృతిక బొమ్మల నృత్యాలతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వీధుల్లో అమ్మవారికి కాలు కడిగి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## కవిసార్వభౌమ పుస్తక ఆవిష్కరణ



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒరియా అధ్యాపకునిగా ప్రిన్సిపాల్‌గా పని చేసి పదవీ విరమణ పొందిన డాక్టర్‌నిత్యానంద పట్నాయక్ కవిసార్వభౌమ పుస్తకాన్ని రచించారు. కవిసార్వభౌమ శ్రీనాథ, కవిసామ్రాట్ ఉపేంద్ర బంజ తులనాత్మకపరిశీలన అనే పుస్తకాన్ని తన పిహెచ్‌డి పరిశోధన గ్రంథంగా ప్రచురించారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్‌పాడి పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుశాంత్ జెన్నా, కోఆర్డినేటర్ రామకృష్ణ, రాజేంద్రత్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారాను నిషేదించండి



కవిటి,ఏప్రెల్18ప్రభాతవార్త:

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ముఖ్యముగా కవిటిమండలంలో నాటుసారా ఏరులైపారుతుందని తక్షణమే సంబందిత అదికారులు చర్యలు తీసుకొని నాటుసారాను పూర్తిస్థాయిలో నిషేదించాలంటూ జనసేన నేతలు, సైనికులు ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారంనాడు కవిటిపురవీధుల్లో నాటుసారాను నిషేదించాలంటూ జనసేన నేత లోళ్ళ రాజేష్ నేతృత్వంలో పలువురు జనసైనికులు నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు.అనంతరం కవిటి హెడ్‌కానిస్టేబుల్ రూప్‌కుమార్‌కు అలానే పంచాయితీ ఇఒ వీరబద్రస్వామికి వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమములో పలువురు జనసైనికులు,నేతలు పాల్గొన్నారు.

## జగనన్నతోనే మనందరి బావి భవిష్యత్తు



కవిటి,ఏప్రెల్18ప్రభాతవార్త:

జగనన్నతోనే మనంరి బావి భవిష్యత్తు ఆదారిపడి ఉంటుందని ఎంఎల్‌సి నర్తు రామారావు పిలుపునిచ్చారు.ఈమేరకు మంగళవారంనాడు కవిటిమండలం లండారిపుట్టుగ పంచాయితీ పొందూరుపుట్టుగ గ్రామములో మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమమకులో ఇంటింటికి వెల్లి జగనన్న చిత్రపటాన్ని గోడలుపై అంటించి జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్నాయ లేదా అనే విషయంపై ప్రజలతో ముచ్చటించారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాజకీయాకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే ఘనత జగనన్నకే దక్కిందని ఘంటాపధం తెలియజేసారు.భవిష్యత్తు అంతా జగనన్నతోనే మనకు సాధ్యపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమములో మాజీ ఎంపిపి నర్తు చామంతి,మాజీ పిఎసిఎస్ అధ్యక్ష్లులు పులకల శ్రీరాములు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవులా ఆదుకున్న 108 సిబ్బంది



బూర్జ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

మండలంలోని అటవీ ప్రాంతానికి అతి చేరువలో కొండ ప్రాంతంలో ఉన్న జంగాలవలస గ్రామంలో సవర భారతి అనే ఆదివాసి మహిళ పురిటి నొప్పులతో బాధ పడుతుండగా కుటుంబ సభ్యులు అందించిన సమాచారం మేరకు 108 వాహన సిబ్బంది హుటాహుటిన ఆ గ్రామానికి చేరుకుని ఆపద్బాందవులా ఆదుకున్నారు. పురిటి నొప్పులు మరింత ఎక్కువ కావడంతో ఆసుపత్రికి తీసుకు వెళ్లే సమయం లేక 108 వాహణం ఈఎంటి శ్రీను, పైలెట్ శ్రీనివాసరావు, ఆశా వర్కర్ చంద్రమ్మ సహాయంతో ఆ గ్రామంలోని వారి ఇంటి వద్ద డెలివరీ చేయించారు. ఆ మహిళ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారు. సంపూర్ణ ఆరోగ్యం, మెరుగైన వైద్యం కోసం అందుబాటులో గుత్తావల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారు జాయిన్ చేశారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఇంటి వద్దనే ప్రసవానికి సహకరించిన 108 సిబ్బందికి ఆ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

## ఆర్‌అండ్‌బి చెట్లు అక్రమంగా తరలింపు



బూర్జ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త

మండలంలోని మామిడివలస గ్రామంలో ఉన్న ఆర్‌అండ్‌బికి చెందిన రెండు సిరిసం చెట్లును నరికించి సంతకవిటి మండలం గరికిపాడు గ్రామానికి చెందిన మీసాల రామకృష్ణ అనే వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలించినట్లు స్థానికులు తహశీల్దార్ రమణరావుకు మంగళవారం ఫిర్యాదు చేశారు. పర్యావరణం పరిరక్షించాల్సిన పెద్దలే ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే ఇక గ్రామంలో పచ్చని మొక్క కూడా లేని పరిస్థితి నెలకొంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి దారుణాలకు అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో మానవునికి మనుగడ ఉండదని ఫిర్యాదుదారులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పచ్చని చెట్లుకు వేటు పడకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని అలాగే ఆర అండ్‌బి అధికారులు కూడా వీటిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరారు.

## తండ్రి ఓటమికి భోరున ఏడ్చేసిన అశ్విన్ కూతురు

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023లో భాగంగా ఈనెల 16వ తేదీ గుజరాత్ టైటాన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈమ్యాచ్ అయిపోయినరెండురోజుల తర్వాత ఓ ఆసక్తికర విడియో



నెట్టింట వైరల్ అయింది. ఇందులో అశ్విన్ చిన్నకూతురు బోరున ఏడుస్తూ కనిపించింది. ఆ చిన్నారి ఏడుపునకు కారణం తన తండ్రి అశ్విన్ ఔట్‌కావడం. అంతకుముందు అశ్విన్ బౌండరీ సిక్సర్ బాదినపుడు ప్లైయింగ్‌కిస్‌లు ఇస్తూ కేరింతలు కొట్టిన ఆ చిన్నారి తండ్రి ఔట్‌కాగా బాధ తట్టుకోలేక బోరున విలపించింది. ఈ మొత్తం తంతును తొలుత అశ్విన్‌భార్య ప్రీతినారాయణన్ తన ఇన్‌స్టాస్టోరీలో పోస్టుచేయగా ఇపుడు సోషల్‌మీడియాలోవైరల్ అవుతోంది. మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఆల్‌రౌండర్ అశ్విన్‌కీలక తరుణంలో క్రీజులోకివచ్చి షమీ బౌలింగ్‌లో వరుసగా బౌండరీ, సిక్సర్‌బాది తర్వాతి బంతికే ఔట్ అయ్యాడు. తర్వాత హెట్‌మెయిర్ సిక్సర్‌బాది మ్యాచ్‌ను లాంఛనంగాముగించాడు.

## రోహిత్ ఔట్‌తో నిరాశపడిన భార్య రితికాశర్మ!

**హైదరాబాద్:** ఐపిఎల్ 16వ సీజన్లఓభాగంగా సన్‌రైజర్స్, ముంబయి ఇండియన్స్ మధ్య జరిగే మ్యాచ్‌ను తిలకించేందుకు భర్తతో కలిసి హైదరాబాద్ వచ్చిన రితికా శర్మ భర్త త్వరగా ఔట్ అవడంతో ఎంతో నిరాశకు గురయింది. టాస్ గెలిచి సన్‌రైజర్స్ పీల్డింగ్ ఎంచుకుంది. తొలి ఇన్నింగ్స్ ఆడేందుకు వచ్చిన ముంబయి ఇండియన్స్‌కు కెప్టెన్



రోహిత్‌శర్మమంచి బోణీ ఇచ్చాడు. 18 బంతుల్లో ఆరుఫోర్లసాయంతో 28 పరుగులుచేసాడు. మంచి టచ్‌లో ఉన్న రోహిత్ ఇన్నింగ్‌సలో ఐదో ఓవర్‌లో నటరాజన్ బౌలింగ్‌లో షాట్‌కు యత్నించి మిడాఫ్‌లో మార్‌క్రమ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. భాగ్యనగరంలో భర్త ఆటను ఎంజాయ్‌చేసేందుకు వచ్చిన రితికాకు రోహిత్ ఔట్ నిరాశపరిచింది. రోహిత్ ఔట్ కాగానే బుంగమూతిపెట్టింది. ఇపుడు ఈమె ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా మూడు వికెట్ల నష్టానికి 15.4 ఓవర్లలో ముంబయి ఇండియన్స్ 136 పరుగులచేసింది.




## కోహ్లీ, గంగూలీ మధ్య కోల్డ్‌వార్!

**న్యూఢిల్లీ:** బిసిసిఐమాజీ బాస్ సౌరబ్ గంగూలీ, విరాట్‌కోహ్లీలమధ్య గొడవ మరోసారి చర్చకు దారితీసింది. ఐపిఎల్ 2023లో భాగంగా ఢిల్లీకేపిటల్స్ ఆర్సీబీ జట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో గంగూలీని విరాట్‌కోహ్లీ అవమానించినట్లు కొన్ని విడియోలు బయటకు వచ్చాయి. ఈ మ్యాచ్‌లో బెంగళూరు టీమ్ గెలిచింది. ఢిల్లీక్యాపిటల్స్‌కు మెంటార్‌గా గంగూలీ వ్యవహరిస్తుండగా ఆర్సీబీ జట్టుకు కోహ్లీ ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. మ్యాచ్‌సమయంలో ఢిల్లీ డగౌట్‌లో కూర్చుని ఉన్న గంగూలీవైపు కోహ్లీ గుర్రుగా చూస్తూ కనిపించాడు. తర్వాత ఇన్నింగ్స్ బ్రేక్‌సమయంలో డ్రెస్సింగ్‌రూమ్‌కివెళ్లి మళ్లీ డగౌట్‌లోకి వచ్చిన ఢిల్లీ టీమ్‌తోకలిసి గంగూలీ వెళ్లేటపుడు విరాట్‌కోహ్లీ కాలుమీద కాలేసుకుని ఆతని ముందు దర్జాగా కూర్చుని కనిపించాడు. అలాగే గంగూలీ తన ముందు వెళుతున్నపుడు చాలా సీరియస్‌గా ఆతనివైపు చూస్తున్న విడియోలు వైరల్ అయ్యాయి. మ్యాచ్‌ముగిసాకా కూడా గంగూలీని కోహ్లీఅవమానించాడు. ఇరుజట్ల ఆటగాళ్ల కోచ్‌లు సహాయ సిబ్బంది కరచాలనంచేసుకుంటున్న తరుణంలో గంగూలీకి కోహ్లీషేక్ హ్యాండ్ ఇచ్చేందుకు నిరాకరించాడు. కోహ్లీ ఉద్దేశ్యపూర్వకంగానేచేసినట్లు కనిపించింది. దాంతో కోహ్లీ గంగూలీ అభిమానులమధ్యపెద్ద ఎత్తున సోషల్‌మీడియాలో వార్ నడుస్తోంది. 2021చివరిలో విరాట్‌కోహ్లీ వన్డే, టి20 కెప్టెన్సీ నుంచి తప్పుకోడానికి అప్పగి బిసిసిఐ అధ్యక్షుడిగా ఉన్న సౌరవ్ గంగూలీయే కారణమని పెద్ద ఎత్తున దుమారం లేచింది. తర్వాత ఇరువుడూ బహిరంగంగానే విమర్శలుచేసుకున్నారు. అక్కడినుంచి ఒకరంటే ఒకరికి పడటంలేదు. కోహ్లీ తనని అవమానించడంతో గంగూలీ తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో కోహ్లీని అన్‌ఫాలోచేసాడు. దాంతో దాదా హర్ట్ అయ్యాడని తెలుస్తోంది.

## ముంబయి ఇండియన్స్‌కు తిలక్‌వర్మ ఆతిథ్యం

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో భాగంగా హైదరాబాద్‌కు వచ్చిన ముంబయి ఇండియన్స్‌జట్టుకు హైదరాబాదీ క్రికెటర్ తిలక్‌వర్మ తన ఇంట్లో ఆతిథ్యం ఇచ్చాడు. టీమ్‌సభ్యులు మొత్తంగా ఈ విందుకు హాజరయ్యారు. సచిన్ టెండూల్క్, రోహిత్‌శర్మ, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్‌కిషన్ తదితర ఆటగాళ్లకు తన ఇంట్లో ఆతిథ్యం ఇచ్చిన ఫోటోలు తిలక్‌వర్మ తన ట్విట్టర్‌ఖాతాలో పోస్టుచేసాడు. తిలక్‌తోపాటు ఆతడి కుటుంబసభ్యులుక్రికెటర్లతో కలిసి దిగినఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. నాముంబయి ఇండియన్స్ ఫ్యామిలీకి నా ఇంట్లో డిన్నర్ ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపాడు. ఈ అద్భుతమైన రోజును నేను నాకుటుంబం ఎప్పటికీ మరిచిపోలేమని టీం సభ్యులంతా మా ఇంటికి వచ్చినందుకు ధన్యవాదాలు అంటూ తిలక్‌వర్మ ఫోటోలకు క్యాప్షన్ ఇచ్చాడు. ఈ సీజన్‌లో ముంబయి ఇండియన్స్ ఇప్పటివరకూ నాలుగు మ్యాచ్‌లో ఆడింది. నాలుగింటా కూడా తిలక్‌వర్మ పాల్గొన్నాడు. 59 సగటుతో 150 స్ట్రైక్‌రేట్‌తో 177 పరుగులుచేసాడు. సన్‌రైజర్స్ ప్రత్యర్థిజట్టుగా ఉన్న ముంబయి ఇండియన్స్‌తో బరిలోకి దిగుతున్నాడు. క్రికెట్‌క్యాంప్‌నుంచి 70 మంది పిల్లలు తిలక్‌వర్మ కుటుంబసభ్యులు స్టేడియంలో ఆడికి మద్దతుఇస్తున్నారు. కాగా సన్‌రైజర్స్, ముంబయి ఇండియన్స్ రెండూ కూడా హ్యాట్రిక్ విజయాలు సాధించాలన్న



పట్టుదలతో ఉన్నాయి. ముంబయి ఇండియన్స్‌లో ఇషాన్‌కిషన్‌తోపాటు తిలక్, రోహిత్, సూర్య కీలకం అవుతున్నారు. తొలిరెండుమ్యాచ్‌ల్లో ఓడిన హైదరాబాద్ తర్వాత పుంజుకుంది. కోల్‌కత్తాలోజరిగిన మ్యాచ్‌లో హ్యారీబ్రూక్ సెంచరీతో చెలరేగిపోయాడు. కెప్టెన్ మార్‌క్రమ్, అభిషేక్‌వర్మమంచి ఫామ్‌లో ఉన్నారు.

## సూర్య, హార్మన్‌ప్రీత్‌లకు 'విజ్డన్ క్రికెటర్' అవార్డులు

**న్యూఢిల్లీ:** టీమిండియా టి20 స్టార్‌క్రికెటర్ సూర్యకుమార్‌యాదవ్, మహిళల కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్‌ప్రతిష్టాత్మక విజ్డన్ క్రికెటర్ అవార్డును గెలుచుకున్నారు. గత ఏడాది టి20 క్రికెట్‌లో సూపర్‌ప్రదర్శనతో చెలరేగినందుకుగాను సూర్యకుమార్ విజన్ అల్మానిక్ లీడింగ్ టి20 క్రికెటర్ ఇన్‌వరల్డ్ అవార్డు గెలుచుకోగా హర్మన్‌ప్రీత్‌కౌర్ విజ్డన్ క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా నిలిచింది. దీనితో విజ్డన్ అవార్డు గెలిచిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. 2022లో సూర్యకుమార్ టి20 క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చేసాడు. 2022 ఏడాదిలో 187.43స్ట్రైక్‌రేట్‌తో సూర్య 1164 పరుగులుసాధించాడు. ఇందులో రెండు సెంచరీలు తొమ్మిది హాఫ్ సెంచరీలు ఉండగా 68 సిక్సర్లు బాదాడు. సూర్యబ్యాటింగ్ మాయాజాలంతో టీమిండియా 40 మ్యాచ్‌ల్లో 28 మ్యాచ్లఉ గెలవడం విశేషం. నాటింగ్‌హామ్ వేదికగా జరిగిన టి20 మ్యాచ్‌లో 55 బంతుల్లోనే 117 పరుగులుచేసిన సూర్యకు టి20ల్లో తొలిశతకం. హర్మన్‌ప్రీత్ గత ఏడాది కెప్టెన్‌గానే కాక బ్యాటర్‌గాను చెలరేగింది.వన్డేల్లో 754 పరుగులు, టి20ల్లో 524 పరుగులుసాధించింది. ఇంగ్లండ్‌పై వన్డే మ్యాచ్‌లో 143 పరుగులు చసి నాటౌట్‌గా నిలిచింది.సుడిగాలి ఇన్నింగ్స్‌లో కెరీర్‌బెస్ట్ నమోదుచేసింది. ఇక కెప్టెన్‌గా కామన్వెల్త్ గేమ్స్‌లో సిల్వర్‌మెడల్‌సాధించడంలో కీలకపాత్రపోషించింది. ఇక మరిన్ని అవార్డులపరంగాచూస్తేగత ఏడాది టెస్టుల్లో టాప్‌ప్రదర్శనతో చెలరేగిన ఇంగ్లండ్ ఆటగాడు జానీ బెయిర్‌స్టో



ఔట్‌స్టాండింగ్ టెస్ట్ పెర్ఫార్మెన్స్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు గెలిచాడు. ఇంగ్లండ్ టెస్టుకెప్టెన్ బెన్‌స్టోక్స్ వరుసగా మూడోసారి లీడింగ్‌క్రికెటర్ ఇన్‌ది వరల్డ్‌అవార్డు సొంతంచేసుకున్నాడు. గత ఏడాది బెన్‌స్టోక్స్ నాయకత్వంలో పది టెస్టుల్లో తొమ్మిదింటిలో గెలవడం విశేషం. అలాగే 2022 టి20 ప్రపంచకప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై కీలక ఇన్నింగ్స్ ఆడి ఇంగ్లండ్‌ను విశ్వవిజేతగా నిలిపాడు. ఇక ఆస్ట్రేలియా బ్యాటర్ బెత్‌మూనీవరల్డ్ టాప్ వుమన్స్ క్రికెటర్ అవార్డును రెండోసారి కొల్లగొట్టింది.



## ఆర్సీబీ మాజీ కెప్టెన్‌కు మ్యాచ్‌ఫీజులో కోత

**బెంగళూరు, ఏప్రిల్ 18:** రాయల్‌ఛాలెంజర్స్ మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీకి ఐపిఎల్ నిర్వాహక కమిటీ జరిమానా విధించింది. చెన్నైసూపర్‌కింగ్స్‌తో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగినమ్యాచ్‌లో విరాట్ మైదానంలోక్రమశిక్షణ తప్పాడు. సిఎస్కే బ్యాటర్ శివమ్ దూబే ఔట్ అయిన సమయంలో అతిగా సంబరాలుచేసుకుంటూ నోరుజారాడు. దాంతో ఆతని మ్యాచ్‌ఫీజులో 10శాతం కోతవిధించారు. మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 17వ ఓవర్‌వేసిన పార్నెల్ బౌలింగ్‌లో శివమ్‌దూబె 52పరుగులుచేసాడు. 27 బంతుల్లో రెండుఫోర్లు, ఐదు సిక్సులు కొట్టేందుకు యత్నించాడు. కానీ బాగా ఎత్తు వెళ్లిన బంతి బౌండరీలైన్‌కి సమీపంలో పీల్డింగ్‌లో ఉన్న మహ్మద్ సిరాజ్‌చేతుల్లోపడింది. బౌండరీలైన్‌క ఇసమీపంలో జాగ్రతగా నిలుచుని సిరాజ్ ఆక్యాచ్‌ను అందుకున్నాడు. దాంతో అప్పటివరకూ దూబేకి ధారాళంగా పరుగులు ఇచ్చిన ఆర్సీబీ బౌలర్లు ఊపిరితీసుకోగా కోహ్లీ గాల్లోకి పంచ్‌లు విసురుతూ అతిగా సంబరాలుచేసుకున్నాడు. ఈక్రమంలోనే ఆతడు నోరుజారినట్లు ఐపిఎల్ కమిటీ దృష్టికివెళి

## తొలి ఆపిల్ స్టోర్ ప్రారంభం..

**ముంబై, ఏప్రిల్ 18:** భారత్‌లో ఆపిల్ తొలి రిటైల్ స్టోర్ ప్రారంభమైంది. కంపెనీ సిఇఒ టిమ్ కుక్ స్వయంగా తలుపులు తెరిచి కస్టమర్లను ఆహ్వానించారు. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో 'ఆపిల్ బీకేసీ' పేరిట ఈ స్టోర్‌ను ఏర్పాటు చేసిన విషయం విదితమే. భారత్‌లో వేగంగా విస్తరించేందుకు సిద్ధమైన ఆపిల్, అందులో భాగంగా రిటైల్ స్టోర్‌లను అందుబాటులోకి తీసుకొస్తోంది. రెండో స్టోర్ 'ఆపిల్ సాకేత్'ను ఢిల్లీలో తెరవనున్నారు. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని రిలయన్స్ జియో వరల్డ్ డ్రైవ్ మాల్‌లో ఆపిల్ బీకేసీని ఏర్పాటు చేశారు. 20,800 చదరపు అడుగుల స్థలంలో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌లో కస్టమర్లు ఆపిల్ ఉత్పత్తులన్నింటినీ కొనుగోలు చేయొచ్చు. అలాగే ఇతర సేవలను కూడా పొందొచ్చు. ఈ స్టోర్‌ను ప్రారంభించడం కోసం కుక్ సోమవారమే ముంబైకి చేరుకున్నారు. ఆపిల్‌కు ప్రపంచవ్యాప్తంగా 500 రిటైల్ స్టోర్లు ఉన్నాయి. భారత్‌లో విస్తరణకు భారీ అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఆపిల్ ఇక్కడి మార్కెట్‌పై దృష్టిసారించింది. అందులో భాగంగా తయారీని చైనా నుంచి భారత్‌కు తరలిస్తోంది. విక్రయాలు సైతం భారీగా పుంజుకుంటున్న నేపథ్యంలో స్టోర్లను ప్రారంభించడం వల్ల మరింత మంది కస్టమర్ల ను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. గత యేడాది సెప్టెంబరు నాటికి భారత్‌తో ప్రీమియం స్మార్ట్‌ఫోన్ విక్రయాల్లో ఆపిల్ వాటా 40శాతం. శాంసంగ్, వన్‌ప్లస్ కంటే కూడా ఇది అధికం. మరో వైపు మొత్తం ఆపిల్ ఉత్పత్తుల్లో మూడు శాతం భారత్‌లోనే తయారవుతున్నాయి. వీటిని వచ్చే కొన్నేళ్లలో ఐదు శాతానికి పెంచాలని కంపెనీ వ్యూహాలు రచిస్తోంది. భారత్‌లో ఫాక్స్‌కాన్, పెగాట్రాన్, విస్ట్రాన్ ఐఫోన్లను



తయారు చేస్తున్న విషయం విదితమే. త్వరలో ఎయిర్‌పాడ్స్, ఐప్యాడ్స్‌ను కూడా ఫాక్స్‌కాన్ తయారు చేసే యోచనలో ఉంది.

## చాట్‌జిపిటికి పోటీగా ట్రూత్‌జిపిటి

**వాషింగ్టన్, ఏప్రిల్ 18:** కృత్రిమ మేధతో మానవాళికి ముప్పు పొంచి ఉందని బిలియనీర్ ఎలాన్ మస్క్ మరోసారి హెచ్చరించారు. చాట్‌జిపిటి తరహా చాట్ బాట్‌లు పక్షపాతంగా వ్యవహరించే ప్రమాదం ఉందని తెలిపారు. ఇలాంటి వాటిని సమర్ధంగా ఎదుర్కొనేందుకు తాను కూడా కృత్రిమ మేధ ఆధారిత చాట్‌బాట్‌ను తీసుకురానున్నట్లు వెల్లడించారు. ట్రూత్‌జిపిటి పేరిట తాను తీసుకురాబోయే ఏఐ చాట్‌బాట్, ప్రకృతి తత్వాన్ని అర్థం చేసుకుని వ్యవహరిస్తుందని తెలిపారు. ఇలా మానవాళిని అర్థం చేసుకునే ఏఐ వల్ల ఎలాంటి ముప్పు ఉండదని తెలిపారు. చాట్‌జిపిటికి సరైన పద్ధతిలో శిక్షణనివ్వడం లేదని, తద్వారా అది పక్షపాతంగా వ్యవహరించే అవకాశం ఉందని ఆరోపించారు. ఓపెన్‌ఏఐ ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌కు అనుబంధంగా పనిచేస్తోందన్నారు. ఇక ఆ కంపెనీ ఏమాత్రం లాభాపేక్షలేని సంస్థ కాదని అన్నారు. ఏఐని కచ్చితంగా నియంత్రించాల్సిందేనని అభిప్రాయపడ్డారు. మొత్తం మానవాళినే నాశనం చేసే శక్తి ఏఐకి ఉందని



హెచ్చరించారు. ఏఐ సాంకేతికత అభివృద్ధి కోసం మస్క్ ఎక్స్‌డాట్‌ఏఐ కార్ప్ పేరిట ఓ సంస్థను కూడా రిజిస్ట్రేషన్ చేసినట్లు నెవాడా బిజినెస్ ఫైలింగ్ ద్వారా తెలుస్తోంది. దీనికి ఆయన డైరెక్టర్‌గా, ఆయన సలహాదారు జేర్డ్ బిర్చల్ సెక్రటరీగా వ్యవహరించనున్నారు. ఏఐపై మార్క్ జుకర్‌బర్గ్, బిల్‌గేట్స్ వంటి టెక్ దిగ్గజాలతో పోలిస్తే మస్క్ భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తంచేస్తూ వస్తున్నారు. చాట్‌జిపిటిని రూపొందించిన ఓపెన్ ఏఐలో తొలినాళ్లలోఇన్వెస్ట్‌చేసిన వాళ్లలో మస్క్‌కూడా ఒకరు.

## కొరియన్ కంపెనీలతో వేదాంత గ్రూప్ టైఅప్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** డైవర్సిఫైడ్ దిగ్గజం వేదాంతా గ్రూప్ తాజాగా 20 కొరియన్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. డిస్‌ప్లే గ్లాస్ తయారీ పరిశ్రమకు మద్దతుగా ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వేదాంతా పేర్కొంది. తద్వారా దేశీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రం అభివృద్ధికి తెరతీయను న్నట్లు తెలియ చేసింది. కొరియా ప్రభుత్వ నిధులతో అక్కడ ఇటీవల ఏర్పాటైన 2023 కొరియా వాణిజ్య షోకు వేదాంతా హాజరైంది. వాణిజ్యం, పెట్టుబడుల ప్రోత్సాహక సంస్థ కోట్రా ఏర్పాటు చేసిన ట్రేడ్ షక్షలో భాగంగా కొరియన్ డిస్‌ప్లే గ్లాస్ కంపెనీలతో అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వేదాంతా సెమీకండక్టర్ విభాగం గ్లోబల్ ఎండి తెలియచేశారు. 50 కంపెనీలకుపైగా తమతో భాగస్వామ్యానికి ఆసక్తి చూపినట్లు వెల్లడించారు. ఇవి ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ వేల్యూ చైన్‌కు ఉపకరించనున్నట్లు వివరించారు.




## తగ్గిన ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు

**ముంబై, ఏప్రిల్ 18:** దేశీయంగా ప్రైవేట్ ఈక్విటీ (పిఇ), వెంచర్ కేపిటల్ (విసి) ఫండ్స్ పెట్టుబడులు గత నెలలో 4 శాతం నీరసించాయి. 5.3బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. 2022 మార్చితో పోలిస్తే లావాదేవీలు కూడా 125 నుంచి 82కు పడిపోయాయి. ఐవిసిఎ, కన్సల్టెన్సీ సంస్థ ఇవై సంయుక్తంగా రూపొందించిన నివేదిక వెల్లడించిన అంశాలివి. వీటి ప్రకారం జనవరి–మార్చి త్రైమాసికంలో డీల్స్ 21శాతం తగ్గాయి. పెట్టుబడుల విలువ 13.3 బిలియన్ డాలర్లకు చేరింది. యుఎస్‌లో సిలికాన్ వ్యాలీ బ్యాంకు దివాలా అనిశ్చితికి దారితీసినట్లు ఇవై పార్టనర్ వివేక్ సోనీ పేర్కొన్నారు. దీంతో స్టార్టప్‌లకు నిధుల లభ్యత కఠినతరమైనట్లు తెలియచేశారు. అనిశ్చిత వాతావరణంలో స్టార్టప్‌ల విభాగంలో కన్సాలిడేషన్‌కు తెరలేచే వీలున్నట్లు అభిప్రాయపడ్డారు. నగదు అధికంగా ఖర్చయ్యే కంపెనీలు నిధులసమీకరణలో సవాళ్లు ఎదుర్కోవలసి వస్తుందని పేర్కొన్నారు. వెరసి సంస్థల మధ్య విలీనాలు, కొనుగోళ్లు వంటివి నమోదుకావచ్చని తెలియచేశారు. ప్రధానంగా వాటాల మార్పిడి ద్వారా బిజినెస్‌లు, కంపెనీల విక్రయాలు జరిగే అవకాశమున్నట్లు వివరించారు. గత నెలలో డీల్స్ నీరసించడానికి కారణాలున్నట్లు నివేదిక పేర్కొంది. ప్రమోటర్లు ఆశించే ధర, ఇన్వెస్టర్లు ఆకస్తి చూపిన బిడ్స్ మధ్య వ్యత్యాసాలు ప్రభావం చూపినట్లుతెలియచేసింది.



2023 మార్చిలో 10 కోట్లకుపైగా విలువ గల 14 భారీ డీల్స్ జరిగాయి. వీటి విలువ 4.3బిలియన్ డాలర్లు. 2022 మార్చిలో 2.9 బిలియన్ డాలర్ల విలువై 13లార్జ్ డీల్స్ నమోదయ్యాయి. తాజా డీల్స్‌లో గ్రీన్‌కోఎనర్జీలో జిఐసి, ఎడిఐఎ, ఓరిక్స్ చేపట్టిన 70కోట్ల డాలర్ల పెట్టుబడులు, అదానీ గ్రూప్ కంపెనీలలో జీక్యూసి పార్టనర్స్ 1.3బిలియన్‌డాలర్ల ఇన్వెస్ట్‌మెంట్స్ ఉన్నాయి.

## సెన్సెక్స్, నిఫ్టీలకు తప్పని నష్టాలు

**ముంబై, ఏప్రిల్ 18:** దేశీయ స్టాక్ మార్కెట్లుమంగళవారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఉదయం స్వల్ప లాభాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకిజారుకున్నాయి. ఏ దశలోనూ కొనుగోళ్ల మద్దతు లభించకపోవడంతో ఇంట్రాడే కనిష్టాలకు పడిపోయాయి. విద్యుత్, టెలికం రంగ షేర్లు సూచీలను కిందకు లాగాయి. చివరికి సెన్సెక్స్ 183.74 పాయింట్లు క్షీణించి 59,727.01 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 46.70 పాయింట్లు నష్టపోయి 17,660.15 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో, నెస్లే ఇండియా, సన్‌ఫార్మా, మారుతీ సుజుకీ, ఎల్‌అండ్‌టి, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టెక్ మహీంద్రా, ఐటిసి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## వాణిజ్యం

## అవలోన్ టెక్నాలజీస్ ఐపిఒ డల్

**ముంబై, ఏప్రిల్ 18:** కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన తర్వాత మార్కెట్లోకి వచ్చిన తొలి ఐపిఒ దేశీయ ఇన్వెస్టర్లను నిరాశపరచింది. మంగళవారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో అడుగు పెట్టిన స్టాక్ ఐపిఒ ధర కంటే తక్కువకు లిస్ట్ కావడంతో పెట్టుబడిదారులు నష్టాలపాలయ్యారు. దేశీయ స్టాక్ మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చిన అవలోన్ టెక్నాలజీస్ ఐపిఒ ఇన్వెస్టర్లను నిరాశపరచింది. ఈ క్రమంలో బిఎస్ఇలో కంపెనీ రూ.431 వద్ద లిస్ట్ అయింది. అవలోన్ టెక్నాలజీస్ షేర్లు లిస్టింగ్ ధర కంటే 1.16 శాతం తగ్గి రూ.426 వద్ద ట్రేడవుతున్నాయి. మధ్నాహ్యం సమయంలో అవలోన్ షేరు ధర రూ.396.65 వద్ద ట్రేడవుతోంది. ప్రీ–ఓపెనింగ్ సెషన్‌లో కంపెనీ షేర్లు 5శాతం వరకు పడిపోయాయి. కంపెనీ షేర్ల పరిస్థితిపై మార్కెట్ నిపుణులు మాట్లాడుతూ, కంపెనీ బలమైన, స్థిరమైన ఆర్థిక పరిస్థితులు కలిగి ఉందని వెల్లడించారు. అయితే పన్నుల తర్వాత ఆదాయాల్లో క్షీణత ఉందని తెలిపారు. పెట్టుబడుల విషయంలో ఎక్కువ రిస్క్ తీసుకునేందుకు సిద్ధంగా ఉన్న ఇన్వెస్టర్లు షేర్లను దీర్ఘకాలిక పెట్టుబడిగా పరిగణనించవచ్చని సూచించారు. వివరాల్లోకి వెళితే, అవలోన్ టెక్నాలజీస్ ఐపిఒ ఏప్రిల్ 3, 2023, తెరవబడుతుంది. రిటైల్ పెట్టుబడిదారుల కోసం ఏప్రిల్ 6 వంకు తెరచిఉంది. కంపెనీ తన ఐపిఒ కోసం ఒక్కో షేరు ధరను రూ.415 నుంచి రూ.436గా ప్రైస్‌బ్యాండ్‌ను నిర్ణయించింది. ఒక్కో లాట్‌లో రూ.2 ఫేస్ వ్యాల్యూ కలిగిన 34 షేర్లను కంపెనీ అందించింది. సబ్‌స్క్రిప్షన్ చివరి రోజున ఐపిఒ 2.34 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. రిటైల్ కేటగిరీలో 0.88 రెట్లు, సంస్థాగత ఇన్వెస్టర్ల కేటగిరీలో 3.77 రెట్లు,




నాన్–ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకేటగిరీలో 0.43 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. అయితే మంగళవారం మాత్రం షేర్లు 9శాతానికిపైగా క్షీణించాయి.

## 2 శాతం పెరిగిన పెట్రోల్, డీజిల్ అమ్మకాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** వ్యవసాయ పనులు, పరిశ్రమల అవసరాలు, ట్రక్కుల ద్వారా రవాణా పెరగడంతో ఏప్రిల్ ప్రథమార్థంలో డీజిల్‌కు భారీ డిమాండ్ ఏర్పడింది. గతేడాది ఏప్రిల్ ప్రథమార్థంతో పోలిస్తే ఈ సారి డీజిల్ విక్రయాలు 15 శాతం పెరిగి 3.45 మిలియన్ టన్నులుగా నమోదయ్యాయి. నెలలవారీగా చూసినప్పునడు మార్చి ప్రథమార్థంలో నమోదైన 3.19 మిలియన్ టన్నులతో పోలిస్తే 8.4శాతం పెరిగాయి. ఇక పెట్రోల్ విషయానికి వస్తే ఏప్రిల్ 1-15 మధ్య కాలంలో అమ్మకాలు 2 శాతం పెరిగి 1.14 మిలియన్ టన్నులకు చేరాయి. నెలవారీగా చూస్తే మాత్రం 6.6శాతం మేర తగ్గాయి. కోవిడ్ పూర్వంతో 2020 పోలిస్తే ఏప్రిల్ ప్రథమార్థంలో పెట్రోల్ అమ్మకాలు 128 శాతం, డీజిల్ అమ్మకాలు 127 శాతం పెరిగాయి. వార్షికంగా వంట గ్యాస్ విక్రయాలు 5.7శాతం పెరిగి 1.1 మిలియన్ టన్నులకు చేరాయి. మరోవైపు ఏవియేషన్ కార్యకలాపాలు తిరిగి యథాప్రకారం ప్రారంభమైన నేపథ్యంలోగతేడాది ఏప్రిల్ ప్రథమార్థంతో పోలిస్తే తాజాగా విమాన ఇంధనం అమ్మకాలు 14 శాతం పెరిగి 2,84,600 టన్నులకు చేరాయి. నెలల వారీగా చూస్తే 3.8శాతం తగ్గినప్పటికీ, 2020తో పోల్చినప్పుడు 468 శాతం పెరిగాయి. పారిశ్రామిక కార్యకలాపాలు గణనీయంగా పుంజుకోవడం దేశీయంగా ఆయిల్ డిమాండ్‌కు ఊతమిస్తోందని పరిశ్రమవర్గాలు తెలిపాయి. ఇటుసర్వీసులు, అటు పరిశ్రమల నుంచి మద్దతుతో భారత్ స్థిరమైన వృద్ధి సాధించగలుగుతోందని తెలిపారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.